సోరోస్ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్మనీలో నిర్వహిస్తున్న మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో 92 యేళ్ల జార్జ్ సోరోస్ గురువారం ప్రసంగించారు. ఆ సందర్భంగా అదానీ వ్యవహారాన్ని ప్రస్తావించిన ఆయన 'మోడీ, అదానీ మధ్య దగ్గరి సంబంధాలున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదికతో అదానీ గ్రూప్ కష్టాల్లో పడింది. దాంతో, మోడీ బలహీనపడేఅవకాశముంది' అన్నారు. అదానీ వ్యవహారం భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణను ప్రేరేపి స్తోందని, దానిపై ప్రధాని మౌనంగా ఉంటున్నారని విమర్శించారు. మోడీపై వచ్చిన ఆరోపణలపై విదేశీమదుపర్లు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల న్నారు. సోరోస్ వ్యాఖ్యలకు స్మృతి ఇరానీ కౌంటరిచ్చారు. 'జార్జ్ సోరోస్ కేవ లం ప్రధాని మోడీపైనే కాదు..భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేస్తు న్నారు. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌ను దోచుకున్న ఆయనను ఆ దేశం ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. అలాంటి వ్యక్తి ఇప్పుడు భారత ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేయాలనే కోరికను బయటపెట్టారు. ఇలాంటివారు ఇతర దేశాల్లో ప్రభుత్వాలను పడగొట్టి,తమకు నచ్చిన వ్యక్తులను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తారు. అందుకోసం బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడ్తారు. గతంలోనూ మన అంతర్గత వ్యవహారాల్లో ఇలాగే విదేశీ శక్తులు జోక్యం చేసుకోగా, వారిని మనం ఓడించాం.ఈసారి కూడా అలాగే చేస్తాం. జార్జ్ సోరోస్‌కు వ్యతిరేకంగా దేశ ప్రజలంతా ఏకమవ్వాలి' అని స్మృతి ఇరానీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్మృతి ఇరానీ ప్రతిపక్షాలనుద్దేశిస్తూ పరోక్ష హెచ్చరిక చేశారు. సోరోస్ వ్యాఖ్యలకు మద్దతిచ్చే రాజకీయ సంస్థలకు ప్రజలే సరైన తీర్పునిస్తారని ఆమె అన్నారు. **ఎవరీ జార్జ్ సోరోస్?:**ప్రపంచంలోని సంపన్నుల్లో ఒకరైన జార్జ్ సోరోస్(92) హంగేరీకి చెందిన యూదు జాతీయుడు. 17యేళ్ల వయసులో లండన్‌కు వెళ్లారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఫిలాసఫీచదివారు.లండన్‌కు చెందిన సింగర్ అండ్ ఫ్రైడ్ ల్యాండర్ మర్చంట్‌బ్యాంక్‌లో పనిచేశారు. 1956లో న్యూయార్క్‌కు వెళ్లి యూరోపియన్ సెక్యూరిటీస్‌లో ఎనలిస్ట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఫోర్బ్స్ ప్రకారం బ్రిటీష్‌పౌండ్ విలువను తగ్గించడం ద్వారా ఒకబిలియన్ లాభాన్ని ఆర్జించారు.1992లో ఇది జరిగింది.దాంతో, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌ను కొల్ల గొట్టిన వ్యక్తిగా గుర్తింపుపొందాడు. బ్లూమ్‌బర్గ్ ప్రకారం సోరోస్ నికర సంపద విలువ 8.5బిలియన్ డాలర్లు. ఓపెన్ సొసైటీ ఫౌండేషన్స్‌ను స్థాపించిన సోరోస్ ఆసంస్థ ద్వారా ప్రజాస్వామ్యం, పారదర్శకత, వాక్ స్వేచ్ఛను ప్రోత్సహించే సమూహాలు, వ్యక్తులకు నిధులు అందజేస్తున్నారు. రాజకీయా ల్లో చురుగ్గా ఉండే సోరోస్..అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో బరాక్ ఒబామా, హిల్లరీ క్లింటన్, జోబైడెన్‌లకు అనుకూలంగా ప్రచారం నిర్వహించారు.

# జగన్ అండతోనే రాష్ట్రంలో చెలరేగుతున్న ఇసుక మాఫియా

## నెల్లూరు జిల్లాలో టిడిపి నేత నరేంద్రపై వైసిపి శాండ్ మాఫియా దాడిని ఖండిస్తున్నాం: కింజరాపు అచ్చెన్నాయుడు



**మంగళగిరి, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా బిట్రగుంటలో ఇసుక అక్రమ రవాణాని ప్రశ్నించిన టిడిపి నేత నరేంద్రపై దాడిని తీవ్రంగా ఖండి స్తున్నామని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అవినీతిని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా? రాష్ట్రంలోని సహజ వనరుల్ని వైసీపీనేతలు దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు.వైసీపీ నేతలు నెల్లూరుజిల్లాలో రోజు వేలాది లారీల ఇసుక పొరుగు రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తుంటే అధికారులు ఎంచేస్తు న్నారు? అని నిలదీశారు.గురువారం నరేంద్ర దాడి జరిగిందని ఫిర్యాదు చేసినా పోలీసులు ఎందుకు పట్టించుకోలేదు? మండి పడ్డారు.అధికార పార్టీకే పోలీసులు రక్షణ కల్పిస్తారా? నరేంద్ర ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకొని ఉంటే మరోసారి దాడి జరిగేదా? నిలదీశారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తావా అంటూ అర్ధరాత్రి టిడిపి నేతపై వైసీపీ గుండాలు దాడిచేశారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలాఅమలవుతున్నాయో అర్ధం చేసు కోవచ్చన్నారు.ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతిపై ప్రశ్నించిన టిడిపి నేతలు,కార్యకర్తలపై దాడులకు తెగబడి అంతమొందిస్తున్నారని చెప్పారు.వైసీపీ నేతల దాడులు, పోలీసుల అక్రమ కేసులు టిడిపి నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీ యలేవన్నారు. జగన్ అరాచక పాలనపై మా పోరాటం ఆగదన్నారు.

# అదానీ గ్రూప్‌పై జెపిసి దర్యాప్తునకు మోడీ ఎందుకు భయపడుతున్నారు?

## సెబీ, ఆర్‌బిఐ మౌనంతో మదుపర్లకు రూ.10లక్షల కోట్ల నష్టం: కాంగ్రెస్

**జైపూర్, పిబ్రవరి 17:** ఇన్వెస్టర్లను మోసం చేసినట్లు అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణల విషయంలో సంయుక్తపార్లమెంటరీ కమిటీ(జెపిసి) ఏర్పాటుకు ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని కాంగ్రెస్ ప్రశ్నించింది. అదానీ గ్రూప్‌ను కాపాడేందుకు ఎవరు ప్రయత్నిస్తున్నారంటూ పరోక్షంగా ప్రధాని మోడీనుద్దేశిస్తూ విమర్శలు గుప్పించింది. అదానీ గ్రూప్ విషయంలో ప్రభుత్వ నియంత్రణ సంస్థలైన సెబీ, ఆర్‌బిఐ మౌనంగా ఉండటంతో చిన్న ఇన్వెస్టర్లు రూ.10.5 లక్షల కోట్ల సంపదను కోల్పోయారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరవ్‌వల్లభ్ పేర్కొన్నారు. అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ నివేదిక జనవరి 24న వెల్లడైన తర్వాత అదానీ గ్రూప్ షేర్లు భారీగా పతనమైన విషయం గమనార్హం. అదానీ గ్రూప్‌పై ఆరోపణల విషయంలో జెపిసి లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తునకు కాంగ్రెస్‌తోపాటు ఇతర ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. తమ పార్టీ అమృత్‌కాల్‌కు వ్యతిరేకం కాదు. మిత్రకాల్‌కు మాత్రమే వ్యతిరేకమని వల్ల భ్ దుయ్యబట్టారు.అదానీ గ్రూప్‌ఏదైనా భారీ ప్రాజెక్ట్ ప్రారంభించినపుడెల్లా ప్రధాని మోడీ విదేశాలకు వెళ్లడం కాకతాళీయమనుకోవాలా?అని వల్లభ్ ప్రశ్నించారు.

## రాష్ట్ర ప్రజలకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

# మహాశివరాత్రి శుభాకాంక్షలు

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** మహా శివరాత్రి పవిత్ర పర్వదినం సం దర్భంగా రాష్ట్రప్రజలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శివభక్తులకు మహా శివరాత్రి అత్యంత పవిత్రమైన,ముఖ్యమైన ఆధ్యాత్మిక పండుగగా ఈ వేడుకను ఎంతో ఉత్సాహంగా,భక్తితో జరుపుకుంటారన్నారు. శివరాత్రి రోజు శివుడిని పూజించడం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారన్నారు.ఈ శుభసందర్భంలో మనందరిలో ప్రేమ,ఐక్యత, సౌభ్రాతృత్వం యొక్క ఉదాత్తమైన ఆలోచనలను ప్రేరేపిస్తుందని హరిచందన్ తెలిపారు.

## సిఎం జగన్ శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు శివరాత్రి పర్వదినం సందర్భంగా సిఎం జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి ప్రీతి పాత్రుడైన భోళాశంకరుడికి శివరాత్రి సందర్భంగా భక్తి శ్రద్ధలతో పూజలు చేసే వారందరికి శుభఫలితాలు ఆకాంక్షించారు.ఈ పర్వదినం అందరికి ఆధ్యాత్మిక,ఆలోకికానందాన్ని పంచి ఇవ్వాలన్నారు.



బహుళ ప్రయోజనాల సంచారవాహనాన్ని ప్రారంభిస్తున్న ఎపి గవర్నర్ బిశ్వభూషణ్

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోనే దిశలో రెడ్ క్రాస్ సొసైటీ బలోపేతం: గవర్నర్

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోనే దిశలో రెడ్‌క్రాస్ సొసైటీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం మరింతగా ఉందని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.వైద్య ఆరోగ్య సేవలకు రెడ్ క్రాస్ సొసైటీ చిరునామా కావాల్సి ఉందన్నారు.ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ శాఖ ఆధ్వ ర్యంలో కెనడియన్ రెడ్‌క్రాస్ సహకారంతో బహుళ ప్రయోజనాలకు ఉపయోగపడేలా రూపొందించిన ప్రత్యేకవాహనాన్ని విజయవాడ రాజ్‌భవన్ వేదికగా గవర్నర్ ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతృత్వాన్ని సద్వినియోగం అవు తుందన్న నమ్మకం కలిగించగలిగితే సమాజంలో వ్యధ్యానులకు కొదవలేదన్నారు. రెడ్‌క్రాస్ ఆ దిశలో అనుసంధానకర్తగా వ్యవహరించాలన్నారు. జిల్లా కలెక్టరు ఢిల్లీరావు మాట్లాడుతూ నిత్య ఈవాహనం ద్వారా 10 యూనిట్లు రక్తాన్ని సమీకరిం చడం జరుగుతుందన్నారు. రక్తదానం, వ్యాక్సినేషన్,అత్యవసర వైద్యసేవలు సం దర్భంలో ఈ వాహనం ఉపయోగపడుతుందన్నారు.గవర్నర్ ముఖ్య కార్యదర్శి అనిల్‌కుమార్‌సింఘాల్. రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్, ఉప కార్య దర్శి నారాయణస్వామి తదితరులు ఈ కార్యక్రమంలో



# హంస, శుకవాహనాలపై సోమస్కందమూర్తి, దేవేరి

**శ్రీకాళహస్తి ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామి అమ్మవార్లను పురవీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. రోమాంచితమయ్యే వాయిద్యాల మోతతో ఉత్సవాలు సాగాయి. ఉదయం ఆలయంలోని అలంకార మండపం నుంచి స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబుచేసి ఊరేగింపుకు పంపారు. ముందు నందీశ్వరుడు సాగుతుండగా వెనుక ఎలుకవాహనంపై వినాయకుడు, నెమలి వాహనంపై వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి రాగా, హంసవాహనంపై సోమస్కంద మూర్తి, చిలుక వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, నగరివీధి, బజారువీధిల గుండా ఊరేగించారు. ఈ ఉత్సవాలతో పాటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ఉభయదారులు, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్స్ హరియాదవ్, సుదర్శనం దఫేదార్లు రాజ హాజరయ్యారు. ఉత్సవం పట్టణంలో సుమారు రెండు గంటల పాటు సాగింది. స్వామి అమ్మవార్లను చూడడానికి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



# శివయ్య ఆశీస్సులు జగన్‌కు ఎల్ల వేళలా ఉండాలి!

## భోళాశంకరునికి పట్టు వస్త్రాలు అందించిన మంత్రి: పెద్దిరెడ్డి

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** పరిపాలనాదక్షుడు,భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డికి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులు ఎల్ల వేళలో ఉండాలని కోరుకున్నానని రాష్ట్ర విద్యుత్, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం స్వామి అమ్మవార్లకు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాల్ని సమర్పించిన ఆయన ఎంతో ప్రశాంతంగా మాట్లాడారు. అనంతరం శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాల్ని మూడవ సంవత్సరం కూడా అందించిన భగవంతునికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలనను అందిస్తున్నారని వారికి రాష్ట్రానికి ఇంకా అభివృద్ధి చేయటానికి అవసరమైన బలాన్ని ప్రసాదించాలని వేడుకున్నట్లు వివరించారు.

# మరింత విస్తృతంగా ధార్మిక కార్యక్రమాలు



**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:**హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సనాతన హిందూ ధర్మవ్యాప్తికి మరింత విస్తృతంగా ధార్మికకార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకు ధార్మిక కార్యక్రమాలతో వార్షిక క్యాలండర్ రూపొందించే విషయంపై ధార్మిక ప్రాజెక్టుల ఇన్‌ఛార్జిలకు సూచించారు. మనగుడి, కళ్యాణమస్తు, గుడికో గోమాత, అష్టాదశ పురాణాలు, అన్నమాచార్య సంకీర్తనలు, దాసపదాలు, ఆళ్వార్ల సాహిత్యం, చతుర్వేద హవనాలు అంశాలపై ఈసందర్భంగా ఇఒ సమీక్షించారు. శుక్రవారం టిటిడి పరిపాలన భవనంలో ధార్మికప్రాజెక్టుల కార్యకలాపాలపై ఇఒ ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవితోకలసి ఆయా ప్రాజెక్టుల అధికారులతో సమావేశమయ్యారు. ఆయా ప్రాజెక్టుల ఆధ్వర్యంలో జరుగుతున్న పలుకార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజం టేషన్ ద్వారా వివరించారు. పలు ప్రాజెక్టుల్లో ఫెండింగ్ అంశాలు, నియా మకాలు, చెల్లింపులు, కళాకారుల సమస్యలపై వేర్వేరుగా సమీక్షించారు. ఈసమావేశంలో ధార్మిక ప్రాజెక్టుల అధికారి విజయలక్ష్మి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణశర్మ, హెచ్‌డిపిపి ఎఇఒ శ్రీరాములు, ప్రోగ్రామ్ అధికారిణి విజయలక్ష్మి పాల్గొన్నారు.

# హరహర మహాదేవ.. శంభోశంకరా!

## నేడేశివరాత్రి

### భక్తుల కైవల్యానికి మార్గం

**శ్రీకాళహస్తి ప్రభాతవార్త:** భారతదేశంలోని శైవారామాలు భక్తితో శివ..శివా అంటూ ముక్తిని, మోక్షాన్ని, కైవల్యాన్ని కోరుకొనే శివరాత్రి. దక్షిణభారతదేశంలోని పంచ భూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. కైలాసనాథుడు వీభూధీశుడు అంటారు. అయితే శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుడు కోటీశ్వరుడు. ఆది దేవుని రాజసాన్ని నంది వాహనంపై తిలకించి భక్త కోటి పులకించిపోయే పర్వదినం. నాగాలను తలపాగాలుగా చుట్టిశరీరం నుండి నాగాలను ఆభరణాలుగా అలంకరించుకొని కైలాసనాథుడు శ్రీకాళహస్తీశ్వరాలయంలో కన్నుజిగేలు మనే తిరుఆభరణాల్ని ధరించి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు ఆలయంలో మహాశివరాత్రి జన జాగరణకు సర్వం సిద్ధం చేశారు. భక్తజనవల్లభుడు శివుడు నంది వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ దేవి సింహవాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం కోసం ఎదురు చూశారు. శనివారం మహాశివరాత్రి పర్వదినం శివయ్య దర్శనానికి విచ్చేసే భక్తులకు శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయాధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. గతం కన్నా ఈ ఏడాది భక్తుల సంఖ్య పెరగవచుననే అంచనాలతో అధికారులు ఏర్పాట్లు చేశారు.



కన్నప్ప కొండపై ఏర్పాటు చేసిన స్వామి అమ్మవార్ల దర్శనం

సామాన్య భక్తులకు సైతం సుదర్శన భాగ్యం కల్పించేందుకు మహాలఘుదర్శనాన్ని ఖరారు చేశారు. సాధారణంగా ఈ ఆలయంలో విఐపిలకు అర్థమండప దర్శనం అనుమతించేవారు.కానీ రద్దీ దృష్ట్యాఆ దర్శనాలు కూడా రద్దు చేశారు. చక్కటి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకొనేందుకు వీలు కల్పించారు. ఎక్కడా అడ్డదారి దర్శనాలు లేకుండా క్యూ లైనను ఇంజనీరింగ్ అధికారులు రూపకల్పన చేశారు. వేకువ జామున నుంచే భక్తులకు దర్శనం కల్పిం చేందుకు చర్యలు తీసుకున్నారు. దూర ప్రాంతాల నుండి స్థానికంగా వున్న భక్తులు వచ్చినప్పుడు ఒక్కసారిగా లోపలికి అనుమతించకుండా అక్కడక్కడా కంపార్ట్‌మెంట్ల లాగా ఏర్పాటు చేసుకొని తొక్కిసలాట, తోపులాట లేకుండా అనుమతించాలని అధికారులు నిర్ణ యించారు. సాధారణ క్యూలైన్లతో పాటు విఐపి భక్తులకు మరో క్యూ లైన్‌ను ఏర్పాటు చేశారు. ప్రోటోకాల్ ప్రకారం విఐపిల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది విఐపిల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్‌ను అలాగే అర్చకులు సిబ్బంది వాహనాలకు మరో చోట పార్కింగ్ సదుపాయం కల్పించారు. సన్నిధివీది, దిగువ సన్నిధి వీధుల్లో అవకాశం కల్పించారు. సుమారు రెండులక్షల మంది భక్తులు హాజరుకావచ్చునని అంచనాలతో అన్నపూర్ణా నిలయంలో భోజన వసతి ఏర్పాటు చేశారు. అలాగే భక్తులందరికీ ప్రసాదాలను అందుబాటులో వుంచారు.

**ఏకాదశ రుద్రాభిషేకాలు:** స్వయంభువుగా వెలసిన వాయులింగేశ్వరునికి మహాశివరాత్రిని పురస్కరించుకొని ఏకాదశ రుద్రాభిషేకాలు చేయడం ఇక్కడి ఆలయ సంప్రదాయం. మహాశివరాత్రి పర్వదినాన ఉదయం నుండి రాత్రి వరకు పదికాలాల్లో అభిషేకాలను నిర్వహిస్తారు. 11వ కాలాన్ని లింగోద్భవ అభిషేకంగాను, దీన్నే బ్రహ్మ అభిషేకమని కూడా పిలుస్తారు.

**వీభూధీశునికి వజ్రాల అలంకరణ:** సర్వేశ్వరుడు, విభూధీశుడు పాములనే ఆభరణాలుగా ధరించాడని చెబుతారు. పులిచర్మాన్ని వస్త్రాలుగా ధరించే శివయ్యకు శ్రీకాళహస్తీశ్వరాలయంలో వజ్రవైఢూర్యాలు, రత్నాలు, మణిమాణిక్యాలు పొదిగిన ఆభరణాలను అలంకరించడం ప్రత్యేకత. స్వామి అమ్మవార్లకు నాడు రాజులు తయారు చేయించిన వెల కట్టలేని ఏడు వారాల నగల్ని అలంకరించనున్నారు. 29 రకాల నగల్ని అలంకరిస్తారని తెలిసింది. ఉత్సవాలు రెండవ రోజు నుంచే రావణాసుర వాహనం పై దివ్య దర్శనమిచ్చిన కైలాసనాధునికి కొన్ని ఆభరణాల్ని అలంకరించటంతో కొత్త అందాల్ని పుణికిపుచ్చుకున్నారన్నట్లు మారింది. మహాశివరాత్రి పర్వదినాన నంది వాహనంపై దర్శనమిచ్చే సర్వేశ్వరునికి రాజులు బహూకరించిన తిరువాభరణాలతో సర్వాంగసుందరంగా అలకరించి భక్తకోటికి దర్శన భాగ్యం కల్పించడం ఆనవాయితీ. వజ్రాలు పొదిగిన సూర్యచంద్రులతో చూడామనిని స్వర్ణబిల్వ పత్ర హారాన్ని పగడపు సర్వర్ణాభరణాన్ని అలంకరించడం గమనించదగ్గ విషయం. ఇంతటి విశేషమైన దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన ముక్కంటిని నంది వాహనంపై దర్శనం చేసుకొని ముక్తిని పొందడం ఎంతైనా ముదావహం.

వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు,
ఖర్చుపెట్టడానికి ముందు పడే బాధను
బడ్జెట్ అంటారు.

-వాల్

# యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి!

'యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే జాతి అభివృద్ధికి బాటలంటూ' ఉపన్యాసాలిస్తూ లక్షలాది కోట్లరూపాయలు దేశవ్యాప్తంగా యువజనసంక్షేమం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా వెచ్చించినా, ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి యువజన సంక్షేమం కోసం పురోభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లే చెబుతున్నారు. పథకాల మీద పథకాలు పెడుతున్నారు.ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులేకాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. నగరాల్లో,పట్టణాల్లో ఉన్న యువజనుల పరిస్థితిఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది.ముఖ్యంగాకొవిడ్ మహమ్మారి బీభత్సం సృష్టించిన తర్వాత పరిస్థితులు మరింత దారుణంగా తయారయ్యాయి. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ లాంటి ఉన్నత చదువులు పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీలకు వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటు లేని కష్టం చేయలేక కోట్లాది మంది యువకులు పడుతున్నఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తిఉంది,ఉన్నంతలో కొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలనే తపనఉంది.అయినా ఏ ఆధారంలేక నిరుత్సాహంగా అర్ధాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసి మెరికల్లాంటి యువతీయువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో తాము ఇక్కడ చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంతప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమ విజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో మనదేశమే అగ్రస్థానంలో ఉంది. ఇలా వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.యువజనుల అభ్యున్నతికోసం ఇటు రాష్ట్రప్రభుత్వాలు, అటు కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాల ద్వారా, సంస్థల ద్వారా లెక్కకు మించిన నిధులు వెచ్చిస్తున్నారు. తమ ప్రభుత్వాలు యువజనుల సంక్షేమంకోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నది, రంగురంగుల పుస్తకాలతో ఆకర్షణీయంగా ముద్రించి పంపిణీ చేస్తున్నారు.నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయాల్సిన పవిత్ర బాధ్యతయువజనుల భుజస్కంధాలపై ఉన్నదని,సమాజాన్ని ముందుకు నడిపేది, కొత్త మార్పులకు, జాతివికాసానికి చేతులు కలిపి దోహదంచేసేది యువజనులనే వాస్తవాన్ని పెద్దలు విస్మరిస్తున్నారేమోననిపిస్తున్నది. ఇంత పెద్దఎత్తున పథకాలు ప్రకటించి ఇన్ని కోట్లు ఖర్చుపెడుతూ యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా యువకుల్లో ఇంత నిరుత్సాహం, నిరాశనిస్పృహలు ఎందుకు కలుగుతున్నాయనే అనుమానాలు రాకతప్పదు. అటు గ్రామాల్లోని యువత, ఇటునగరాల్లోని యువత కుల,మత, వర్గ, బేధాలు అన్నదిలేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోకాక వాస్తవాల్లోకి వెళ్లితే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. మనదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా కూడా యువత నిరాశానిస్పృహల్లోనే మునిగితేలుతున్నది. ప్రపంచ జనాభా గత యేడాది నవంబరు 15నాటికి ఎనిమిదివందల కోట్లకు చేరుకున్నది. అందులో 120 కోట్లు15-24యేళ్ల వయోవర్గానికి చెందినవారే.2020-22 యువజనాభా అత్యధికంగా ఉన్నదేశాల్లో 66శాతంతో భారత్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో చైనా, ఇండోనేషియా, అమెరికా, పాకిస్థాన్, తదితర దేశాలు నిలుస్తున్నాయి.భారత్ జనాభాలో 80 కోట్ల మందికిపైగా 35యేళ్లలోపు వారే. భారత్ త్వరలో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా రికార్డు కెక్కబోతున్నది. అంతేకాదు 2030 నాటికి ప్రపంచంలో అత్యధిక యువ జనాభాకలిగిన దేశంగా భారత్ నిలువబోతున్నది. ప్రపంచ యువజన నివేదిక (డబ్ల్యువైఆర్) విశ్వవ్యాప్తంగా యువజనాభా అభ్యుదయానికి చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించికొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేసింది. ప్రపం చంలోని వంద దేశాల్లో 2022లో నిరుద్యోగిత రేటు 7.11శాతం, దక్షిణాఫ్రికాలో అత్యధికంగా 34.63 శాతం నిరుద్యోగిత నమోదు అయింది. ప్రపంచంలోనే అతి తక్కువగా థాయిలాండ్‌లో కేవలం ఒకశాతమేనిరుద్యోగిత ఉంది. ఉపాధి,ఉద్యోగ భద్రత లేకపోవడం,సాంకేతికపర మైన అంతరాలు,నైపుణ్యలేమి, మహిళా,పురుష అసమానతలు వంటి ఎన్నో సమస్యలు యువజనాన్ని అడుగడుగున పట్టిపీడిస్తున్నది. భారత్‌లో నిరాశానిస్పృహలకులోనైన యువజనులు ఆత్మహత్యలకు కూడా వెనుకా డడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి.యువజనుల్లో ఆత్మవిశ్వాసంపెంచాలి.స్వశక్తితో రాణించేలా ప్రోత్సహించాలి. యువజన సంక్షేమ కార్యక్రమాల్లో త్రికరణశుద్ధిగా వ్యవహరిస్తే ఆశించిన లక్ష్యం కొంతమేరకైనా సాధించే అవకాశాలుంటాయి.

వస్త్రధారణ మనసును
తెలిపేదిగా ఉండాలి. అంటే
వస్త్రాలను బట్టిమనసు
శుభ్రతను అర్థం
చేసుకోగలగాలి.



మహాత్మాగాంధీ

నిజమైన మేధావిని గుర్తించడానికి
ఒకేఒక సూత్రం ఉంది.
ప్రపంచంలో పనికిమాలిన
వాళ్లంతా సంఘటితంగా
ఎవరినైతే వ్యతిరేకిస్తారో అతనే
నిజమైన మేధావి.



జోనథన్ స్విఫ్ట్

## ప్రజావాక్కు

### రాష్ట్ర గవర్నర్ కట్టడి చేయాలి!

ప్రభుత్వ పాలనలో,విధానాలలో రాజకీయ సలహాదారు సజ్జల గారు నేరుగా జోక్యం చేసుకోవడమే కాకుండా ముఖ్యమంత్రి, మంత్రుల ప్రకటనలకు భిన్నంగా పత్రికా సమావేశాలు పెట్టి మరీ ప్రకటనలు చేస్తున్నారు. రాష్ట్ర రాజధాని విషయంలో ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో అసలు రాజ్యాంగబద్ధ పాలనసాగడం లేదని స్పష్టమవుతుంది. న్యాయస్థానం తీర్పులుకూడా బేఖాతరుచేస్తున్నారు. పాలకుల్లో జవాబుదారీతనం లేకుండాపోయింది. ఈ నేపథ్యంలో గవర్నర్ తగు దిద్దుబాటుచర్యలు తీసుకోవాలి.లేకుంటే వ్యవస్థల ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది. పరిధిదాటిమాట్లాడుతున్న సలహాదారు సజ్జల రాజ్యాంగేతర శక్తిగా మారారు. గవర్నర్ తక్షణం వారిని ప్రభుత్వ సలహాదారు పదవి నుంచి తొలగించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎందుకీ సమావేశాలు!

దేశంలో జరుగుతున్న స్కాంలు, పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల ఇంకా మరికొన్ని సమస్యల గురించి ప్రతిపక్షాల వారు ప్రశ్నిస్తుంటే వారికి సమాధానం చెప్పలేక అనవసర విషయాలు, ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడనివి ఏనాడో గతంలో పాలకులు వారు చేసిన తప్పిదాలను సభ ముందుకు తెస్తూ లోక్‌సభ సమావేశాలను పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నవారు లోక్‌సభ ఎందుకో,అది ఎవరి కోసం పనిచేస్తుందో అందులోహార్చునే ఎమ్మెల్యేలతోపాటు ప్రధానమంత్రికి కూడాతెలియనట్టుగా జరుగుతున్నాయి లోక్‌సభ సమావేశాలు.

-మిథునం, హైదరాబాద్

### ఎవరిని మభ్యపెడుతున్నారు?

రాజధాని కాకపోతే విశాఖను రాష్ట్రంగా ప్రకటించాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు అంటున్నారు. మరి మూడు రాజధానులతీర్మానాన్నిఎందుకు ఉపసంహరించుకున్నారు? అందుకు మంత్రిగా ధర్మాన కూడా బాధ్యులే కదా? అభివృద్ధి చేసిన హైదరాబాద్ వదులుకున్నాం అన్ని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.అది మీనిర్వాకం కాదా? సుదీర్ఘ కాలం మంత్రిగా ఉండి మీరు శ్రీకాకుళం జిల్లాకు ఒక పరిశ్రమనైనా ఎందుకు తీసుకు రాలేకపోతున్నారు? విశాఖ రాజధానిఅయితే నరసన్నపేటకుఒరిగేదేముంది? కర్నూలు న్యాయరాజధాని అనికర్నూలు ప్రజలను రెచ్చగొట్టి అభాసుపాలయ్యారు! ఇలాంటి దివాలాకోరు ఆలోచనలతో ప్రజలను మభ్యపెట్టాలనుకుంటే భంగపాటు తప్పదు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### రాళ్ల సీమగా మారుతున్న రాయలసీమ

రాయలసీమ రాళ్ల సీమగా మారిందని, గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని,ఉపాధిలేక గ్రామాలకుగ్రామాలు వలసపోతున్నాయని గతఇరవై సంవత్సరాలుగా కథనాలువస్తున్నా దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం విషాదం.తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతిబీరకాయ చందంగా మారింది.గత వర్షాకాలంలో కృష్ణానదివరద నీటితోపాటు పెన్నావరద నీరు కూడా సముద్రంపాలు అవుతోందన్న సత్యం కలిచివేస్తోంది. వాతావరణ పరిస్థితులు అంతగా అనుకూలించని నేటి కాలంలో వర్షపు నీటిని వృథా కానివ్వకుండా ఒడిసిపట్టుకొని డ్యాముల ద్వారా నిల్వ చేసుకోవడమే అత్యున్నత విధానమని మన శాస్త్రవేత్తలు పదేపదే చెబుతున్నా ప్రభుత్వాల తీవ్ర నిర్లక్ష్య వైఖరితో ప్రవర్తించడమే విషాదం. వేలాది టియంసిల నీరు సముద్రంపాలు కాకుండా వాటిని ఒడిసిపట్టి నిల్వ చేసుకొనే మినీ జలాశయాలు విరివిగా నిర్మించాలని మూడు దశాబ్దాల క్రితమే మన శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. అయితే ఇవి ఇప్పటివరకు కార్యాచరణకు నోచుకోలేదు.సకాలంలో చర్యలు తీసుకొని ఉంటే రెండేళ్లకొక సారైనా క్షామపీడిత ప్రాంత ప్రజలు కొద్దిపాటి పంటలు పండించుకొనే అవకాశం లభించేది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### అమెరికాలో కాల్పులు సరికావు

ఇటీవలకాలంలో అమెరికా దేశంలో గన్ కల్చర్ ఎక్కువైపోయింది. విచ్చలవిడిగా కాల్పులు జరిపి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. వారిలో భారతీయులు కూడా ఉంటున్నారు. ఎంతో మంది భారతీయులు ఎన్ఆర్ఐలుగా అమెరికాలో స్థిరపడ్డారు. ఉద్యోగ రీత్యా, వ్యాపార రీత్యా మన దేశీయులు అమెరికా వెళ్లి వస్తుంటారు. వారికి అమెరికా రక్షణ కల్పించాలి. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకొనే అమెరికా తమ దేశంలో శాంతిభద్రతల మాటేమిటి. ఇకనైనా అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పాలనలో లొసుగులు సవరించుకొని వారి దేశ ప్రజలకే కాక మన భారతీయులకు రక్షణ కల్పించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### గెజిటెడ్ సంతకాలు

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన అభ్యర్థుల ఎంపిక కోసం దరఖాస్తులు చేసుకునే ప్రజలు గెజిటెడ్ అధికారుల సంతకాల కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారిపోతున్నారు. గెజిటెడ్ నిబంధనలను సవరించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సంస్కరణలతో సంక్షోభమా! సంక్షేమమా?

**ఉత్పత్తిదారుడికి, వినియోగదారుడికి మధ్య ఉన్న వ్యత్యాసంలో నిత్యావసర వస్తువుల్లో దేన్ని తీసుకున్నా యేడాదిగా పరిశీలిస్తే దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల రూపాయలు తేడా వస్తున్నది. ఇదంతా ఎటుపోతున్నది? ఎవరు భోంచేస్తున్నారు? తదితర అంశాలన్నీ పాలకులకు తెలియందికాదు. అయినా కట్టడి చేయరు. నియంత్రించరు. నల్లబజారు వ్యాపారస్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ప్రకటనల మీద ప్రకటనలు ఇస్తుంటారు.ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని మనం పోతాం అన్నట్టుగా ఉంది. పాలకులు ఎలాంటి చట్టాలు తెచ్చినా, సంస్కరణలు చేపట్టినా అవి ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలి తప్ప మరిన్ని ఇక్కట్లపాలు చేసేవిధంగా ఉండకూడదు.**

దామెర్ల సాయిబాబా

'కొడుగు గుణం పెళ్లి తర్వాత, భర్త గుణం భార్య అనారోగ్యం తర్వాత, భార్య గుణం భర్త పేదరికంలో, పిల్లల గుణం వృద్ధాప్యంలో, అలాగే నాయకుల గుణం అధికారంలో ఉన్నప్పుడు తెలుస్తుందంటారు. సమాజమైనా, వ్యవస్థయినా, దేశమైనా ప్రజారంజకంగా పురోగమించాలంటే సమర్థమైన నాయకత్వం అవసరమనేది నిర్వివాదం. ఎన్ని వనరులున్నా, మరెంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా వాటిని ప్రజావసరాలకు త్రికరణశుద్ధిగా రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దేసామర్థ్యం ఉన్న నాయకత్వం లభిస్తేనే అభ్యున్నతికి బాటలుపడతాయి.బిజెపినేత,ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీపై దేశవ్యాప్తంగా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.అందుకే ఆయనకు, ఆయన పార్టీకి వరుసగా రెండుసార్లు పట్టంకట్టారు. ఇక భారత్‌లో తిరుగులేని నాయకుడిగా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా స్థానం సంపాదించుకుంటారని అందరూ ఊహించారు.కానీ ఎందుకోఏమో రానురాను పరిస్థితులు అందుకు విరుద్ధంగా పయనిస్తున్నాయేమోననిపిస్తున్నది. ఆయన ప్రభుత్వ నిర్ణయాలు ఒక్కొక్కటి వికటిస్తున్నాయి. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పెద్దనోట్ల రద్దు, మరొకపక్క జిఎస్టీ, పెరిగిన డీజిల్,పెట్రోల్ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. అసలు ఆ పెద్దనోట్ల రద్దు ఎవరికి ఏమేరకు మేలు చేశాయేమోకానీ సన్న,మధ్యతరగతి ప్రజలు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఆ ప్రభావంతో సామాన్యులు పడిన ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయని చెప్పొచ్చు.బ్యాంకుల్లో డబ్బులు దాచుకోవడం తగ్గిపోయిందనే చెప్పొచ్చు. బ్యాంకుల్లో దాచుకుంటే అవసరానికి అందుతాయనే నమ్మకం సన్నగిల్లిపోతున్నది. అందుకే బ్యాంకుల్లో నుంచి డ్రా అవుతున్న డబ్బు తిరిగి బ్యాంకులకు చేరుకోవడం లేదు. పాలకులు ఏ కార్యక్రమం, పథకాలు, సంస్కరణలు చేపట్టినా అవి ఏమేరకు ఎంతమంది ప్రజలకు ఉపయోగపడతాయి? అమలులో ఉన్న సాధకబాధకాలు ముందుగా అధ్యయనం చేసి అడుగు ముందుకు వేయాలి. కానీ అలాకాకుండా ఎసి రూమ్‌ల్లో కూర్చుని కొందరి ఆలోచనలకు అనుగుణంగా ముందు, వెనుక పరిస్థితులు క్షేత్రస్థాయిలోని వాస్తవాలు అంచనావేయకుండా చేపడితే ఫలితాలు దారుణంగా ఉంటాయి. వ్యవసాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు ఆదాయం వచ్చేలా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఐదేళ్లు దాటిపోయాయి. రెట్టింపు ఆదాయం సంగతి దేవుడెరుగు. నష్టాలు రెట్టింపు అయ్యాయి. వ్యవసాయానికి సంబంధించి ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఒకటేమిటి కూలీల రేట్లతోసహా అన్ని పెరిగిపోయాయి. అందుకు అనుగుణంగా ఉత్పత్తులకు ధరలు పెరగలేదు. పెట్రోల్, డీజిల్ ప్రభావం ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా మోడీ ప్రభుత్వంపై చూపక తప్పదు. ఇదేదో ఎసివాహనాల్లో తిరిగేవారికి సంబంధించింది అనుకుంటే పొరపాటే. అసలు వాస్తవంగా ఈ ధరలు ఎంత పెరిగినా, డబ్బును ఎలా ఖర్చు పెట్టాలనే ఆలోచించే నల్లధనస్వాములకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. బీదాబిక్కి, మధ్యతరగతి ప్రజలే ఇబ్బందిపడుతున్నారనేది పాలకులకు తెలియందికాదు. ధరల పెంపుతో నిత్యావసర వస్తువులు అదుపు లేకుండా పెరిగిపోయాయి. మరొకపక్క ప్రజారవాణా సంస్థల పరిస్థితి అయోమయంగా తయారవుతున్నది. ఇప్పటికే వందలాది కోట్ల రూపాయలు నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ, తెలంగాణ రోడ్డురవాణాసంస్థల పరిస్థితి దారుణంగా తయారైంది. ఆ లోటును పూడ్చుకునేందుకు కొంతమేరకు చార్జీలు పెంచారు. త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా మళ్లీ ఇప్పట్లో పెంచేందుకు ఏ ప్రభుత్వాలు ధైర్యం చేయలేవు. దీంతో నష్టాలు మరింత పెంచుకోవడం తప్ప మరోమార్గం కన్పించడం లేదు. నష్టాలను తగ్గించుకునేందుకు రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. ప్రైవేట్ రవాణావ్యవస్థపై కూడా తీవ్రంగాపడింది. ప్రైవేట్ సంస్థలు రేట్లను ఇష్టానుసారంగా పెంచుకున్నారు. డిమాండ్‌ను బట్టి ప్రయాణికులరద్దీని బట్టి ఒకటికి రెండురెట్లు పెంచుతున్నారు. ఇప్పటికే బెంగళూరు, షిర్డి, ముంబాయి తదితర దూరప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ బస్సుచార్జీలు విపరీతంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి. వ్యవసాయరంగంపై కూడా తీవ్రప్రభావం చూపుతున్నది. ఒకపక్క యాంత్రీకరణకు ప్రోత్సాహం ఇస్తూ మరొకపక్క రెట్లు

**ఒక్క మాట**

పెంచడం ఈ ప్రభావం రైతులపైపడుతున్నది. గతంలో ట్రాక్టర్‌తో దుక్కిదున్నేందుకు గంటకు ఆరేడువందల రూపాయలు తీసుకుంటుండగా ఇప్పుడది ఒక్కసారిగా వెయ్యి, పన్నెండువందలకు పెరిగింది.అయినా గిట్టుబాటు కావడంలేదని ట్రాక్టర్ల యజమానులు వాపోతున్నారు. అంత చెల్లించి సాగు చేస్తే పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. చాలా ప్రాంతాల్లో అటు రైతులు, ట్రాక్టర్ల ఓనర్ల మధ్య వివాదాలు జరుగుతున్నాయి. ఇక కూరగాయల రైతులపరిస్థితి ఇందుకు విరుద్ధంగాలేదు. ముఖ్యంగా రవాణా విషయంలో ఖర్చులు పెరిగిపోయాయి. రవాణా ఖర్చులు కూడావెళ్లడంలేదని ప్రస్తుతం టమోటా రైతులు వాపోతున్నారు. మొన్నటివరకు కిలో అరవై, డెబ్భై రూపాయలు ఉన్న టామోటాలు నేడు ఇరవై రూపాయలకు పడిపోయాయి. మరొకపక్క నిత్యావసర వస్తువుల ధరలు అందుకోలేనంతగా పెరగడంతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. పెట్రోలు, డీజిల్ ధరల పెంపు ఇలా అన్ని రంగాలపై ప్రభావం చూపుతూ బీదాబిక్కి జీవితాలనే కాదు సామాన్యులను సైతం మరింత దుర్భరానికి గురి చేస్తున్నాయి. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాన్ని నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలు అదుపులోపెట్టే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరం.డీజిల్, పెట్రోల్‌ధరల పెంపునకు అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడిసరుకు (క్రూడాయిల్) ధరలే కారణమని చెప్తున్నా అంతర్జాతీయంగా తగ్గుతున్నా ఇక్కడ తగ్గకపోవడం ఏమిటనేది సామాన్యులకు అర్థంకాని విషయం.పాలకులు చేపడుతున్న పథకాలు ఆచరణలో లక్ష్యానికి అంత చేరువకాలేక పోతున్నాయి. కొవిడ్ వల్ల కష్టాలపాలైన పేదలను ఆదుకోవడానికి కేంద్రప్రభుత్వం 2020 ఏప్రిల్‌లో 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్' పథకాన్ని ప్రవేశపెట్టింది. జాతీయ ఆహార భద్రతాచట్టం కింద లబ్ధిదారులకు ప్రతినెలా సబ్సిడీధరపై అందించే ఆహారధాన్యాలకు అదనంగా ఐదుకిలోల ఉచిత బియ్యం కానీ గోధుమలు కానీ అందిస్తున్నారు. మొత్తం ఎనభై కోట్ల మంది లబ్ధిదారులతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆహారభద్రత పథకంగా ప్రశంసలు పొందింది. గడువును పొడిగించుకుంటూ వస్తున్నారు.ఈ పథకం అర్థాకలితో అల్లాడుతున్నవారికి ఎంతోఉపయోగపడాలి. కానీ ఈ పథకంకింద సరఫరా అవుతున్న బియ్యం వాడుకునేందుకు అధికశాతం ప్రజలు అంతగా ఇష్టపడడం లేదు. దాంతో చాలాచోట్ల ఎంతోకొంతకు తెగనమ్ముకుంటున్నారు. దళారులు కిలో ఐదారు రూపాయలకుకొని తిరిగి ప్రభుత్వానికే ఏదో ఒక రూపంలో అంటగడుతున్నారు. పాలకపెద్దలు ఏ ఏజెన్సీతోనైనా దర్యాప్తు చేయిస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.ఇక పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర కూడా సామాన్యులను సైతం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. 1980లో గ్యాస్ ధర రూ.56 ఉంటే, 1986 నాటికి ఆరేళ్లలో ఆరురూపాయలు మాత్రమే పెరిగింది.కానీ ఆ తర్వాత పెంపునకు అదుపులేకుండా పోయింది. ప్రస్తుతం రూ.1150లకు చేరుకుంది. ఇక కిరోసిన్ పరిస్థితి చెప్పాల్సిన పరిస్థితి లేదు. గ్రామీణప్రాంతాల్లో సామాన్యులు అందుకోలేనంతగా పెంచేశారు.రాష్ట్రాలకు వస్తున్న కిరోసిన్‌లో అధికశాతం నల్లబజారులకే తరలిపోతున్నది. మరొకపక్క గ్రామాల్లో సైతం కట్టెల పొయ్యిని మరిచిపోతున్నారు. రానురాను కట్టెలు దొరకడం కష్టమైపోతున్నది. మరొకపక్క కిరోసిన్, గ్యాస్ అందుబాటులో లేక మహిళలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు.వాస్తవంగా చూస్తే చాలావరకు బియ్యంతోసహా అన్ని పంటలు సమృద్ధిగానే పండుతున్నాయి. దిగుబడులు ఆశించిన మేరకు వస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో ధరలు కనీసం తగ్గకపోయినా పెరగకూడదు. ఇప్పటికే బియ్యం కిలో యాభైరూపాయలకు చేరుకొన్నది. మరింత పెరిగే అవకాశాలున్నాయి. వ్యాపారులు కూడా రకరకాల ఇబ్బందులుపడుతున్నారు. ఉత్పత్తిదారుడికి, వినియోగదారుడికి మధ్య ఉన్న వ్యత్యాసంలో నిత్యావసర వస్తువుల్లో దేన్ని తీసుకున్నా యేడాదిగా పరిశీలిస్తే దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల రూపాయలు తేడా వస్తున్నది. ఇదంతా ఎటుపోతున్నది? ఎవరు భోంచేస్తున్నారు?తదితర అంశాలన్నీ పాలకులకు తెలియందికాదు. అయినా కట్టడి చేయరు. నియంత్రించరు. నల్లబజారు వ్యాపారస్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ప్రకటనల మీద ప్రకటనలు ఇస్తుంటారు. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని మనం పోతాం అన్నట్టుగా ఉంది.పాలకులు ఎలాంటి చట్టాలు తెచ్చినా, సంస్కరణలు చేపట్టినా అవి ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలి తప్ప మరిన్ని ఇక్కట్లపాలు చేసేవిధంగా ఉండకూడదు. ●

# చట్టసభల్లో పెరుగుతున్న నేరచరితులు

సి.హెచ్.ప్రతాప్

దేశ రాజకీయాలలో నేర చరితులది ముఖ్యస్థానంగా మారిపోతుండడం మన ప్రజాస్వామ్యస్ఫూర్తికే విఘాతం. ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం తాజా అధ్యయన నివేదిక ప్రకారం ప్రస్తుత లోక్‌సభలో 46 శాతం మందిపై క్రిమినల్ కేసులుంటే, కేంద్రమంత్రుల్లో 42శాతం మంది నేరగాళ్లు ఉన్నారు. వీరిపై దేశంలో ఏదో ఒక కోర్టులో కేసులు నమోదు కాబడి ఉన్నాయి. హత్య, హత్యాయత్నం, లైంగికదాడులు, అపహరణలు, బలవంతపు వసూళ్లు, దోపిడీ, మహిళలపై బలత్కారం, తదితర తీవ్ర కేసులు ఉన్నవారు సింహభాగం ఉండడం గమనార్హం. నేర రాజకీయాల కబంధహస్తాల్లో భారత ప్రజాస్వామ్యం విలవిల్లాడుతోందన్నది వాస్తవం. ఇలాంటి నేపథ్యంలో నేరస్తులు చట్టసభలలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడంలో చేతులెత్తేసిన ఈసి చివరికి సుప్రీంకోర్టు తలుపు తట్టింది. దీనిపై 2018 సెప్టెంబర్‌లోనే బలమైన చట్టం చేయాలని పార్లమెంటును న్యాయస్థానం ఆదేశించింది. అయినా కేంద్రం ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూనే ఉంది. నేరాలు రుజువుకాకుండా ఒక వ్యక్తిని చట్టసభలలోకి రానీయకుండా తాము ఆపలేమని దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంతో తిరిగి నిర్ణయాధికారం పార్లమెంటు చేతుల్లోకి వెళ్లిపోయింది. ఒకరికొకరు కూడబలుక్కున్నట్టు, ఒకరితో ఒకరు కుమ్మక్కు అయినట్టు పార్టీలన్నీ కలిసి నేరచరితులను ఎన్నికల బరిలో దింపేందుకే ప్రయత్నిస్తున్నాయి. నేరచరితుల్ని రాజకీయాల నుంచి దూరం చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా వినిపిస్తోంది. గతంలో రెండేళ్ల శిక్ష పడినవారు ఆరేళ్లపాటు



ఎన్నికల్లో పోటీ చేయకుండా చట్టం తీసుకువచ్చారు. అయితే భారతీయ న్యాయవ్యవస్థలో కేసుల విచారణలు చాలా నెమ్మదిగా సాగుతున్నాయి. చట్టాల్లో లొసుగులను ఆధారంగా చేసుకుని నేతలు, కేసులు విచారణకు రాకుండా చేసుకుంటున్నారు. ఈ కేసులు ఎప్పటికీ తేలకపోతూండటంతో చట్టసభలలో నేర చరితులను ప్రవేశించనియ్యకుండా సర్వోన్నత న్యాయస్థానమే కల్పించుకోవాలని అశేష ప్రజానీకం భావిస్తోంది. అటువంటి నేర చరిత్ర ఉన్న నేతలను ఎన్నికలలో చిత్తుగా ఓడించేందుకుప్రజలు సైతం ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించుకోవాలి. రాజకీయ సంబంధమైన అనేక చీకటిఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న తరుణంలో జనం నేరరాజకీయాలను నియంత్రించలేమా? నిజాయితీతో కూడిన రాజకీయాలను చూడలేమా? అన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వ్యవస్థలో మార్పు రావాలంటే రాజకీయాల నుంచి నేర చరితులను దూరం పెట్టాలి. దోషులుగా తేలిన వారిని రాజకీయాలనుంచి శాశ్వతంగా వెలివేయాలి. చట్టాలను కఠినతరం చేసి సత్వర న్యాయాన్ని అందించినప్పుడే రాజకీయాల్లో మార్పు చూడగలం అని విస్పష్టం. ఆర్థిక లైంగిక అరాచకాలకు పాల్పడినప్పుడు అలాంటి వారిని శాశ్వతంగా రాజకీయాల నుంచి వెలివేసే చట్టం తీసుకురావలసి ఉంది. రాజకీయాల్లో ఉండి నేరాలు మోపబడినప్పుడు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా సత్వర న్యాయం జరిగేలా న్యాయవ్యవస్థను సమీక్షించుకోవలసిన అవసరం ఉంది. సమాజంలో మారుతున్న, మారిన పరిస్థితులకు అనుగుణంగా న్యాయవ్యవస్థను మార్చుకోవలసిన అవసరం తక్షణం ఏర్పడింది. ఒక్క నేరానికి సంబంధించి సంవత్సరాల తరబడి విచారణ కొనసాగితే బాధితులకు న్యాయం జరగడం కలగానే మిగిలిపోతుంది. ●

# గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కరవు

దండంరాజు రాంచందర్‌రావు

వర్షాకాలం వచ్చిందంటే గిరిజన తండాలు అల్లాడిపోతుంటాయి. అంటువ్యాధులు మొదలవుతుంటాయి. ఎన్ని ప్రభుత్వాలు వస్తున్నా, పోతున్నా ఎందరు పాలకులు మారుతున్నా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడడం లేదు. వర్షాకాలం వస్తే చాలు. ఇంటెదుట బురద, దోమలు, ఎక్కడ కూడా కనిపించని మురుగునీటి పారుదల వ్యవస్థ. రోడ్డు మార్గం కొన్ని ప్రాంతాలకే పరిమితం. ఎక్కడకు వెళ్లినా కాలినడకే శరణ్యం. వేషధారణలోనూ ఇంకా మార్పురాలేదు.ఒక్కమాటలో చెప్పాలంటే వారంతా కనీస మౌలిక వసతులకు జీవితకాల దూరంలో నివసిస్తున్నారు, జీవిస్తున్నారు. గిరిజనులు వైరల్ జ్వరాలకు నాటు వైద్యానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. దీనితో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. రాజకీయ నాయకులు, అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. తద్వారా వారి దీనస్థితి ఎప్పుడు వారితోనే ఉంటున్నది. తెలంగాణలో ఒకసామెత ఉన్నది. దప్పి అయినప్పుడే చెలిమె తోడుకొని నీళ్లు తాగుడు. అంటే ఏదైనా విపత్కర పరిస్థితిలో అనారోగ్యం పాలైనప్పుడే వారినిఆదుకోవడం తప్ప ఆ తరువాత అది, ఇది చేస్తామని రాజకీయ నాయకులు అధికారులు అంటారు. కానీ జరిగిన సంఘటనలు వెంటనే మర్చిపోయి శాశ్వత ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలు ఎప్పటికీ పునరావృతం అవుతూనే ఉన్నాయి. వీరి బాగోగులు చూడటానికి ఐటిడిఏ ఏర్పాటు చేసినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ దరి చేరడం లేదు. సరైన వసతుల్లేక గిరిజన ప్రజలు ప్రత్యేకించి గర్భిణులు పలు ఇబ్బందుల పాలవుతున్నారు. గిరిజన పల్లెల్లో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఇదే పరిస్థితి. ఇదే క్రమంలో గర్భిణుల పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. గిరిజన తండాల్లో వీరు కాలినడకనే వెళ్లాల్సివస్తున్నది. నొప్పులు వస్తే కూడా తెల్లారే వరకు ఉండాల్సి వస్తున్నదని పలువురు గర్భిణులు అంటున్నారు. వైద్యపరీక్షల నిమిత్తం నడుచుకుంటూ వెళ్తామని వారు వాపోతుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో నడుచుకుంటూ వెళ్తామని, వైద్యులు ఎవరూ రారని, కనీసం మందులు కూడా ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడ్లు, పాలు మాత్రం ఇస్తారని గర్భిణీలు తెలుపుతున్నారు. సమీప వైద్య సౌకర్యం కలిగిన గ్రామాలకు పట్టణాలకు వెళ్లాలంటే వాగులు వంకలు ఒర్రెలు పర్రెలు దాటుకుంటూ వెళ్లవలసి వస్తుందని తెలుపుతున్నారు. ప్రత్యేకించి వర్షాకాలంలో వాగు దాటడం కష్టంగా ఉంటుందని, నొప్పులు వస్తే చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సంఘటనలు మనం పత్రికలలో టీవీఛానల్‌లో కూడా చూస్తూనే ఉంటున్నాం. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో జ్వరం,దగ్గు, కడుపు నొప్పి తదితర అనారోగ్య కారణాలతో కిలోమీటర్ల దూరం నడ



వాల్సివస్తోందని అనేక గ్రామాలకు చెందిన వారు తరచుగా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటోలు రావు, దారిలేదు. దరిదాపుల్లో అత్యవసర సేవలు ఉండవు. కొన్ని గంటలు దూరం నడిస్తేనే వైద్యసేవలు లభ్యం అవుతాయని వారు అంటున్నారు.పసిపిల్లలకు టీకాలు వేయించడానికి కూడా నడుచుకుంటూ కిలోమీటర్ల కొద్దీ దూరం పోతుంటారు.మన్యంలో చాలా పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు మధ్యాహ్నానికే ఇంటిబాట పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరైతే వారానికోసారి, నెలకోసారి వస్తున్నారని, వంతులు వేసుకుంటున్నారని చెబుతున్నారు. వచ్చినా గంట, అరగంట ఉండి వెళ్లిపోతుండడంతో పిల్లలకు అరకొర చదువులే దిక్కవుతున్నాయి. ఐదోతరగతి విద్యార్థులకు కూడా పూర్తిస్థాయిలో అ,ఆ,ఇ,ఈలు కూడా రావడం లేదు. కావాలంటే పరీక్షించుకోవచ్చని చెబుతున్నారు. చదువులు ఇలా ఉండడంతో చాలా మంది పిల్లలు చదువుకోవడం మానేస్తున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు విషయంలో ఆసక్తి చూపడం లేదు. తమ ఇద్దరు పిల్లల్లో ఒకరిని బడికి పంపిస్తున్నామని మరొకరిని పశువులు మేపడానికి పంపిస్తున్నామని తెలుపుతున్నారు. ఇంటింటికి వెళ్లి పిల్లలను బడికి పంపించాలని చెబుతున్నామని పొలం పనులు, పశువులు మేపడానికి ఎవరూలేరని తల్లిదండ్రులు చెబుతున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఎంత ప్రయత్నించినా ఫలితం ఉండటం లేదన్నారు. బట్టలు, పుస్తకాలు, మధ్యాహ్నభోజన వసతి కల్పిస్తున్నామన్నారు. కేవలం మధ్యాహ్నభోజనం ఏర్పాట్లు చేయడం మాత్రానా గిరిజన పిల్లలు బడికి రారు. ఉపాధ్యాయులచే పిల్లలకు, వారి తల్లిదండ్రులకు చదువు నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియచేయాలి. మన్యంలో చాలా గ్రామాల్లో నేటికీ సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరాఅవుతుంది. కొన్ని తండాలు,గ్రామాల్లో ఆసౌకర్యం కూడా లేదు.డాబాతో కూడిన ఇళ్లు వేళ్లమీద లెక్కించవచ్చు. నిజం చెప్పాలంటే పక్కా భవనాలు చాలాతక్కువ. ఇంటి పైకప్పు బెంగళూరుగూనతో కప్పేస్తారు. ఇంటి ప్రహరీ నిర్మాణం కట్టెలతోనే ఉంటుంది. ఇళ్ల వాకిళ్ల ముందు వంటావార్పు పూర్తి చేస్తారు. ప్రతి ఇంటిలోనూ ఇంకా ఇప్పసారా కాస్తున్నారు.చిన్నాపెద్ద తేడా లేకుండా ఇప్పసారా తాగుతామని చెబుతున్నారు. రాష్ట్రాల రాజధానుల సమీపానే ఉన్న గిరిజన తండావాసులకు కూడా సరైన వైద్య సౌకర్యం అంద డం లేదని తెలుస్తున్నది.నాటు పద్ధతులను ఉపయోగించి వారికి వారే వైద్యం చేసుకుంటున్నారు. నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందు బాటులోకి తీసుకురావాలి.గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రులు నిర్మించి వారికి వైద్యాన్ని అందుబాటులో ఉంచాలి.ఏదో ఆస్పత్రులు నిర్మించాం కదా అని చేతులు దులుపుకుంటే చాలదు. అలాగే ఆస్పత్రుల్లో డాక్టర్లు,మందులు సమయానికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. గిరిజన ప్రాంతాల్లో నివసించేవారికి సరైన మౌలిక వసతులు కల్పిస్తూ ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలి. 75ఏళ్ల ఆజాదిక అమృతోత్సవం జరుపు కుంటున్న తరుణంలో గిరిజన తండాలో నేటివరకు కూడా మౌలిక వసతులకు నోచుకోకపోవడం దిగ్భ్రాంతికరమైన విషయం. ●

## నేడే మహాశివరాత్రి
### పరమ పవిత్రం మహాశివరాత్రి పర్వదినం

మాడుగుల ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మహా శివరాత్రి – పర్వదినం వేదాలు ఇతిహాస పురాణాలలో ముఖ్యమైనవి. ఋగ్వేదం చాలా గొప్పది. అందులో ఉన్నటువంటి రుద్రం ఇంకా గొప్పది. పంచాక్షరీలోని శివ అనే రెండక్షరాలు మరీ గొప్పవి. శివ అంటే మంగళమని అర్థం, పరమ మంగళకరమైనది శివస్వరూపం. ఆ పరమ శివుని అనుగ్రహం పొందటానికి మనం జరుపుకునే ముఖ్యమైన పండుగ మహాశివరాత్రి. పురాణాలలో చెప్పినటువంటి ఈ మహాశివరాత్రిని ప్రతి సంవత్సరం మాఘమాసం కృష్ణపక్షంలో చతుర్థశినాడు జరుపుకుంటాం. అసలు ఈ శివరాత్రులు ఎన్ని శివరాత్రి వైదిక కాలం నాటి పండుగ. ఏడాదిలో వచ్చే శివరాత్రులు మొత్తం అయిదు. అవి నిత్య శివరాత్రి, పక్ష శివరాత్రి, మాసశివరాత్రి, మహాశివరాత్రి, యోగశివరాత్రి. వీటిలో పరమేశ్వరుడి పర్వదినం మహాశివరాత్రి. మార్గశిరమాసంలో బహుళ చతుర్థి, అర్ద్ర నక్షత్రం రోజున శివుడు లింగోద్భవం జరిగింది. శివునికి అతి ఇష్టమైన తిథి అది. అందుకే ఈరోజున శివుడ్ని లింగాత్మకంగా ఆరాధించిన వారెవరైనా సరై పురుషోత్తముడు అవుతాడని పురాణాల మాట. ఈ రోజున శివ ప్రతిష్ట చేసినా లేక శివకళ్యాణం చేసినా ఎంతో శ్రేష్టం. మహాశివరాత్రి రోజు తనను పూజిస్తే తన కుమారుడైన కుమారస్వామి కన్నా ఇష్టులవుతారని శివుడు చెప్పడాన్ని బట్టి ఈ విశిష్టత ఏంటో అర్థం చేసుకోవచ్చు. త్రయోదశినాడు ఒంటిపొద్దు ఉండి చతుర్థశినాడు ఉపవాసం ఉండాలి. అష్టమి సోమ వారంతో కూడి వచ్చే కృష్ణ చతుర్థశి నాటి మహాశివరాత్రి మరింత శ్రేష్టమైందంటారు. లింగోద్భవ కాలం ప్రకారం జన్మాష్టమి నుంచి 180 రోజులు లెక్కిస్తే శివ రాత్రి వస్తుంది. రూపరహితుడైన శివుడు, జ్యోతి రూపంలో లింగాకారంగా అవిర్భవించిన సమయం కనుక శివరాత్రిని లింగోద్భవకాలం అంటారు. ఈ పరమేశ్వరుడి 64 స్వరూపాలలో లింగోద్భవమూర్తి చాలా ముఖ్యమైనది. అర్థరాత్రి పన్నెండు గంటలకు లింగోద్భవ సమయమని పురాణాలలో చెప్పారు. ఋగ్వేదం ప్రకారం భక్తజనులు ఆరోజు నిద్ర పోకుండా మేల్కొని ఉపవాసముండి, మహాలింగ దర్శనం చేస్తారు. ఉపవాస దీక్ష స్త్రీలు, పురుషులు కూడా ఆచరించదగినదే. ప్రపంచమంతా శివ శక్తిమయమని తెలుసుకోవాలి, శివలింగానికి ప్రణవానికి సామ్య ముందంటారు. ఆ పంథాలో చూస్తే ఈ శివలింగం ఆరువిధాలు ఇలా ఒక్కొక్క విధానంలో ఆరేసి లింగాలు ద్వివిదా ద్వాదశలింగాలుగా చెప్పబడుతున్నప్పటికీ, శివాగమాలరీత్యా మాత్రం ఆచార గర్వాది లింగాలే సరియైనవి కనుక ఈ ఆరులింగాలనే అనుదినం ఆరాధించాలి. పరమశివుడు శివరాత్రి పర్వదినమున ఎన్నో విధాలుగా ఆలంకరింపబడతాడు. ఆ స్వరూపాలలో విభూతిధారణ ఒకటి. విభూతి అంటే ఐశ్వర్యం. అది అగ్నిలో కాలిన శుద్ధమైన వస్తువు. ఈశ్వరుడు ఒంటి నిండా విభూతి అద్దుకుంటాడు. రెండవది రుద్రాక్ష. రుద్రాక్ష అంటే శివుని మూడవ కన్ను, అందరు దేవతలలో ఫాలభాగంలో కన్ను గలవాడు ఆయన ఒక్కడే. మూడవది పంచాక్షరి జపం. పంచాక్షరీ మంత్రోపదేశం లేనివారు శివనామాం జపిస్తే చాలు. నాలుగవది మారేడు దళాలతో శివున్ని పూజించడం. శివునికి మూడు దళాలుంటాయి అయిదవది అంతరంగంలో శివ స్వరూపాన్ని ఎల్లవేళలా స్మరిస్తూ ఉండాలి. శివరాత్రి రోజున సాయంకాల సమయాన్ని ప్రదోషం అంటారు, త్రయోదశి వాటి సంధ్యాకాలం మహా ప్రదోషం. ప్రదోష సమయంలో శివస్మరణ, శివదర్శనం విధిగా చెయ్యాలి. వేదాలన్నింటికీ తాత్పర్యం ఓంకారం. ఆ ఓంకార స్వరూపమే పరమేశ్వరుడు. శివ శబ్దాన్ని దీర్ఘంతీస్తే శివా ఆవుతుంది. అది అమ్మవారి పేరు ఈ స్వరూప ధ్యేయమే జగత్తుకు తల్లిదండ్రులు. పార్వతీపరమేశ్వరులు, సూర్యుడు, అగ్ని ఈ మూడింటిలోను శివుడుంటాడు. పరమ శాంతినిచ్చేది శివనామస్మరణమే. శివస్మరణకు అందరూ అర్హులే. పరమ శివునికి చాలా ప్రీతికరమైనటువంటి తిథి నక్షత్రాలలో ఏకాదశి. ఈ తిథి నెలలో రెండుసార్లు వస్తుంది. ఒకసారి పార్వతీదేవి పరమశివుని దగ్గర శివరాత్రి గురించి అడుగుతుంది. అప్పుడు శివుడు శివరాత్రి ఉత్సవం తనకెంతో ఇష్టమనీ, ఇంకేమి చేయకుండా ఆ రోజు ఒక్క ఉపవాసమున్నాసరే తానెంతో సంతోషిస్తానని చెబుతాడు. ఆయన చెప్పిన దాని ప్రకారం, ఆ రోజు పగలంతా నియమనిష్ఠతో ఉపవాసంతో గడిపి, రాత్రి నాలుగు జాముల్లోనూ శివలింగాన్ని మొదట పాలతో, తర్వాత పెరుగుతో, ఆ తర్వాత నేతితో , ఆ తర్వాత తేనెతో అభిషేకిస్తే శివునికి ప్రీతి కలుగుతుంది. మరునాడు బ్రహ్మవిధులకు భోజనం పెట్టి తాను భుజించి శివరాత్రి వ్రత సమాప్తి చేయాలి. దీనిని మించిన వ్రతం మరొకటి లేదంటాడు పరమశివుడు. మామూలుగానైతే ఏ మాసమైనా కృష్ణపక్ష చతుర్దశిని శివరాత్రిగా భావిస్తారు. కానీ, ఫాల్గుణ మాసపు చతుర్దశికి ప్రత్యేకమైన మహత్తు ఉంటుంది. అందుకే శివరాత్రిని ఆ రోజున బ్రహ్మాండంగా చేసుకుంటారు. మహాశివుడంటే అందరికి తెలుసు. కాని, రాత్రి అంటే ప్రత్యేకార్థము చాల మందికి తెలియదు. రా అన్నది దానార్థక ధాతు నుండి రాత్రి అయిందంటారు. సుఖాన్ని ప్రదానం చేసే దాన్నే రాత్రి అంటారు. ఋగ్వేద రాత్రి సూక్తం తాలూకు యూప మంత్రంలో రాత్రిని ప్రశంసిస్తూ ఇలా చెప్పబడింది. హే రాత్రే ! నిజంగానే రాత్రి ఆనందదాయిని అన్నింటికి ఆశ్రయం ఇవ్వగలది. అందుకే రాత్రిని ప్రశంసించటం జరిగింది. మహాశివరాత్రి వ్రతాన్ని రాత్రిపూటే జరుపుకుంటారు. అందువల్ల కృష్ణపక్ష చతుర్దశి రోజు వచ్చిన రాత్రికి ఓ ప్రత్యేకత వుంది. కోచతుర్దశి రోజు ఎవరైతే శివపూజను చేస్తారో, ఆ రాత్రి జాగరణ వహిస్తారో వారికి మళ్ళీ తల్లి పాలు తాగే అవసరం రాదు. అంటే ఆ భక్తుడు జీవన్ముక్తుడు అవుతాడని స్కందపురాణంలో స్పష్టంగా చెప్పబడింది. అంతటి మహిమాన్వితమైనది శివపూజ. అందుకేనేమో గరుడ, స్కంద, పద్మ అగ్ని మొదలైన పురాణాల్లో దీనిని ప్రశంసించడం జరిగింది. వర్ణనలలో కొంత తేడా వుండొచ్చు. ప్రముఖ విషయం ఒకటే. ఏ వ్యక్తి అయితే ఆ రోజు ఉపవాసం చేసి, బిల్వ పత్రాలతో శివపూజ చేస్తారో, రాత్రి జాగరణ చేస్తారో వారిని శివుడు నరకాన్నుండి రక్షిస్తాడు. ఆనందాన్ని మోక్షాన్ని ప్రసాదిస్తాడు. వ్రతం చేసే వ్యక్తి శివమయంలో లీనమైపోతాడు. దానము, తపము, యజ్ఞము, తీర్థయాత్రలు, వ్రతాలు లాంటివెన్ని కలిపినా మహాశివరాత్రికి సరితూగలేవు. మహాశివరాత్రి రోజు ఉపవాసము, జాగరణ శివపూజ ప్రధానమైంది. అసలు వీటికి తాత్విక అర్థాలెన్నో ఉన్నాయి. అసలు వ్రతం గురించి భిన్న భిన్న గ్రంథాల్లో భిన్నార్థలు గోచరిస్తున్నాయి. వైదిక సాహిత్యంలో దీని అర్థం వేద బోధితమని, ఇష్ట ప్రాపకర్మ అని వుంది. దార్శనిక గ్రంథాల్లో లి'అభ్యుదయ మని, నిః శ్రేయస్సు కర్మ అని, అమరకోశంలో వ్రతమంటే నియమమని వుంటే పురాణాల్లో మాత్రం ధర్మానికి పర్యాయవాచిగా ఉపయోగించబడింది. అన్నింటిని కలుపుకుంటే వేదబోధిత అగ్నిహోత్రాది కర్మ, శాస్త్ర విహిత నియమాది, సాధారణ లేక అసాధారణ ధర్మమే వ్రతమని చెప్పవచ్చు. సులభంగా చెప్పుకోవాలంటే కర్మ ద్వారా ఇష్ట దేవుడి సామీప్యాన్ని పొందటమే అని అనవచ్చు. మహాశివరాత్రి వ్రతం రోజు ఉపవాసానికి చాలా ప్రాముఖ్యత నిచ్చారు. అలా అని తిథితత్వంలో చెప్పబడింది. ఈ గ్రంథంలో భగవాన్ శంకరుడు ఇలా అన్నట్లు వుంది. మీరు స్నానం చేసినా, మంచి వస్త్రాలు ధరించినా, ధూపాలు వెలిగించినా, పూజ చేసినా, పుష్పాలంకరణ చేసినా వీటన్నిటికంటే కూడా ఎవరైతే ఉపవాసం చేయగలరో వారంటేనే నాకిష్టంలి అంటాడు శివుడు. ఉపవాసం అంటే ఏమిటి? దగ్గర వసించటం, నివశించటం, ఉండటాన్ని ఉపవాసమంటారు. వ్రతం చేసేవారి ఇష్టదైవం దగ్గర ఉండటమే ఉపవాసం. మహాశివరాత్రి వ్రతంలో జాగరణ అవసరము. వ్రతానికి యోగ్యమైన కాలము రాత్రి. ఎందుకంటే రాత్రిపూట భూత, శక్తులు, శివుడు తిరిగే సమయమన్నమాట. చతుర్దశి రాత్రి ఆయనను పూజించాలి. భగవాన్ శ్రీకృష్ణుడు గీతలో ఇలా స్పష్టంగా చెప్పాడు. లి'సమస్త ప్రాణుల నిగ్రహ పురుషుడు రాత్రి కాలంలో మేల్కొని తిరుగుతుంటాడు. అతనిలోని ప్రాణులన్నీ జాగృతంగా ఉంటాయి. అంటే భోగ, సంగ్రహంలో మునిగి ఉంటారు. తత్వాన్ని అర్థం చేసుకోగల మునులు దృష్టిలో రాత్రి అది. విషయాసక్తుడు నిద్రలో వుంటే అందులో నిగ్రహస్తుడు ప్రబుద్ధంగా ఉన్నాడు. అందువల్ల శివరాత్రి రోజు జాగరణ ముఖ్యమన్నమాట. శివునితో ఏకీకరణమవటమే నిజమైన శివపూజ. ఇంద్రియాభిరుచుల్ని నిరోధించి పూజించటమే శివవ్రతము. శివరాత్రి ఎలా చేసుకోవాలంటే గరుడ పురాణంలో ఇలా వుంది త్రయోదశి రోజునే శివ సన్మానము గ్రహించి, వ్రతులు కొన్ని ప్రతిబంధకాల్ని గమనించాలి. అంటే కొన్ని నియమాల్ని మనసులో నిర్ధారించుకుని పాటించాలి. మీ ప్రకటన ఇలా ఉండాలి. హే మహాదేవా! నేను చతుర్దశి రోజు జాగరణ చేస్తాను. నా భక్తి సామర్థ్యాన్ని బట్టి దాన, తప, హెూమాన్ని చేయగలను. నేను ఆ రోజు నిరాహారిగా ఉంటాను. రెండవరోజు మాత్రమే తింటాను. ఆనంద, మోక్షాలను అనుగ్రహించు శివా! వ్రతం చేశాక గురువు దగ్గరికి వెళ్ళాలి. పంచామృతంతో పాటు పంచగవ్యాలును (అంటే అయిదు విధములైన గో సంబంధిత వస్తువులు, ఆవు పేడ, ఆవు పంచకం, ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవునెయ్యి) శివలింగాన్ని అభిషేకం చేయించాలి. అభిషేకం చేస్తున్న సమయంలో ఓం నమః శివాయ అనుకుంటూ జపించాలి. చందన లేపనంతో ప్రారంభించి అన్ని ఉపాచారాలతో పాటూ శివపూజ చేయాలి. అగ్నిలో నువ్వులు, బియ్యము, నెయ్యితో కలిపిన అన్నము వేయాలి. ఈ హెూమం తర్వాత పుర్ణాహుతి నిర్వహించాలి. అందమైన శివకథలు వినవచ్చు. వ్రతలు మరోకసారి రథరాత్రి మూడవ, నాల్గవ ఝాములో ఆహుతులను సమర్పించాలి. సూర్యోదయం అయ్యేంతవరకూ మౌన పాఠం చేయదలచినవారు ఓం నమః శివాయ అంటూ భగవాన్ శివుని స్మరిస్తూ ఉండాలి. ఆయనను భక్తులు కోరుకునేది ఏమిటంటే పరమాత్మా! మీ అనుగ్రహంతో నేను నిర్విఘ్న పూజ కొనసాగించి పూర్తి చేసాను. హే లోకేశ్వరా! శివ.. భవా! నన్ను క్షమించు. ఈ రోజు నేను అర్జించిన పుణ్యమంతా, మీకు అర్పితం గావించినదంతా మీ కృపతోనే పూర్తి చేశాను. హే కృపానిధీ! మా పట్ల ప్రసన్నులు కండి! మీ నివాసానికి వెళ్ళండి. మీ దర్శనమాత్రము చేతనే మేము పవిత్రులం అయ్యాము అటు తర్వాత శివ భక్తులకు భోజనము. వస్త్ర, ఛత్రములు ఇవ్వాలి. నిజానికి లింగోద్భవమైన అర్థరాత్రి సమయం ప్రతిరోజూ వస్తుంది కనుక ప్రతిరోజూ శివరాత్రే. ప్రతిక్షణం శివస్మరణయోగ్యమే. అయితే కృష్ణపక్ష చతుర్దశి శివునికి ఇష్టమైన రోజు కనుక ప్రతినెలా వచ్చే ఆ రోజును మాసశివరాత్రి అన్నారు. అందులోనూ మాఘ బహుళ చతుర్దశి ఆయనకు మరీ మరీ ప్రీతి కనుక ఆ రోజున మహా శివరాత్రి జరుపు కుంటున్నాం. ఆ రోజు ఉదయం స్నానాదికాలం తర్వాత వీలైన శివాలయాన్ని దర్శించి, అవకాశం లేకపోతే, ఇంటివద్దే ఉమామహేశ్వరులను శివప్రీతికరమైన పువ్వులతో, బిల్వదళాలతో అర్చించాలనీ, శక్తికొలదీ పాలు , గంగోదకం, పంచామృతాదులతో లింగాభిషేకం చేయాలనీ, ఉపవాస, జాగరణ శివస్మరణలతో రోజంతా గడిపి మరునాడు ఉత్తమ విప్రులకు, శివభక్తులకు భోజనం పెట్టాలని వ్రత విధానన్ని బోధించారు. శివరాత్రికి లింగోద్భవకాలమని కూడా పేరు. ఆ రోజు అర్థరాత్రి జ్యోతిర్మయమైన ఒక మహాలింగంగా శివుడు ఆవిర్భవించాడు. పరమేశ్వరుడు లోకానికి తన స్వరూప దర్శనం చేయించి జగత్తంతా దేదీప్యమానం చేసిన ఆ సమయంలో మనం నిద్రపోవడంలో అర్థం లేదు. అందుకే శివరాత్రి జాగరణకు అంత ప్రాధాన్యం. ఆ రోజు అభిషేకాదులతో శివుని పూజించి ఉపవాసముండి రోజంతా శివనామ స్మరణంతో గడపడంలోని ఉద్దేశం మన తనువునూ, మనసునూ కూడా శివార్పితం, శివాంకితం చేయదానికే. శివమంటే జ్ఞానమే. జన్మ పరంపర శృంఖాలాలను తెంచి నిత్యానంద ప్రదమైన మోక్షాన్ని అందించే శక్తి ఆ జ్ఞానానికే ఉంది. శివరాత్రినాడు పధ్నాలుగు లోకాలలోని పుణ్యతీర్థాలు 'బిల్వ' మూలంలో ఉంటాయనీ, శివరాత్రినాడు ఉపవసించి ఒక్క బిల్వమైన శివార్పణ చేసి తరించమని శాస్త్రం చెబుతోంది. కనీసం జన్మకొక్క శివరాత్రి అయినా చేయమని పెద్దలు చెబుతుంటారు. సమస్త ప్రాణికోటిలో సూక్ష్మజ్యోతిరూపంలో ఉండే శివుడు భూమిపై పార్థివలింగంగా ఆర్చింపబడుతుంటాడు. శివరాత్రినాడు ఫలం, ఒక తోటకూర కట్ట అయినాసరే శివార్పణం అని దానం చేయడం ముక్తిదాయకం. కలిగినవారు వారి వారి శక్తి అనుసారం బంగారం , వెండి కుందులలో ఆవునేతి దీపం వెలిగించి ఓ పండితునికి సమర్పిస్తే అజ్ఞానంధకారం నశిస్తుందని పెద్దలవాక్కు. శివరాత్రినాడు ఉపవసించి త్రికరణ శుద్ధిగా శివుని ఆరాధిస్తే , ఒక సంవత్సర కాలం నిత్యం శివార్చన చేసిన ఫలం కలుగుతుందని సాక్షాత్తు శంకరుడు బ్రహ్మదేవునికి చెప్పినట్లు పెద్దలవాక్కు. ప్రదక్షణ విధులు శివాలయములో ప్రవేశించిన తర్వాత నందికి ఏ ప్రక్కనుంచి లోపలకు వెళ్తారో ఆ ప్రక్కనుంచి మాత్రమే , వెనక్కి రావాలి. శివలింగం, నందీశ్వరుల మధ్య నుంచి రాకూడదు. ఇలావచ్చినా పుణ్యం రాదు సరి కదా పూర్వ జన్మలోని పుణ్యం కూడా పోతుంది.

## ఇరాన్ విదేశాంగమంత్రి భారత పర్యటన రద్దు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** భారత్‌లో జరిగే రైసినా డైలాగ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు రానున్న ఇరాన్ విదేశాంగమంత్రి హోస్సేన్ ఆమిర్ అబ్దులాహియన్ తన భారత పర్యటనను రద్దుచేసుకున్నట్లు ఇరాన్‌ప్రభుత్వం ప్రకటించింది. రైసినా డైలాగ్ కార్యక్రమానికి సం బంధించి నిర్వాహక సంస్థ అబ్జర్వర్ రీసెర్చి ఫౌండేషన్ విదేశాంగశాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ వేదిక ప్రమోషన్ కోసం రూపొందించిన విడియోలో ఇరాన్ మహిళలు ఆదేశ అద్యక్షుడు చిత్రపటం ముందు నిలుచుని కేశాలను కత్తిరించుకుంటున్న విడియోను కూడా పొందుపరచడంపై ఇరాన్ తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. ప్రమోషనల్ విడియో పైనే ఇరాన్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తంచేసింది. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీమ్ రైసీ చిత్రం ముందు ఇరాన్ మహిళలు తమ కేశాలను కత్తిరించుకుంటున్న విడియోను ప్రదర్శించడం ఇరాన్ ప్రతిష్టను దిగజార్చడమేనని ప్రక టించింది. నెలరోజులక్రితమే ఈ విడియోను విడు దల చేసారు. ఈ నిరసనలను విడియోలో పొందుపరిచినవైనంపై ఇరాన్ విదేశాంగశాఖ తన నిరసనను భారత్‌కు తెలియజేసింది. అంతేకాకుండా నిర్వాహకులు ఈ విడియోను వెంటనే తొలగించాలని పదేపదే డిమాండ్‌చేసారని అంచనా. అయితే ఇరాన్‌లో మహిళలపట్ల అనుసరిస్తున్న ప్రభుత్వ వైఖ రిపై ఐక్యరాజ్యసమితిలోని మానవహక్కుల కమిటీ నిజనిర్ధారణ కమిటీ వేసేందుకు ప్రతి పాదించిన తీర్మానంపై ఓటు వేసేందుకు భారత్ వెనక్కి తగ్గింది.

## 16 గంటల ప్రయాణం తర్వాత టేకాఫ్ అయిన చోటే ల్యాండ్ అయిన విమానం!

**వెల్లింగ్టన్, ఫిబ్రవరి 17:** న్యూజిలాండ్, అమెరికా విమాన ప్రయాణికులకు వింత అనుభవం ఎదురైంది. అక్లాండ్ నుంచి న్యూయార్క్‌కు బయల్దేరిన విమానం ఒకటి సుదీర్ఘ ప్రయాణం తరువాత మళ్లీ బయల్దేరిన చోటుకే వచ్చింది. దిగాల్సి న విమానాశ్రయంలో చిన్నపాటి ప్రమాదం చోటు చేసుకోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఎయిర్ న్యూజిలాండ్‌కు చెందిన విమానం అక్లాండ్ నుంచి బయల్దేరింది. దాదాపు 8 గంటల పాటు ప్రయాణించిన అనంతరం మళ్లీ తిరుగు ప్రయాణమైంది. విమానం దిగాల్సి న న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్ కెనడీ విమానాశ్రయంలో విద్యుదాఘాతం జరగడంతో ల్యాండ్ అవడానికి అనుమతి లభించలేదు. దీంతో తిరుగు ప్రయాణమై, విమానం బయలుదేరిన అక్లాండ్ విమానాశ్రయంలోనే ప్రయాణికులను దించింది. పాసింజర్స్‌కు ఈ విషయాన్ని ముందుగానే విమాన సిబ్బంది తెలియజేశారు. ఈ ఒక్క విమానమే కాదు సియోల్, రోమ్, మిలాన్ నుంచి కొన్ని విమానాలు సైతం తిరుగు ప్రయాణమయ్యాయి. మరికొన్ని విమానాలు అమెరికాలోని ఇతర విమానాశ్రయాల్లో ల్యాండ్ అయ్యాయి. న్యూజిలాండ్ విమాన ఘటనపై కొందరు ప్రయాణికులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదు అని ఓ ప్రయాణికురాలు పేర్కొన్నారు. ఏముంది రోజంతా విమానంలో ప్రయాణించి ఇంటికొచ్చేశానంటూ మరో వ్యక్తి తన అనుభవాన్ని పంచుకున్నారు. గత నెల దుబాయ్, న్యూజిలాండ్ విమానంలోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దాదాపు 13 గంటలు ప్రయాణించిన విమానం మళ్లీ బయల్దేరిన చోటుకే వచ్చింది.

## ఢిల్లీ మేయర్ ఎన్నిక సుప్రీంలో ఆప్‌కు భారీ విజయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఎన్నికల్లో గెలిచి కూడా మేయర్ ఎన్నికకు ఆటంకాలు ఎదుర్కొంటున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ విజయం దక్కింది. నామినేటెడ్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనడానికి వీల్లేదని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నామినేట్ చేసిన పది మంది కౌన్సిలర్లను మేయర్ కోసం జరిగే ఓటింగ్‌కు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ అనుమ తించారు. ఈ తరుణంలో వాళ్లంతా బిజెపికె ఓటేస్తారని, సత్యశర్మ బిజెపి గనుక సొంత పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తు న్నారని ఆప్ మొదటి నుంచి వాదిస్తోంది. పైగా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌యాక్ట్ 1957 ప్రకారం నామినేటెడ్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనేందుకు అర్హతలేదని గుర్తు చేసింది. ఈ తరుణంలో మూడుసార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడగా ఆప్ సుప్రీంను ఆశ్ర యించింది. ఆప్ వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు నామినేటెడ్ సభ్యులకు ఓటింగ్‌లో పాల్గొనే అర్హత లేదని స్పష్టం చేసింది. అంతేకాదు 24 గంటల్లో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికపై నోటిఫికేషన్ ఇవ్వాలని ఎన్నిక నిర్వహణ తేదీని కూడా స్పష్టంగా ప్రకటించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో ఢిల్లీ మేయర్ ఎన్నికపై ప్రతిష్టంభన తొలిగిపోయే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు సుప్రీం తీర్పుపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా జనవరి 6, జనవరి 24 తేదీల్లో, ఫిబ్రవరి 6 తేదీల్లో సభ్యుల ఆందోళన వల్ల నెలకొన్న గందరగోళం నేపథ్యంలో మూడుసార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడింది.

ఢిల్లీ చరిత్రలోనే మేయర్ ఎన్నికల ఆలస్యం కావడం ఇదే తొలిసారి. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఫలితాలు వెలువడిన నెలలోపే అదీ తొలి సెషన్‌లోనే జరిగిపోవాలి. అది జరుగుతూ వస్తోంది కూడా. కానీ, ఈ సారి ఆ ఆనవాయితీకి బ్రేక్ పడినట్లయింది.

# బడ్జెట్ సమావేశాల్లో చెవిలో పువ్వులు
## చూడడానికి బాగుందని చెప్పిన సిఎం



**బెంగళూరు, ఫిబ్రవరి 17:** కర్ణా టకలో అధి కారంలో ఉన్న ముఖ్య మంత్రి బసవ రాజ్ బొమ్మయ్ 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను శుక్రవారం విధాన సౌధాలో ప్రవేశపెట్టారు. ఉదయం బెంగళూరులో ఓ ఆలయానికి వెళ్లిన బసవరాజ్ బొమ్మయ్ ప్రత్యేక పూజలు చేసి బడ్జెట్ పత్రాలు ఉన్న సూట్‌కేసు తీసుకుని నేరుగా విధాన సౌధకు వెళ్లారు. విధాన సౌధలో సిఎం బసవరాజ్ బొమ్మయ్ బడ్జెట్ ప్రవేశపెట్టడానికి సిద్ధం అయిన సమయంలో ఆ రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సిఎం సిద్ధరామయ్య చెవిలో ఆరంజ్ కలర్ పువ్వు పెట్టుకున్నారు. వెంటనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెవిలో పూలు పెట్టుకున్నారు. ఈ సందర్భంలో సిద్ధరామయ్యను చూసిన కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మయ్ చేసిన వ్యాఖ్యలతో ఓ పక్క నవ్వులు, మరో పక్క నిరసనలతో అసెంబ్లీ సమావేశంలో గందరగోళం నెలకొంది. సిఎం బసవరాజ్ బొమ్మయ్ ఎంట్రీతో అంత వరకు ఏదో చదువుకుంటూ కూర్చున్న సిద్ధరామయ్య వెంటనే పక్కన ఉన్న ఆరంజ్ కలర్ పువ్వు తీసుకుని చెవిలో పెట్టుకున్నారు. సిద్ధరామయ్యను షాలో అయిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ వారి చెవిలో పూలు పెట్టుకుని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ సమావేశాలపై నిరసన వ్యక్తం చేసింది. సిద్ధరామయ్య తీరుతో సిఎం బసవరాజ్ బొమ్మయ్ నవ్వుకున్నారు. ఇంతకాలం కాంగ్రెస్ నాయకులు ప్రజలకు చెవిలో పువ్వుపెట్టారు. అందుకే ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ నాయకులకు చెవిలో పువ్వు పెట్టారు, త్వరలో జరగబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు కన్నడిగులు కచ్చితంగా చెవిలో పువ్వు పెడుతారని, అందులో ఎలాంటి అనుమానం లేదని సిఎం బసవరాజ్ బొమ్మయ్ వ్యంగంగా అన్నారు.

కాంగ్రెస్ నాయకుల చెవిలో పూలు చూడముచ్చటగా ఉన్నాయని సిఎం బసవరాజ్ బొమ్మయ్ అన్నారు. సిఎం బసవరాజ్ బొమ్మయ్ వ్యాఖ్యలతో అంత వరకు సైలెంట్‌గా కూర్చున్న మాజీ సిఎం సిద్ధరామయ్య లేచి సిఎం మీద విరుచుకుపడ్డారు. మీరు 7 కోట్ల మంది కర్ణాటక ప్రజల చెవిలో పువ్వులు పెట్టారని, ఇంతకాలం ఇచ్చిన హామీలు ఇంత వరకు నెరవేర్చలేదని ఆరోపించారు. మీరు ప్రజల చెవిలో పువ్వుపెడితే మేము మా చెవిలో పువ్వులు పెట్టుకున్నామని సిద్ధరామయ్య అన్నారు. ఏమైనా కాంగ్రెస్ నాయకుల చెవిలో పువ్వులు భలే ఉన్నాయని బిజెపి ఎమ్మెల్యేలు కేకలు వెయ్యడంతో కొంతసేపు సభలో గందరగోళం నెలకొంది.

# గుజరాత్‌లో 111 అడుగుల ఎత్తైన శివుని విగ్రహాం
## నేడు ప్రారంభించనున్న సిఎం భూపేంద్ర పటేల్

**గాంధీనగర్, ఫిబ్రవరి 17:** గుజరాత్ రాష్ట్రంలోని వడోదరలోని ప్రసిద్ధ సుర్‌సాగర్ సరస్సు మధ్యలో 12 కోట్ల రూపాయల ఖరీదైన 17.5 కేజీల బంగారుపూతతో ఏర్పాటు చేసిన 111 అడుగుల ఎత్తైన శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. లోని మంజల్‌పూర్ ఎమ్మెల్యే యోగేష్ పటేల్ ఆధ్వర్యంలోని సత్యం శివం సుందరం సమితి అనే ట్రస్ట్ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. 1996లో ప్రారంభమైన ఈ విగ్రహ పనులు 2002లో పూర్తయ్యాయి. అయితే ఈ విగ్రహాన్ని అప్పుడు బంగారుపూతతో ఏర్పాటు చేయలేదు. రాగితో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం 2012లో ప్రజలకు అంకితం చేసిన 15 ఏళ్ల తరువాత ఈ విగ్రహానికి బంగారుపూత వేయాలని స్వర్ణసంకల్ప్ ఫౌండేషన్‌కి ఓ ఆలోచన వచ్చింది. అయితే ఇది అసాధ్యం అని అప్పుడు ఎమ్మెల్యే యోగేష్ పటేల్ అన్నారు. అయితే చివరికి దీనికి బంగారుపూతకి అంగీకరించారు. దీనికోసం ఈ ఫౌండేషన్‌కి ప్రజల నుంచి విరాళాలు కూడా వచ్చాయి. 17.5 కేజీల బంగారాన్ని విగ్రహానికి పూతకోసం వినియోగించిన విషయాన్ని ఎమ్మెల్యే పటేల్ తాజాగా బయటపెట్టారు. ఆ బంగారుపూతకి రూ.12కోట్లు ఖర్చు అయిందన్నారు. వడోదరలో ఏటా నిర్వహించే శివుడి ఊరేగింపు సుర్‌సాగర్ దగ్గర ముగుస్తుంది. అప్పుడు



విగ్రహం దగ్గర హారతి ఇవ్వబడుతుంది. బంగారు పూతతో ఏర్పాటు చేసిన 111 అడుగుల శివుని విగ్రహాన్ని మహాశివరాత్రి సందర్భంగా అధికారికంగా వడోదరకి అంకితం చేయనున్నారు సిఎం భూపేంద్ర పటేల్.

## నా కూతురి పేరు మరెవరికీ ఉండొద్దు: కిమ్ హుకుం

**ప్యాంగాంగ్, ఫిబ్రవరి 17:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ అంటే ప్రపంచ దేశాలే కాదు సొంత ప్రజలు కూడా భయపడుతారు. ఆయన నిర్ణయాలు అలా ఉంటాయి. తాజాగా కిమ్ ప్రభుత్వం విధించిన కొత్త ఆంక్షలు ఉత్తరకొరియాలో కొంతమంది అమ్మాయిలు, మహిళలకు ఇబ్బందికరంగా మారాయి. కిమ్ కూతురు 'జు ఏ' పేరు దేశంలో మరెవరికీ ఉండొద్దని, అలాంటి పేరు ఎవరికి ఉన్నా..వారు వెంటనే మార్చుకుని వేరే పేరు పెట్టుకోవాలని కిమ్ ప్రజలకు హుకుం జారీ చేశారు.' జు ఏ' అనే పేరుతో ఉన్న మహిళతో పాటు, అదే పేరు పెట్టుకున్న 12యేళ్ల చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం నోటీసులు పంపింది. వెంటనే పేర్లు మార్చుకోవాలని సూచించింది. జనన



ధ్రువీకరణ పత్రం కూడా మార్చుకోవాలని స్పష్టం చేసింది. దీంతో జు ఏ పేరు ఉన్న వారు మాకేంజీ బాధ..అనుకుంటున్నారు. గత్యంతరం లేక పేరు మార్చుకుంటున్నారు. కిమ్ కూతురు జు ఏ కొద్ది రోజులుగా తండ్రితో పాటు ముఖ్య కార్యక్రమాలకు హాజరవుతున్నారు. దీంతో కిమ్ తర్వాత ఉత్తరకొరియాను పాలించబోయేది ఆమే అని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఉత్తరకొరియాలో ప్రజలు పేర్లు మార్చుకోవాలని అధినేతలు హుకుం జారీచేయడం ఇది తొలిసారేం కాదు. కిమ్11-సంగ్ పాలనలో కూడా ప్రజలు ఆయన పేరును పెట్టుకోకూడదనే రూల్ ఉండేది. కిమ్ జోంగ్ ఉన్ అధికారం చేపట్టాక కూడా తన పేరుతో పాటు, తన భార్య పేరు సోల్-జు పేరు ఎవరికీ ఉండొద్దని నిబంధన తీసుకొచ్చారు. అప్పటికే ఆ పేరు ఉన్నవారు మార్చుకోవాలని తేల్చి చెప్పారు.

## మహారాష్ట్ర ఎమ్మెల్యేల అనర్హత కేసు ఉద్ధవ్ థాక్రే వర్గానికి సుప్రీంలో షాక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** నబం రెబియా తీర్పును పునఃపరిశీలన కోసం ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి పంపాలన్న శివసేన థాక్రే వర్గం విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. మహారాష్ట్ర రాజకీయ సంక్షోభం నిజానిజాల గురించి తెలుసుకోకుండా పునఃపరిశీలనకు పంపలేమని చెప్పింది. శివసేన థాక్రే, ఏక్‌నాథ్ షిండే వర్గం మధ్య విభేదాల గురించి ఫిబ్రవరి 21న విచారణ చేపడతామని శుక్రవారం పేర్కొంది. ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్‌కున్న అధికారాలపై అరుణాచల్ ప్రదేశ్‌లోని నబం రెబియా కేసులో 2016లో సుప్రీం తీర్పు చెప్పింది. ఈ తీర్పు ప్రకారం శాసనసభ స్పీకర్‌ను తొలగించిన నిర్ణయం సభలో పెండింగ్‌లో ఉన్న సమయంలో ఎమ్మెల్యేలపై అనర్హత వేలు వేసే అధికారం సభాపతికి ఉండదు.



దీని ఆధారంగా తమపై స్పీకర్ వేసిన అనర్హత వేటు చెల్లదని ఉద్ధవ్ థాక్రేపై తిరుగుబాటు చేసిన షిండే వర్గం ఎమ్మెల్యేలు వాదించారు. దీంతో న్యాయస్థానం వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. అయితే దీన్ని థాక్రే వర్గం సవాల్ చేసింది. రెబియా కేసులో తీర్పును పునఃసమీక్షించాలని, విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని కోరింది. కానీ సుప్రీంకోర్టు ఇందుకు నిరాకరించింది. కేసు యోగ్యతలు తెలుసుకోకుండా అలాంటి సూచన చేయలేమని స్పష్టం చేసింది.

## బాదంతో మధుమేహం ప్రమాద కారకాలు తగ్గే అవకాశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ప్రతిరోజూ బాదంపప్పును 12 వారాల పాటు తినడం వల్ల ఇన్సులిన్ ప్రతిరోధకత తగ్గడంతో పాటుగా పాన్‌క్రియోటిక్ పనితీరు మెరుగుపడటం బ్లడ్ గ్లూకోజ్ స్థాయి నియంత్రణలో సహాయపడుతుందని నూతన అధ్యయనం వెల్లడించింది బాదములు తిన్నవారిలో శరీర బరువు తగ్గడం బాడీ మాస్ ఇండెక్స్ తగ్గడం వంటివి చూడటంతో పాటుగా తమ కొలెస్ట్రాల్ స్థాయి లను తగ్గించడం, కనిపించింది. చెన్నైలోని డయాబెటీస్ రీసెర్చ్ ఫౌండేషన్ వద్ద చీఫ్ ఆఫ్‌డయాబిటిస్ రీసెర్చ్ అధ్యక్షులు విశ్వనాధన్ మోహన్ నేతృత్వంలో ఆర ఎం అంజన, రిచార్డ్ మ్యాట్స్ సహకారంతో పరిశోధకులు ముడి బాదములను ప్రతి రోజు 12వారాల పాటు తినడం వల్ల ఇన్సులిన్ రెసిస్టెన్స్ సెరమ్ లిపిడ్ మార్కర్లను అసియేషన్ ఊభకాయం, అధిక బరువు వారిపై పరిశోధించారు. స్టడీ పేపర్ తొలి రచయిత యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ వద్ద పీహెచ్‌డీ స్కాలర్ గాయిత్రి రాజగోపాల్ సైతం ఈ అధ్యయనంలో పాన్‌క్రియాటిక్ ఆరోగ్యం మెరుగుపగటం పట్ల ఆసక్తిని కనబరిచారు. బాదములు తింటున్న వ్యక్తులలో బీటా సెల్స వృద్ధి చెందడం పాన్ క్రియోస్‌లో ఉండే కణాలు వల్ల ఇన్సెలిన్ మెరుగుడుతుందన్నారు. గుండె ఆరోగ్యం సైతం మెరుగుపడుతుందని పరిశోధకులు గుర్తించారు.

## కలవరపెడుతున్న కొత్త కరోనా కేసులు ప్రపంచంలో 67.83 కోట్లకు పెరిగిన వైరస్‌బాధితులు

**జెనీవా, ఫిబ్రవరి 17:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ అక్కడక్కడా కనిపిస్తున్నాయి. కొత్తకేసులతోనే సర్వత్రా కలవరం వ్యక్తం అవుతోంది. ఇటీవలికాలంలో వెల్లువెత్తిన వేరియంట్లు, ఉపవేరియంట్లవల్లనే కొత్తకేసులు మళ్లీ పెరుగుతున్నట్లు సర్వేలు తెలుపు తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 67.83 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 67.88 లక్షలమంది చనిపోయారు. మరో 40,933 మంది పరిస్థితి ఆందో ళనగా ఉంది. రికవరీలు 65.09 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.56 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.12 లక్షలమంది చనిపోయారు. చమంరో 6450 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.27 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.41 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకి రాగా 16.06 లక్షలమంది చనిపోయారు.

## పెన్సిల్ ముల్లుతో శివుడు రూపం
### శివరాత్రికి సూక్ష్మకళాకారుడు ప్రతిభ

నక్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త





శివరాత్రి పర్వదినం సందర్భంగా ఇష్టదైవమైన శివుడు రూపాన్ని పెన్సిల్ ముల్లులో కనిపించే విధంగా మండలంలోని చినదొడ్డిగల్లుకు చెందిన సూక్ష్మ కళాకారులు గెట్టం వెంకటేష్ తయారు చేశారు. గిన్నీస్ వరల్డ్ రికార్డు దారుడైన వెంకటేష్ జాతీయ స్థాయిలో రాష్ట్రపతి ప్రశంసలు అందుకున్న ఈ సూక్ష్మ కళాకారులు ప్రతీ పండుగకు పెన్సిల్ ముల్లుతో అనేకమైన రూపాలను తయారు చేస్తూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తాడు. అటువంటి వెంకటేష్ కళారూపాలను మెచ్చిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిసుభాష్ ఈ మధ్య కాలంలో తన గ్రామానికి వచ్చి గెట్టం వెంకటేష్ గ్యాలరీని చూసి ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. అటువంటి వెంకటేష్ శివరాత్రికి నాలుగు గంటలు సమయం వెచ్చించి 14 ఎంఎం సెంటీమీటర్ల ఎత్తు, 8 ఎంఎం సెంటీమీటర్లు వెడల్పుతో చార్‌కోల్ పెన్సిల్‌తో ఈ శివుని రూపాన్ని తయారు చేసి ఆ రూపంపైన అందరి దృష్టి సారించేటట్లు వెంకటేష్ శభాష్ అనిపించాడు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంపై రైతులు పోరాటానికి సిద్ధం కావాలి

## ఎమ్మెల్సీ ఎస్కె సాబ్జి పిలుపు -ఎకరానికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.వి.వి కృష్ణయ్య డిమాండ్



ఎటపాక ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

తామర పురుగుతో పంట నష్టపోయిన మిరప రైతులకు నష్ట పరిహారం దక్కాలంటే రైతులు ఆందోళన బాట పట్టక తప్పదని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఎస్కె సాబ్జి అన్నారు. శుక్రవారం మండలంలోని నెల్లిపాక, నందిగామ గ్రామాల్లో నల్లి, తామర పురుగు ఆశించి నష్టపోయిన మిరప పంటలను పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఎస్కె సాబ్జి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కెవివి కృష్ణయ్యతో కలిసి పరిశీలించారు. రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎకరాకు రెండు లక్షల పెట్టుబడి అవుతుందని తామర పురుగు ఆశించడంతో పంట పూర్తిగా పోయి తీవ్రంగా నష్టపోయామని వారి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లిపాక లిఫ్ట్ ఇరిగేషన్‌లో 3 మోటార్‌లు కాలిపోవడంతో సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో తమసొంత ఖర్చుతో మోటార్లు మరమత్తులు చేయించుకున్నామని రైతులు తెలిపారు. ఎమ్మెల్సీ సాబ్జి మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ప్రభుత్వం మిరప రైతులకు జరిగిన నష్టం ఎందుకు కనిపించడం లేదని అని ప్రశ్నించారు. తామర పురుగు వల్ల మిరప రైతులు లక్షలు నష్టపోయారని అన్నారు. పోలవరం ముంపు సాకుతో ప్రభుత్వం పంట నష్ట పరిహారం ఇవ్వకుండా తప్పించుకోవాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రైతులంతా ఆందోళన కార్యక్రమం చేస్తే ప్రభుత్వం తప్పక దిగివస్తుందన్నారు. పార్టీలకతీతంగా యువ రైతులంతా ఆందోళనకు సిద్ధపడాలని ఆయన పిలుపునిచ్చారు. శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అంతా రైతుల పక్షాన పోరాడతామని తెలిపారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.

# వ్యర్థాలతో మరణాలు

భీమునిపట్నం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రేవిడి పంచాయితీ సరిహద్దు యాదాద్రి చెరువు కాను కొని ప్రధాన రహదారి రోడ్డు పక్కనే చికెన్ షాప్ వ్యర్థాలను ఆసుపత్రి వ్యర్థాలను ఇతర వ్యర్థాలను కుప్పలు కుప్పలుగా వేయుట వలన ఆ వ్యర్థాలను తినడానికి వచ్చే వీధి కుక్కలు రోడ్లపై తిరుగుతూ వాహన చోదకులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఉన్నాయి. ఈ విధంగా చేయుట వలన ఫిబ్రవరి 15న ఒక వ్యక్తి మరణించడం కూడా జరిగినది మరో ఇద్దరికి తీవ్ర గాయాలతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఉన్నారు. దయచేసి ఈ విషయాన్ని అధికారులు గుర్తించి అటువంటి వ్యర్థాలను రోడ్లపై వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకొని మానవ ప్రాణాలతో పాటు స్వచ్ఛ భారత్ పాటించాలని ప్రభుత్వ అధికారులను పలువురు కోరుకుంటూ వేడుకుంటున్నారు.

# మహాశివరాత్రికి గుడిలోవ రంగనాథ స్వామి ఆలయం ముస్తాబు



ఆనందపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా ఆనందపురం మండలం గుడిలోవలో శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ కోరాడ గిరిరాజు తెలిపారు. ఈ సంవత్సరం శివరాత్రి ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ప్రత్యేకమైన శివరాత్రిగా భక్తులందరూ శివలింగాలకు స్వయంగా పూజాభిషేకాలు నిర్వహించుకునే విధంగా ఏర్పాటు చేశామని భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. శ్రీ రంగనాథ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ కోరాడ గిరిబాబుతో పాటు డైరెక్టర్ చందల అప్పలరాజు, ధనియాల చంద్రలక్ష్మి, పిల్లా శ్రీను, కోరాడ రోహిణి, బోని అప్పలకొండ, ఈతలపాక అప్పయ్యమ్మ, భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

# డా.కోరెడ్ల రమాప్రభకి మొదటి ప్రాధాన్యతనిచ్చి గెలిపించాలి

భీమునిపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న డా.కోరెడ్ల రమాప్రభకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సిపిఎం భీమిలి మండల కార్యదర్శి రవ్వ నర్సింగరావు, సిఐటియూ నేత వాళ్ల నాగ రాజు, ఆ పార్టీ నాయకులు బీచ్ రోడ్‌లోని చేపలుప్పాడ, మంగమారిపేట, కాపులుప్పాడ, తిమ్మాపురం, కె.నగర పాలెం, నేర్లవలస గ్రామాల్లో శుక్రవారం ప్రచారం చేశారు.

# తిరుపతిలో లోయర్ సీలేరు క్రీడాకారులదే హవా



మోతుగూడెం, ఫిబ్రవరి17 ప్రభాతవార్త

ఎపిజెన్కో తిరుపతి ఆపరేషన్ సర్కిల్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా తిరుపతిలో మహిళలకు క్రీడలు, కల్చరల్ ప్రోగ్రామ్‌లు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న లోయర్ సీలేరు జట్టు అన్ని విభాగాలలో ఉత్తమ ప్రదర్శన కనబర్చినది. మహిళల బ్యాడ్మింటన్‌లో పూర్ణిమ ఓపెన్ సింగిల్స్‌లో ప్రథమ స్థానం, అలాగే ఓపెన్ డబుల్స్‌లో సునీతతో కలిసి ప్రథమ స్థానం గెలుచుకుంది. అలాగే అథ్లెటిక్స్‌లో రన్నింగ్, లాంగ్ జంప్‌లో పూర్ణిమ ఉత్తమ ప్రదర్శన కనబర్చి ప్రథమ స్థానంలో విజేతగా నిలిచింది. కల్చరల్ ప్రోగ్రామ్‌లో ఏడు సర్కిల్స్ నుండి పోటీ పడగా అందులో లోయర్ సీలేరు వారు ప్రదర్శించిన బదవనది నాటిక ప్రథమ స్థానంలో విజేతగా నిలిచింది. ఈ నాటికలో ఉత్తమ నటుడిగా ఎం.లక్ష్మినారాయణ (డి.ఇ.) ఉత్తమ నటిగా జ్యోతి అవార్డులు అందుకున్నారు. అలాగే పాటల పోటీలో లోయర్ సీలేరుకు చెందిన ఎం.లక్ష్మణరావు తృతీయ స్థానంలో గెలిపొందారు. ఓవరాల్ ఛాంపియన్ షిప్‌లో లోయర్ సీలేరు జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలుగా గెలుపొందిన క్రీడాకారులకు లోయర్ సీలేరు స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ చీఫ్ ఇంజనీర్ బీహార్, ప్రెసిడెంట్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్ సివిల్ ఇఇ బాబూరావు, జనరల్ సెక్రెటరీ భీమవరపు బాలకృష్ణ, సెక్రెటరీ సతీష్ రాఘవన్, జెన్కో ఉద్యోగులు తదితరులు వారికి అభినందనలు తెలియజేశారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

## శివరాత్రికి వచ్చే భక్తులకు సౌకర్యాలను, భద్రతను కల్పించాలని ఆదేశాలు

కూనవరం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన కూనవరం మండలం కుమారస్వామి గుట్టపై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి భక్తులకు కావలసిన సౌకర్యాలను కల్పించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఆలయ కమిటీ చైర్మన్ విలకమ్ హరినాథ్ బాబు ఎస్పీకి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర గోదావరి ఒడ్డున ఉన్న ఈ ఆలయ పరిసరాలను పరిశీలించడం జరిగింది. నదికి అవలి ఒడ్డున ఉన్న కుకునూరు మండలం నుండి పడవ దాటి వచ్చే భక్తులకు రక్షణ చర్యలు కల్పించాలని స్థానిక ఎస్సైని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ సమస్య, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి దూరంగా వాహనాల పార్కింగ్ ఉంచాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీష్ కుమార్ వెంట డిఎస్పీ కృష్ణ కాంత్, ఎస్సై మహేశ్వరరెడ్డి, సీఐ గజేంద్ర కుమార్, ఎస్సై వెంకటేష్, తహశీల్దార్ అనసూయ, ఎంపీడీవో ఫణీంద్ర కుమార్, ఈవోఆర్డి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు ఫిబ్రవరి17 ప్రభాతవార్త

గిరిజన రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. వ్యవసాయం ఆధారపడ్డ గిరిజన రైతులకు ఆదాయాన్ని కల్పించాలని సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో వ్యవసాయ అనుబంధశాఖల అధికారులతో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రయోజనాలే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో రైతులకు పొలంబడి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతుల పసుపు, మిరియాలు సేకరణ చేస్తున్నారని దళారులకు విక్రయించకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ క్రాప్, ఈ-క్రాప్ బుకింగ్ లక్ష్యాలను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 20 తేదీలోగా కస్టమ్ హైరింగ్ సెంటర్ గ్రూపుల ఏర్పాటు పూర్తి చేయాలని ఆదేశించారు. 28వతేదీలోగా యంత్ర పరికరాల ఖరీదులో యాజమాన్యం డిపాజిట్ సొమ్ము పూర్తి చేసి బ్యాంకు రుణాలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. మిరియాలను కేజీ రూ.400 లకు పైబడి విక్రయించాలని చెప్పారు. కాఫీ కల్లాలు మంజూరుకు రైతుల కాఫీ బోర్డుకు దరఖాస్తులు సమర్పిస్తే సుమారు వెయ్యి కాఫీ కల్లాలను మంజూరు చేస్తారన్నారు. ఆనెమ్మా ప్లాంటేషన్లు వేయడానికి మార్చి నెలలోనే ప్రతి పాదనలు సమర్పించాలని స్పష్టం చేశారు. వ్యవసాయ, ఉద్యానవన అధికారులు, వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన సహాయకులు విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖల క్షేత్ర స్థాయి సిబ్బంది సామర్ధ్యాలు పెరిగేలా సమావేశాలు నిర్వహించి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు సరస్వతి మాట్లాడుతూ రైతుల ఆసక్తి మేరకు కాఫీ నీడ తోటల మొక్కలు పంపిణీ చేయాలని సూచించారు. అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, ఏడిఏలు శ్రీధర్, కె.ఆల్ఫ్రెడ్, పాత్రుడు, ఎస్ఎల్‌బి విష్ణు, 11 మండలాల, వ్యవసాయాధికారులు, ఉద్యాన వన అధికారులు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కన్వాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరం

## ఇరడాపల్లిలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రారంభోత్సవంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, ఫిబ్రవరి17,ప్రభాతవార్త

ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక చింతన అవసరమని దాని ద్వారా మానసిక ప్రశాంతత చేకూరతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలం ఇరడాపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి స్వామివారి కార్యంలో భాగస్వామ్యం చేసినందుకు గాను సర్పంచ్, ఉత్సవ కమిటీకి ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. మహాశివరాత్రి పర్వదినాన్ని ఆ పార్వతీ పరమేశ్వరులు ఆశీస్సులు తెలుగు ప్రజలు అందరిపైనా ఉండాలని కోరుకుంటున్నట్లుగా ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకోవడం వలన మానసిక ప్రశాంతత ఏర్పడి ఆ ప్రభావం కుటుంబం మీద, అది సమాజం మీద చూపుతోందని ప్రశాంతమైన సమాజ నిర్మాణానికి ఇది దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గల్లేలి అశ్విజ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ లింగ మూర్తి, ఎంపిటిసి ముదిలి సుబ్బమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మత్స్య గుండంలో ప్రత్యేక పూజలు

అనంతరం అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, హుకుంపేట మండలం మఠంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగుండంలో మత్స్యలింగం స్వామి వారిని దర్శించుకున్నారు. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పురస్కరించుకొని ఏర్పాట్లపై ఆరా తీశారు.

# పిఎంఎఎజివై పథకం అమలుకు గ్రామాభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయండి

## గ్రామాలలో అవసరాలు గుర్తించి ప్రణాళికలో పొందుపరచండి -పిఎంఎఎజివై క్రింద గ్రామానికి రూ.20.38లక్షలు : జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త



ప్రధానమంత్రి ఆది ఆదర్శ్ గ్రామ యోజన పథకం అమలుకు పక్కాగా గ్రామాభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలని, అందులో ఎంపిక చేసిన గ్రామాలలో గుర్తించిన అవసరాలు పొందుపరచాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పథకం ఐనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక సిద్ధం చేయాలని, ఈ పథకం క్రింద ఎంపిక చేసిన గ్రామాలలో ఒక్కొక్క గ్రామానికి రూ.20.38 లక్షల మంజూరు జరుగుతుందన్నారు. జనాభాలో 50 శాతం, కనీసం 500 మంది గిరిజనులు ఉన్న గ్రామాలలో ఈ పథకం అమలు చేయాల్సి ఉందన్నారు. పాడేరు ఐటిడిఎ పరిధిలో ఈ పథకం క్రింద 46 గ్రామాలు ఎంపికయ్యాయని తెలిపారు. ఐదేళ్లపాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం అవసరాలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రహదారులు, తాగు నీరు, మొబైల్ కనెక్టివిటీ, వైద్య ఆరోగ్య సదుపాయాలు గుర్తించి వాటి మరమ్మత్తులకు, కొత్త నిర్మాణాలను గుర్తించి ప్రణాళిక తయారు చేయాలన్నారు. సంబంధిత అధికారులు ఆయా గ్రామాలలో పర్యటించి ప్రజాప్రతినిధుల సలహాలు సూచనలు తీసుకొని నిజాయితీగా, పారదర్శకంగా ప్రణాళిక రూపొందించటంలో సహకరించాలన్నారు. ప్రతిపాదించిన పనులను జిల్లాస్థాయి కమిటీ ఆమో దంతో రాష్ట్ర కమిటీకి, తదుపరి కేంద్ర ప్రభుత్వానికి పంపి ఆమోదం పొంది పనులు ప్రారంభిం చాలన్నారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పటిష్టంగా పాటించాల్సిందేనని కలక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంయుక్త కలక్టర్ జే.శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలక్టర్ వి.అభిషేక్, శిక్షణ కలక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డి.ఆర్.ఓ పి.అంబేద్కర్, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ ఎంపిపిని, భూ దందాల జెడ్పిటిసిని

# ఆర్ఒఎఫ్ఆర్ కమిటీలో చేర్చి ఆదివాసులకు అన్యాయం



## జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర

పాడేరు, ఫిబ్రవరి17,ప్రభాతవార్త

బోగస్ ఎంపిపిని అండ్ భూ దందాల జెడ్పిటిసిని ఆర్ఒఎఫ్ఆర్ కమిటీలో చేర్చి ఆదివాసులకు అన్యాయం చేశారని ఆదివాసి జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర తీవ్ర స్థాయిలో ఆరోపించారు. దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్టు బోగస్ ఎస్టీ (భగత) ధృవపత్రాలతో కొయ్యూరు ఎంపిపిగా కొనసాగుతున్న బడుగు రమేష్ బాబును అనేక భూ వివాదలలో స్థానిక ఆదివాసులను ఇబ్బందులకు గురిచేస్తున్న కొయ్యూరు జెడ్పిటిసి వార నూకరాజులను ఆర్ఒఎఫ్ఆర్ పట్టాల పంపిణీ, ఎంపిక కమిటీలో సభ్యులుగా చేర్చి ఆదివాసులను తీవ్రంగా అన్యాయానికి గురిచేస్తున్నారని ఎపి ఆదివాసి జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర అన్నారు. ఆదివాసులకు దక్కవలసిన ఎంపిపి పదవిని పొందినందుకు విచారణ ఎదుర్కొంటున్న బడుగు రమేష్ బాబును ఆదివాసి చట్టాలు అమలు చేసే బాధ్యత ఇవ్వడం విడ్డురంగా ఉందని ఆదివాసి జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర తెలిపారు. అలాగే ఛటర్జీపురం, గడబపాలెం, రాజేంద్రపాలెం భూ వివాదాలలో తల దూర్చి ఆదివాసులకు భూములు దక్కకుండా చేస్తున్న జెడ్పిటిసి వార నూకరాజును కూడా కమిటీ సభ్యుడుగా చేర్చారని, వీరి వలన అసలైన ఆదివాసి పేదలకు అన్యాయం జరుగుతుందని రామారావు దొర మీడియాకు తెలిపారు. ఇటువంటి నిర్ణయాలు తీసుకునేటప్పుడు సభ్యులను ఎన్నుకునే ముందు వారి వారి నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, లేదంటే పేద ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రామారావు దొర తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌యు జిల్లా అధ్యక్షులు బి.సుమన్, కే కిషోర్ బి మాధవ్ రావు వి నానిబాబు, వి వెంకటరావు సూరిబాబు పాల్గొన్నారు.

# స్పందనకు 65 ఫిర్యాదులు

పాడేరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు 65 ఫిర్యాదులు అందాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ పిఓరోణంకి గోపాల కిష, సంయుక్త కలెక్టర్ జె.శివ శ్రీనివాసు సబ్ కలెక్టర్ వి.అభిషేక్‌లతో కలసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. భూ సమస్యలపై అత్యధికంగా 20 ఫిర్యాదులు అందాయి. రోడ్లు, తాగునీటి సదుపాయాలు, అంగన్వాడీ కేంద్రాల మంజూరు, విద్యుత్ సౌకర్యం, స్వయం ఉపాధి పథకాల మంజూరు చేయాలని పలుపురు వినతి పత్రాలను సమర్పించారు. స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు జారీ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తం, డిఆర్ఓ అంబేద్కర్, ఎస్.డి.సి. వివి ఎస్ శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఇఇడి విఆర్‌ఎం రాజు, డిపి ఓ కొండలరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా కృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ నంద్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్ రావు, డిఎల్‌పిఓసిఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలయోగి గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డీవో జయరాం



నర్సీపట్నం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

నర్సీపట్నం ఆర్డీవో జయరాం శుక్రవారం బాలయోగి మహిళ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న బోజనాన్ని పరిశీలించి పిల్లలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన కొద్ది సేపు ఉపాధ్యాయుని పాత్ర పోషించి విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. నోటు పుస్తకాలు, వర్క్‌బుక్‌లు తనిఖీ చేశారు. విద్యార్థులకు వివిధ సబ్జెక్టులపై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఉపాధ్యాయుల సిబ్బందితో సమావేశమై పాఠశాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. రాబోయే రెండు నెలలు విద్యార్థులను బాగా చదివించాలని కోరారు. ఈయన వెంట మున్సిపల్ కమిషనర్ కనకారావు, ప్రిన్సిపాల్ సునీత పాల్గొన్నారు.

# వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించాలి

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ స్థానానికి వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీతంరాజ సుధాకర్ ఎన్నికల పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి సుధాకర్ గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ జెడ్పీ టీసీ గిరిబాబు, ధర్మసాగరం సర్పంచ్ గొంప కన్నయ్యనాయుడు, గురందొరపాలెం సర్పంచ్ చినబాబు, నర్సీపట్నం మండల వైసిపి అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, గొలుగొండ మండల వైసిపి అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైసిపి నాయకులు ఇన్నం రమణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కాఫీ రైతుల ఐటీడీఏ ముట్టడి

## కాఫీ రైతాంగం ప్రోత్సాహక బకాయిలు చెల్లించాలి

పాడేరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త



గత కొన్ని ఏళ్లుగా కాఫీ సాగు ప్రోత్సాహక బకాయిల చెల్లించాలని గిరిజన రైతులు పాడే రు ఐటిడిఏ కార్యాలయాన్ని శుక్రవారం ముట్టడించారు. గిరిజన సంఘం కార్యాలయం నుంచి గిరిజన రైతులు తమకు ఇవ్వవలసిన ప్రోత్సాహక బకాయిలు వెంటనే చెల్లించాలని నినాదాలు చేస్తూ పాడేరులో ర్యాలీగా ఐటీడీఏ వరకు వచ్చి ధర్నా నిర్వహించారు. ఏజెన్సీలో కాఫీ ప్రాజెక్టును కొనసాగించాలని, కాఫీ రైతులకు ఇచ్చే సిల్వర్ ఓక్, కాఫీ, మొక్కలతో పాటు పండ్ల మొక్కలు పంపిణీ చేయాలని, కోల్డ్ స్టోరేజీలు నిచ్చెనలు రుణాలు మంజూరు చేయాలని కాఫీ రైతులు నినాదాలు చేశారు.

### రైతులకు చెల్లించాల్సిన కాఫీ బకాయిలు రాబడతాం..

ఈ ధర్నాలో పాల్గొన్న ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ కాఫీ సాగుకు ప్రోత్సాహం కల్పిస్తూ గత ఐదేళ్లలో చేపట్టిన కాఫీ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు చెల్లింపులు చేయని ప్రోత్సాహక సొమ్ము బకాయిలను పోరాడి రాబడతామని అన్నారు. బకాయిలు చెల్లించే వరకు ఈ పోరు ఆగదని ఈ కాఫీ గిరిజన కాఫీ రైతులకు ఏపీ గిరిజన సంఘం పోతే మద్దతునిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కాఫీ రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాలికి లక్కు మాట్లాడుతూ రెండున్నర లక్షల ఎకరాల్లో లక్షన్నర మంది గిరిజనులు కాఫీ సాగు చేస్తున్న నేటికీ ఆర్థిక స్తోమతను పెంచుకోలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. రైతులకు 60 కోట్లు బకాయిలు చెల్లించని ఈ వ్యవహారం పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఐటిడిఏ పిఓ ప్రకటించిన కొత్త కాఫీ ప్రాజెక్టు లో ఒక ఎకరా కాఫీ సాగుకి రూ.50 వేలు చొప్పున ఆర్థిక సాయం కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రాజెక్ట్ ప్రణాళికల్లో రైతులకు భాగస్వామ్యం కల్పించాలన్నారు. ఈ ధర్నాలో పాల్గొన్న అనంతగిరి జడ్పిటిసి సభ్యుడు గంగరాజు మాట్లాడుతూ ఐటీడీఏ ద్వారా వచ్చే ఏడాది నుంచి కొత్తగా చేపట్టే కాఫీ ప్రాజెక్ట్ ప్రణాళికలో గిరిజన రైతులకు భాగస్వామ్యం కల్పించాలని అధికారులను కోరారు. రైతుల అవసరాలను ప్రయోజనాలను గుర్తించి రైతుల అభిప్రాయాలను తెలుసుకొని ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాఫీ రైతుల సంఘం జాతీయ నాయకులు గేమ్మెలి చినబాబు (సుంకరమెట్ట సర్పంచ్) వివిధ మండలాల ఏపీ గిరిజన సంఘం నాయకులు ఎం ఎం శ్రీను పృథ్వీరాజ్ పాంగి ధనుంజయ్ బుజ్జి బాబు (ఎంపిటిసి) కొండలరావు కృష్ణారావు సూర్యనారాయణ ధర్మన్నపడాల్ చిట్టిబాబు భాస్కర్ రావు (త్రినాథ్) నరసయ్య రామారావు తదితరులు పాల్గొన్నారు.

### కాఫీ రైతులకు రూ.25 కోట్ల రుణాల మంజూరుకు చర్యలు

తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హామీ ఇచ్చారు. ధర్నా నుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీలో కాఫీ రైతులకు తోడ్పాటు అందించేందుకు బ్యాంకర్ల ద్వారా 25 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు అలాగే ప్రతి కాఫీ రైతు ఏడాదికి రూ.20 చొప్పున చెల్లిస్తే ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కాఫీ ప్రోత్సాహకాల బకాయిల గురించి ఆయన వివరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఇదివరకే నిధులు మంజూరు కోసం ప్రతిపాదన చేశామని తెలిపారు. సాంకేతికపరంగా కొన్ని స్కీముల నుంచి నిధులు రానందున కాఫీ రైతులకు ప్రోత్సాహక బకాయిలు ఉండిపోయాయని చెప్పారు. దీనిపై ప్రభుత్వానికి వివరించామని అన్నారు. గిరిజన రైతు సంఘాల నాయకులు దీనిపై ప్రజాప్రతినిధుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రతి మండలానికి 15 మంది చెప్పనా కాఫీ రైతులతో సమావేశం నిర్వహిస్తామని రైతులకు డ్రైయింగ్ యార్డ్స్ నిచ్చన్లు రుణాలు మంజూరు తదితర అంశాలపై చర్చిస్తామని నాణ్యమైన పార్చ్మెంట్ కాఫీ దిగుబడి కోసం రైతులను చైతన్య పరుస్తామని తద్వారా కాఫీకి మంచి గిట్టుబాటు ధర కల్పించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు ఇక ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ సబ్ కలెక్టర్ వి అభిషేక్ పాల్గొన్నారు.

# శివపార్వతుల పల్లకి సేవ.. పురవీధుల్లో ఊరేగింపు



పాడేరు, ఫిబ్రవరి17,ప్రభాతవార్త

మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయం నుంచి శివ పార్వతుల పల్లకి సేవ కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గురువారం రాత్రి 10గం.ల వరకు ఆలయంలో భక్తులు శివపార్వతుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు పాడెరు పట్టణ పురవీధుల్లో భక్తుల సందర్శనార్థం శివపార్వతులను పల్లకిలోంచి నేల వేషాలు మేళతాళాలతో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ టి.నర్సింగరావు ఆలయ ధర్మకర్త కొట్ట గుల్లి సింహాచలం నాయుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొట్ట గుల్లి సుబ్బారావు ఉప సర్పంచ్ భూ రెడ్డి రాము ఆధ్యాత్మిక సేవా బృందం సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల వెంకట రత్నం రామారావు బాలన్న రమేష్ పూసర్ల గోపి సాధనాల గోపి నాయుడు, ఈశ్వరమ్మ, శివరాత్రి నాగేశ్వరరావు, శివరాత్రి శ్రీనివాస్ కుమార్, శివకుమార్, బాబూరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మతిభ్రమించి మాట్లాడుతున్న అయ్యన్న

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

చంద్రబాబు, అయ్యన్నలు మతిభ్రమించి మాట్లాడుతున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. శుక్రవారం ఆయన ఒక వీడియోను విడుదల చేశారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిగిన చంద్రబాబు, అయ్యన్నపాత్రుడులకు హత్యా రాజకీయాలను గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు, అయ్యన్నపాత్రుడులు పిచ్చి తుగ్లక్ పారిపాలించారన్నారు. గతంలో టీడీపీకి 23 సీట్లు వచ్చాయని, రాబోయే ఎన్నికల్లో అవి కూడా రావని పిచ్చి పట్టి మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబు, అయ్యన్నలకు పిచ్చి ముదిరిందని, వెంటనే ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేర్పించాలని చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతిలను కోరుతున్నానన్నారు.

# రోడ్డు విస్తరణకు గ్రౌండ్ కంట్రోల్ పాయింట్స్ ఏర్పాటు

నర్సీపట్నం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రధాన మెయిన్ రోడ్డు 100 అడుగుల విస్తీర్ణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. స్థానిక అబిడ్స్ సెంటర్ నుంచి పెద్దమదుం వరకు సర్వే కోసం 30 సెంటర్లలో గ్రౌండ్ కంట్రోల్ పాయింటును ఏర్పాటు చేశారు. దీని ద్వారా సాటిలైట్ సర్వే, రోవర్స్, ఎలక్ట్రానిక్ డిజిటల్ పద్ధతిలో సర్వే నిర్వహించి 100 అడుగుల మార్కింగ్‌ను రోడ్డు ఇరు వైపులా వేస్తామని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి వెంకటేష్ తెలిపారు.

# నర్సీపట్నం పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థుల భారీ ర్యాలీ

నర్సీపట్నం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం టౌన్‌లో శుక్రవారం నర్సీపట్నం డిఎస్పి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ కన్య జంక్షన్ నుండి అబిడ్స్ సెంటర్ లోపు హెల్మెట్, సీటు బెల్ ధరించాలని ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించుటకు సుమారు 500 మంది విద్యార్థులతో పోలీసు సిబ్బంది కలిసి ర్యాలీ చేశారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల్లో గాయపడి ఆసుపత్రులకు వచ్చే వారిలో హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించని వారే 90% మంది ఉంటున్నారు. ఆయా ప్రమాదాల్లో వీరి ముఖ ఆకృతి బాగా దెబ్బతింటోంది. దవడలు, పళ్లు విరిగిపోతున్నాయి. దాంతో సర్జరీ చేసి సరిచేయాల్సి వస్తోంది. అదే హెల్మెట్, సీటు బెల్టు ధరించిన వారు చిన్న చిన్న గాయాలతో బయటపడుతున్నారని ఈ సందర్భంగా దారి లో వెళ్తున్న వాహనదారు లకు హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి ఎస్పీ గౌతమిశాలని ఆదేశాల మేరకు నర్సీపట్నంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ గమ్యస్థానానికి క్షేమంగా వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ సీఐ నమ్మి గణేష్ రూరల్ సీఐ నారాయణరావు ఎస్సీలు గోవిందరావు, ధనుంజయ నాయుడు, రామారావు మరియు టౌన్ పోలీస్ సిబ్బంది రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత మెడికల్ క్యాంపు



యలమంచిలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

యలమంచిలి మండలం ములకలాపల్లి గ్రామంలో గల మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) శుక్రవారం పులపర్తి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు, గుంద్రుబిల్లి, లక్కవరం, కృష్ణాపురం గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు నందు సుమారు 268 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నేత్ర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యా ర్థులకు ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు విద్యార్థులకు టెస్టులు చేసిన తర్వాత ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు బి.రామస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ (ప్రాసెస్) బి రామస్వామి, సీనియర్ డిజిఎం (పి.అండ్.ఏ) ఎల్ శ్రీనివాసరావు, డాక్టర్ సాంబమూర్తి డా.ప్రియ డాక్టర్ నరేష్ కుమార్ ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

శనివారం 18 ఫిబ్రవరి 2023 7



## తలశిల రఘురాంను పరామర్శించిన ఎంపీ ఎంవివి సత్యనారాయణ



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

శాసనమండలి సభ్యులు తలశిల రఘురాం సతీమణి తలశిల స్వర్ణకుమారి ఇటీవలే అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ శుక్రవారం గొల్లపూడి లో రఘురాం నివాసానికి వెళ్ళి వారిని పరామర్శించారు.

## టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల ఇంచార్జి, టీటీడీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి శుక్రవారం విశాఖ విచ్చేసిన నేపథ్యంలో వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు విజయం చేకూర్చే విధంగా పని చేయాటానికి దిశ నిర్దేశించేం దుకు సమీక్షా సమావేశాల గురించి చర్చిస్తారు



## ఓటమి కాదు ఉనికినే కోల్పోయే స్థితిలో తెదేపా

### : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ప్రజల మద్దతు కూడగట్టుకొని వారి మద్దతతో జరగాల్సి న ఎన్నికల యుద్ధాన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం పార్టీ టీవీ స్టూడియోలు, ఓటీటీ ప్లాట్ ఫాంలు, పత్రికల ముందు చేస్తోందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు టి ్వట్టర్ వేదికగా శుక్రవారం పలు అంశాలపై తనదైన శైలిలో స్పందించారు. ప్రత్యర్థితో ముఖాముఖి కాకుండా మదిలో ఊహించుకోని నీడలతో చేసే పోరులో ఓటమి మాట దేవుడెరుగు ఉనికినే కోల్పోతారని అన్నారు. వివిఐఎల్ ప్రోగ్రాం విద్యార్థులకు అద్భుత అవకాశం వివిఐఎల్ (విప్రో వర్క్ ఇంటి గ్రేటెడ్ లెర్నింగ్) ప్రోగ్రాం రాష్ట్ర విద్యార్థులకు అద్భుత అవకాశమని విజయసాయిరెడ్డి అన్నారు. 60 నెలల కాలపరిమితితో రూపొందించిన కోర్సు బీఎస్సీ బీసీఏ అభ్యర్థులకు అద్భుత అవకాశమని ప్రతినెలా స్టైఫండ్ అందించడంతో పాటు బిట్స్ పిలానీ నుంచి ఎంటెక్ పొందే అవకాశం లభించనుందని అన్నారు. కనీసం 5 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగం లభిస్తుందని ఆయన అన్నారు. యూట్యూబ్ సీఈఓగా నియమితులైన నీల్‌మోహన్‌కి అభినందనలు తెలియజేశారు. ప్రపంచ మల్టీ నేషనల్ కార్పొరేట్ దిగ్గజ సంస్థలకు మరో ఇండియన్ అమెరికన్ సారథ్యం వహించడం గర్వకారణమని అన్నారు. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ గూగుల్, ఎడోబ్ ఐబీఎం, స్టార్ బక్ వంటి దిగ్గజం కంపెనీలకు ఇండియన్ అమెరికన్ సంతతతికి చెందిన వ్యక్తులు అత్యున్నత స్థానంలో సేవలందిస్తున్నారని యువతకు ప్రేరణ కలిగించడంతో వీరు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. కేవలం రెండు వారాల మిగతా11లో

# గ్లోబల్ టెక్ సమ్మిట్ విజయవంతం

### - కొత్తదారి చూపిన ప్రపంచ ప్రముఖుల ప్రసంగాలు-ఆకట్టుకున్న స్టార్టప్ ప్రదర్శనలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

గ్లోబల్ టెక్ సమ్మిట్ ఈవెంట్ సిరీస్ టెక్నాలజీ భవిష్యత్‌ను రూపొందించడానికి ఒక వేదిక అని గ్లోబల్‌టెక్ సమ్మిట్ కో కన్వీనర్, పల్సస్ గ్రూప్ సిఇఒ డాక్టర్ శ్రీనుబాబు గేదెల అన్నారు. విశాఖపట్నంలో గ్లోబల్‌టెక్ సమ్మిట్ రెండోరోజు శుక్రవారం వివిధ సెషన్లను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గేదెల శ్రీనుబాబు మాట్లాడుతూ ఇండియన్ ఏంజెల్ నెట్‌వర్క్, న్యూయార్క్ ఈక్విటీ





ఫోరమ్‌లు, హైదరాబాద్ ఏంజిల్స్, యుఎస్ఎ నుండి ఫినాకిల్‌సాఫ్ట్ ఐటి సర్వీసెస్ ఫండింగ్ వంటి ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడిదారులు వారి వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి విస్తరించడానికి నిర్ణ యించుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఇతర పెట్టుబడిదారుల మద్దతు లభించడం సమ్మిట్ లక్ష్యం నెరవేరిందన్నారు. ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్, ఫిన్‌టెక్ అంశాలను గ్లోబల్‌టెక్ సమ్మిట్ కవర్ చేసిందని తెలిపారు. ఆయా రంగాలకు చెందినప్రపంచ ప్రముఖ నిపుణుల నుండి కీలక ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, వర్క్‌షాప్‌లు, నెట్‌వర్కింగ్ అవకాశాలను ప్రదర్శించామని తెలిపారు. గ్లోబల్‌టెక్ సమ్మిట్ సిరీస్ అనేది టెక్నాలజీపై ఆసక్తి ఉన్న ఎవరికైనా పరిశ్రమలోని అత్యుత్తమ వ్యక్తుల నుండి నేర్చుకోవడానికి అద్భుతమైన అవకాశమని తెలిపారు. విద్యార్థులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు, అనుభవజ్ఞులైన ప్రొఫెసర్‌లకు ఈ సిరీస్‌లో ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల ప్రముఖ వ్యక్తులతో కనెక్ట్ అయ్యే అవకాశంని గ్లోబల్ టెక్ సమ్మిట్ సిరీస్‌లోని కల్పిస్తున్నామనిచెప్పారు. ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా,





దక్షిణ అమెరికా, ఆఫ్రికా దేశాల ప్రతినిధులు సమ్మిట్‌లో భాగస్వాములయ్యారని వివరించారు. గ్లోబల్ టెక్ సమ్మిట్‌లో ప్రదర్శనకోసం దాదాపు 20స్టార్టప్‌లు ఖరారుకాగా, దాదాపు 100 స్టార్టప్‌లు సమ్మిట్‌లో తమ ఆవిష్కరణలను ప్రదర్శించాయని తెలిపారు. వివిధ పెట్టుబడిదారుల నుండి నిధులను సేకరించేందుకు స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలకు గ్లోబల్‌టెక్ సమ్మిట్ వేదికగా మారుతోందని చెప్పారు. 2023 సంవత్సరంలో మిగతా11లో

# పంచాయితీ స్థలాల కబ్జా... కబ్జాలకు అండగా పంచాయితీ



### - పంచాయితీ స్థలం అన్నపేరుతో ఉన్న బోర్డులు పీకేస్తున్న కబ్జాదారులు
### - కబ్జాదారులకు కుడిభుజంగా నిలుస్తున్న పంచాయితీ
### - ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్న పంచాయితీ కమ్యూనిటీ స్థలాలు

పాయకరావుపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

పాయకరావుపేటలో పంచాయితీ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో రియల్ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలకు పాల్పడి స్థలాలు అమ్మివేస్తుండగా మరికొన్ని మిగతా11లో





## సిఅండ్‌డి వ్యర్థాలను తొలగించండి

### జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

కాపులుప్పాడ డంపింగ్ యార్డు రహదారిలోని సి అండ్ డి వేస్టును యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కాపులుప్పాడ డంపింగ్ యార్డు, బీచ్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాపులుప్పాడ డంపింగ్ రహదారిలోని సి అండ్ డి వ్యర్థాలను తొలగించాలని, ప్రధాన గేటు వద్ద వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా మిగతా11లో

## ప్రణాళిక విభాగపు స్పందనలో 10 ఫిర్యాదులు





విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఎనిమిది జోన్లలో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగపు స్పందనలో అధికంగా ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా కమిషనర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు పట్టణ ప్రాణాళిక అధికారి బి.సురేష్‌కుమార్ ఫిర్యాదులను జివిఎంసీ ప్రధాన కార్యాలయంలో స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగం స్పందన కార్యక్రమంలో మూడవ జోన్-3, నాలుగవ జోన్-2, ఐదవ జోన్-4 ఎనిమిదివ జోన్-1, మొత్తం 10ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జివిఎంసీ పరిధిలో ఎలాంటి అనధికార నిర్మాణాలు, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 180042500009 లేదా ప్రత్యేక వాట్సాప్ నెంబర్ 8187897569కు ప్రతిరోజు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే స్పందనలోని ఫిర్యాదులను దిగివ స్థాయి సిబ్బంది నుండి పై అధికారి మిగతా11లో

## 19న ఎస్సై అభ్యర్థుల ప్రిలిమినరీ రాత పరీక్ష

### - విశాఖ కమిషనరేట్ పరిధిలో హాజరుకానున్న 23,882 అభ్యర్థులు - పరీక్షా కేంద్రాల వద్ద 144 సిఆర్‌పిసి అమలు

### : విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్



11లో

### అనపర్తిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న

## తీరు గర్హనీయం, అమానుషం

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

అనపర్తిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు గర్హనీయం అమానుషం ప్రతిపక్ష నాయకుడి పర్యటనను అడ్డుకునే స్థాయికి దిగజారడం అంటే నైతికంగా దిగజారడమే నియంతృత్వం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ప్రతీసారి రుజువైంది. తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి పాద యాత్రకు ఎక్కడైనా కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రకు ఎక్కడైనా పోలీసులు అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. లైట్‌లు ఆపేసి మైక్‌లు లాక్కుని ఇబ్బందులకు గురిచేయడం సబబుకాదని, ఇది ఏ మాత్రం సహించరానిదని అన్నారు. పెను ఉద ్యమానికి దారితీసేలా వ్యవహరించవద్దని ప్రభుత్వ పెద్ద లకు సూచిస్తున్నామని అన్నారు.

## రియల్టర్ కిడ్నాప్ కలకలం

### - విల్లా కొనుగోలు పేరిట రప్పించిన వైనం - కాళ్ళు, చేతులు కట్టేసి నోటికి ప్లాస్టర్ వేసిన దుండగులు - రూ. 30 లక్షలు డిమాండ్ - రూ. 12 లక్షలు, బంగారు నగలు దోచుకొన్న కిడ్నాపర్లు
### - కిడ్నాపర్ల చెర నుంచి తప్పించుకున్న రియల్టర్

### - పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు
### - నిందితుల ఆచూకై గాలిస్తున్న 10 పోలీస్ బృందాలు



11లో

## పోలీసుల దుశ్చర్యకు నిరసనగా టిడిపి కొవ్వొత్తులతో నిరసన



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు అనుమతి లేదంటూ అడ్డుకున్న పోలీసులు దుశ్చర్యకు నిరసనగా జివిఎంసి మహాత్మా గాంధీవిగ్రహం వద్ద శుక్రవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ సభ్యులు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన టిడిపి కొవో ్వత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ ఆధ్వర్యంలో బ్లాక్ జెండాలు, బ్లాక్ షర్టులు వేసుకుని పెద్దఎత్తున కార్యకర్తలు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం పెద్దఎత్తున సైకోపోవాలి, సైకిల్‌రావాలి అని నినాదం చేశారు. ఈ నేపథ్యంలో పోలీసుల అక్రమ అరెస్టులను అడ్డుకోవాలి అని, పోలీసు జులం నశించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం విశాఖ పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు డా.విల్లూరి చక్రవర్తి, వార్డు కమిటీ సభ్యులు, కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి, పార్లమెంట్ అధ్యక్షుడు తాతాజీ, అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు, బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



6లో

# నేడే మహాశివరాత్రి



మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండుగ. ఇది శివ, పార్వతుల వివాహం జరిగిన రోజు. ఈ రోజు రాత్రి శివుడు తాండవం చేసి రోజు. హిందువుల క్యాలెండరులో ప్రతీ నెలలో వచ్చే శివరాత్రిని మాస శివరాత్రి అంటారు. కానీ శీతాకాలం చివర్లో వేసవి కాలం ముందు వచ్చే మాఘ మాసంలో వచ్చే 13 లేదా 14వ రోజుని మహాశివరాత్రి అంటారు.



5లో

## గృహసారథులకు శిక్షణా తరగతులు

నక్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఏర్పాటు చేసిన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు కొద్ది రోజుల్లో శిక్షణా తరగతులను పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్, జిల్లా పార్టీ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ అన్నారు. ఎస్.రాయవరం మండలం, అడ్డురోడ్డులో ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ విషయాలు దిశా, నిర్ధేశం చేశారు. ఆ మేరకు గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లను నియమించామని దాదాపు పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో నియమించిన గృహ సారథులు, కన్వీనర్లకు 18వ తేదీ లోగా శిక్షణ పూర్తి చేస్తామన్నారు. 19 నుంచి నియమించిన వారందరూ ప్రజల్లోకి వెళ్లనున్నారని వెళ్లే వారు రాష్ట్ర ప్రభుత్వ విషయాలు ప్రజలకు వివరించి, ఏమైనా సమస్యలుంటే తెలుసుకుని, ఆ సమస్యలు పరిష్కారమే కాకుండా గత ప్రభుత్వాల వైఫల్యాలను తెలియజేయాలని, ఆ విధంగా సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ కాకరదేవి ఎంపీపీ కోన లోవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాల వినాయకుడ్ని దర్శించుకున్న వైకాపా నేత వీసం

నక్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



నక్కపల్లి గాంధీ నగర్ కాలనీలో ఉన్న బాల వినాయక వార్షికోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ దర్శించుకున్నారు. ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వారితో పాటు దర్శించుకున్న వారిలో వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, కొల్నాటీ నానాజీ, సంఘ సేవకులు నవర నూకరాజు శర్మ, హాకీ కార్యదర్శి కొల్నాటీ తాతాజీ, ఆర్య వైశ్య సంఘ నాయకులు సత్తిపండు, అయ్యప్ప తదితరులు ఉన్నారు.

## బాగా చదవండి... సమాజం గౌరవిస్తుంది

**మీకు ఒకరోజు పాఠాలు చెబుతా - అది నా కోరిక : ఎమ్మెల్యే బాబూరావు**





నక్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

శాసనసభ్యులుగా ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవకాశం కల్పించారని ఆ దశలో విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, ఆ స్ఫూర్తితో ఖాళీగా ఉన్న సమాజంలో ఏదో పాఠశాలలో విద్యాబోధన భవిష్యత్తు లక్ష్యాలపై కొద్ది సమయం పాఠాలు చెబుతానని,అది కోరికని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్లబాబూరావు అన్నారు. మండలంలోని డిఎల్ పురం లోని ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన ప్రక్కనే ఉన్న హైస్కూల్లో గణితం ఉపాధ్యాయుడు ఏడిద వెంకట్రావు స్వంతంగా రవీంద్రనాథ్ ఠాగూర్ క్లబ్ పేరున చేస్తున్న కార్యక్రమాలు వివరించగా ఆయనను అభినందిస్తూ విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రశ్నల వర్షం కురిపించారు. ఏడిద వెంకట్రావును ఆయన అభినందించిన అనంతరం ఎమ్మెల్యే బాబూరావు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తల్లిదండ్రులకు అపారమైన నమ్మకం ఆశ ఉంటుందని, అదే దశలో సమాజం ఆలోచిస్తుందని దాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్కరూ సమాజం గౌరవించే విధంగా బాగా చదవాలని సూచించారు. ముఖ్యమంత్రి చదువుకు ఇచ్చిన ప్రాధాన్యత దేశంలో ఏ ఒక్కరూ ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, పిఏసిఎస్ అధ్యక్షులు సూరకాసుల గోవిందు, వైకాపా సీనియర్ నాయకులు లొడగల చంద్రరావు, సర్పంచ్ కిల్లాడ కృష్ణ, వైకాపా నాయకులు కనక సుందరీలత, వైకాపా నాయకులు గొర్ల నాగ అప్పలరాజు, కరణం ఈశ్వరరావు, నల్లల రామకృష్ణ, గొర్ల బాబూరావు, పల్లా చినబ్బాయి, ఎంపీటీసీ బచ్చలరాజు, బొప్పా శ్రీను, మామిడి సత్తిబాబు, చైర్మన్ ప్రసాదుల శ్రీను, మాజీ చైర్మన్ సర్నం గోవిందు, లొడగల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



మండలంలోని డిఎల్ పురం ఉన్నత పాఠశాలలో ఒక విద్యార్థిని ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడంతో పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు నగదు బహుమానం అందజేసి అభినందించిన దృశ్యం. సింహాచలం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, వైకాపా నాయకులు లొడగల చంద్రరావు, బొల్లంబాబ్జీ, గొర్ల బాబూరావు, సూరకాసుల గోవిందు, కిల్లాడ కృష్ణలు ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ఒకచోట కలిసిన నేతలు

నక్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో వేడివేడిగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు, మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణలు ప్రభుత్వ విప్, జిల్లా పార్టీ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ పాల్గొన్న ఒక ప్రైవేటు కార్యక్రమం వద్ద కలిశారు. ఒకరికి ఒకరు పలకరించుకుని నవ్వుల పర్వం కురిపించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయం హాట్‌హాట్‌గా నడుస్తుంది. ఒక ప్రక్క మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు తన పరిచయస్తులను కలుస్తూ ప్రతీ గ్రామంలో చెంగల ఆయనే అనే విధంగా పరుగులు పెడుతున్న నేపథ్యంలో, మరో ప్రక్క వీసం రామకృష్ణ ఎమ్మెల్యే ఎవరైనా, పెదబాబుగా ఉంటున్న సందర్భం, మరో ప్రక్క జిల్లా అధ్యక్షులు ఎదుట అందరూ సరదాగా కనిపించడంతో పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. ధర్మశ్రీ పార్టీ కార్యక్రమాలపై వారితో మాట్లాడారు.

## అట్టహాసంగా బాలవినాయకుని వార్షికోత్సవం

**నవర నూకరాజు శర్మకు ఘన సత్కారం**

నక్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



చరిత్ర కలిగిన నక్కపల్లి బాలవినాయక స్వామి వార్షికోత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని భక్తులు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిన్నపిల్లలకు స్వామి వారిని ఊరేగించారు. గురువారం ఉదయం ఆలయం వద్ద ప్రత్యేక హోమం నిర్వహించారంతో పాటు భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. అనంతరం భారీగా అన్న సమారాధన ఏర్పాటు చేయగా భక్తులు స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. పట్టణంలో ఉన్న పలువురు ప్రముఖులు, వ్యాపారాలు దర్శించుకుని మొక్కు బడులు చెల్లించారు. ఇదిలా ఉండగా ప్రముఖ సంఘ సేవకులు నవర నూకరాజు శర్మ (డ్రైవ్ మాస్టర్)ను ఆలయ నిర్వాహకులు తన 74వ పుట్టిన రోజు సందర్భంగా ఘనంగా సత్కరించి గ్రామానికి శర్మలాటి వ్యక్తి దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలతో పాటు ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ సిహెచ్ ఆర్ఎస్ఎన్ రాజు (వెంకట రాజు), కేసూరి తాతబాబులతో పాటు పలువురు ఉన్నారు.

## చెక్కపై త్రిశూలంలో శివస్వరూపం

నక్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా చెక్కతో శివునిరూపం అలాగే త్రిశూలంలో శివస్వరూపాన్ని నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లుకు చెందిన శిల్పకళాకారుడు దార్లరవి అద్భుతంగా చెక్కారు. ఈ శిల్పాకృతులు తయారుచేసేందుకు 4 గంటల సమయం పట్టినట్లు శిల్పకళాకారుడు దార్లరవి ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఆపదలో ఆదుకున్న జనసేన క్రియాశీలక సభ్యత్వం

**- ప్రమాదంలో గాయపడ్డ జనసేన కార్యకర్తకు 50వేలు బీమా సహాయం అందజేత**

నక్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త బద్దిగంగరాజు జనవరి జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వైద్యంతో కోలుకున్నాడు. క్రియాశీలక సభ్యత్వం ఉన్న గంగరాజుకు బీమా కాంక్ష ఉపయోగం. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెద్దం బుజ్జికి అందిన రూ50వేల చెక్కును గెద్దంబుజ్జి ఆదేశాల మేరకు జనసేనయువ నాయకులు గెద్దం చైతన్య బాధితుడు గంగరాజు గృహానికి వెళ్లి చినదొడ్డిగల్లు గ్రామ జనసైనికుల సమక్షంలో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నల్లల రత్నాజీ, వెలగాఅబ్బిబద్ది గోవిందరావు, బోయిన సురేష్, లోవరాజు, తాతాజీ, రాంబాబు, వెలగాకన్నారావు, బాబ్జి జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాల్లో ఆకస్మిక తనిఖీలు

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలంలోని గల పలు వసతిగృహాలను ప్రత్యేకాధికారి లక్ష్మన్, పంచాయితీరాజ్‌శాఖాధికారి చంద్రశేఖర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వసతిగృహాల్లో విద్యార్థుల సౌకర్యాల కల్పనపై సంతృప్తివ్యక్తంచేశారు. గోపాలపట్నం గ్రామంలో జగనన్న ఇళ్ళు పరిశీలించారు. అనంతరం మండలస్థాయిలో శ్రీరామపురం వద్ద అభివృద్ధిపథకాల్లో సమావేశం నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు మండలస్థాయి అధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఊరేగింపునకు సిద్ధమైన రథం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త





అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామికి ఊరేగింపుకు రథం సిద్ధమైంది. ప్రతీ ఏడాది మల్లిఖార్జునస్వామి పల్లకీలో ఊరేగింపు జరిగేది. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం నాగాపురం గ్రామానికి చెందిన మర్రి ప్రభాకరరావు, త్రివేణి దంపతులు వారి పెద్దలు అయిన మర్రి జగ్గయ్యదొర, రామయ్యమ్మ జ్ఞాపకార్థం ఈరథాన్ని తయారు చేయించి ఆలయానికి ఇచ్చారు. శతాబ్ధచరిత్ర గల ఈఆలయంలో ప్రతీ ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని గిరిజన గ్రామాలనుండి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దర్శించుకోవడానికి తరలివస్తారు. మూడు రోజులుపాటు ఆలయ ప్రాంగణంలో దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. భక్తుల దర్శన ప్రాంతం, స్నానఘట్టాల ప్రాంతాలను సిఐ బాజీలాల్ పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని కమిటీకి సిఐ సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ షరీఫ్, పెద్దలు శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, శింగిరెడ్డి రవి, బదిరెడ్డి శ్రీధర్, తోట దుర్గాప్రసాద్, శింగిరెడ్డి రామ్మోహనరావు, వాశంశెట్టి గంగాధర్, శింగిరెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటి క్రికెట్ విజేత పరవాడ జర్నలిస్టుల గ్రూప్

పరవాడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ప్రజా సమస్యలు, సామాజిక సమస్యలు వెలికితీసి వాటి పరిష్కారంకోసం పనిచేసే జర్నలిస్టులు ఆటవిడుపుగా పాల్గొన్న క్రీడా పోటీల్లో గెలుపు స్ఫూర్తితో పాల్గొనడం సంతోషదాయకమని విశాఖ ఫార్మాసిటి ఎండి లాల్ కృష్ణ అన్నారు. ఫార్మాసిటిలో నిర్వహిస్తున్న జర్నలిస్టుల క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంను నిర్వహించారు. క్రికెట్ పోటీల్లో పరవాడ మండల టీం జర్నలిస్టులు మొదటి బహుమతి సాధించగా రాంకీ ఫౌండేషన్ తరుపున ఏర్పాటు చేసిన భారీ షీల్డును విశాఖ ఫార్మాసిటి ఎండి లాల్ కృష్ణ, స్థానిక సిఐ ఈశ్వరరావులు జట్టు ప్రతినిధులకు అందజేశారు. ఈ పోటీల్లో విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన 7 జట్లు పాల్గొన్నాయి. రెండు రోజుల పాటు ఫార్మా రాంకీ ఫౌండేషన్, విశాఖ ఫార్మాసిటి డవలపర్ రాంకీ సంస్థ ఆర్థిక సహాయంతో పరవాడ స్పోర్ట్సు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖఫార్మాసిటి ఎండి లాల్‌కృష్ణ, సిఐ ఈశ్వరరావు, రాంకీ డిజియం గిరిధర్ భక్షి,రాంకీ ఫౌండేషన్ డిప్యూటి హెడ్ శ్రీకాంత్, పలు ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, జర్నలిస్టు స ంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా వసతి గృహాల్లో అధికారుల తనిఖీలు

పరవాడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



వసతి గృహాల్లో మౌళిక వసతులు, సదుపాయాలు వంటి వాటిపై అనకాపల్లి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు మండలస్థాయి అధికారులతో తనిఖీలు నిర్వహించినట్లు మండల ప్రత్యేక అధికారి ఎర్రంనాయుడు తెలిపారు. శుక్రవారం మండలంలోగల సాంఘిక సంక్షేమ, బిసి బాలురు, బాలికల వసతి గృహాలును, గురకుల పాఠశాలకాలేజిలలో తనిఖీలు చేసామని తెలిపారు. ఇ తనిఖీల్లో వాడచీపురుపల్లి బాలురు, మెట్టపాలెం బాలికల వసతి గృహంలలో భవనాలు శిధిలావస్తకు చేరుకుని అక్కడ నివాసయెగ్యంగా లేవని గుర్తించడం జరిగిందని తెలిపారు. శిధిల భవనాల్లోనే విద్యార్థులు ఉంటున్నారని అన్నారు. తాణం గురకుల పాఠశాలల్లో కొన్ని మౌళిక సదుపాయల కల్పనలో ఉన్న లోపాలను గుర్తించడం జరిగిందని అన్నారు. మిగిలిన వసతి గృహాల్లో కూడా ఉన్న లోపాలను గుర్తించడం జరిగిందని వీటిపై జిల్లా కలెక్టర్‌కు నివేధిక పంపనున్నామని అన్నారు. ఈ తనిఖీల్లో మండల ప్రత్యేక అధికారితో పాటు ఎండిఓ హేమసుందరరావు, ఎంఇఓ సునీత, మండల ఇంజనీరింగ్ అధికారి రామారావు, ఆర్‌డబ్ల్యుయస్ జెఇ షణ్ముఖ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యాన్ని ఇవ్వాలి

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల ప్రధానకార్యదర్శి తెడ్ల రాంబాబు**

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో మద్యాహ్న బోజన పధకానికి నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని రాజవొమ్మంగి మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి తెడ్ల రాంబాబు అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను విద్యార్థుల తల్లిదండ్రులుతో కలిసి పరిశీలించారు. అటెండరు, కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులు భర్తీ కావాలన్నారు. దీని వల్ల ఈపనిభారం ఉపాధ్యాయులుపై పడుతుందన్నారు. జిల్లా విద్యాధికారి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి ఈసమస్యను తీసుకుని వెళ్తామన్నారు. ప్రతీ గ్రామంలో తల్లిదండ్రులు తమ పిల్లలు చదివే పాఠశాలలకు వెళ్ళి విద్యాబోధన, మద్యాహ్న బోజన పథకం ఎలా ఉంటుందనే విషయాన్ని తెలుసుకోవాలని రాంబాబు అన్నారు. ఈకార్యక్రమంలో గూడెం లక్ష్మి, బచ్చలి బేబి, కన్నారి రమణ, మంగా దుర్గాదేవి, తెడ్ల రాజేష్, దబ్బకోట దుర్గాదేవి, పాము సత్యవతి పాల్గొన్నారు.

## మీడియాపై కేంద్రప్రభుత్వ దాడిని ఖండిస్తూ నిరసన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మీడియాపై కేంద్రప్రభుత్వ దాడినిఖండిస్తూ రాజవొమ్మంగి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలోశుక్రవారం రాజవొమ్మంగి తహాశీల్దారు కార్యా లయం వద్ద నిరసన తెలిపి తహాశీల్దారు వై.వి. సుబ్రమణ్యాచారికి వినతిపత్రం ఇచ్చారు. బిబిసి కార్యాలయంపై ఆదాయపన్ను అధికారులు తనిఖీలు పేరు తో దాడులు చేయడం సరికాదని రామరాజు అన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టులు బాలరాజు, రామ రాజు, శివ ప్రసాద్, టి.వీర్రాజు, బి.శ్రీను, ఎన్.సతీష్, పి.సత్యనారాయణ, ఆలీ, ఎస్.రాజు, పి.అప్పారావు పాల్గొన్నారు.

## బయ్యవరం హైస్కూల్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ డిఇఓ

కశింకోట, ఫిబ్రవరి 17, ప్రభాతార్త



మండలంలోని బయ్యవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎలమంచిలి డిప్యూటీ డిఈఓ ఎన్ ప్రేమ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులు విద్యా ప్రగతిని పరిశీలించారు. ఉపధ్యాయుల రికార్డులను పరీక్ష పేపర్లను నిశితంగా పరిశీలించారు. విదాకచర్ధుల మార్కులను క్షుణ్ణంగా పరిశీలించి విధ్యార్ధుల ప్రగతిని గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ విధ్యార్ధులు నైతిక విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పోటీపడి చదవాలన్నారు. ఉన్నత చదువులు చదివి మంచి ఉధ్యోగాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు,గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్ధుల తో అన్నారు.అనంతరం మధ్యాహ్నం భోజన పథకం వంటతీరును పరిశీలించారు. సక్రమంగా విద్యార్ధులకు మెనూ అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట పాఠశాల ప్రధ్యానొపాధ్యయుని మలసాని రమణశ్రీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైకాప పాలనలో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం

**మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ**

కశింకోట ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



కేంద్రం గ్రామాల అభివృద్ధి కోసం మంజూరు చేసిన పంచాయితీ నిధులను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ధారి మళ్ళిస్తే గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుందని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ప్రశ్నించారు. వైకాప పాలనలో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని అవుతుందని ఆరోపించారు.గ్రామీణ ప్రజలపై కక్షతోనే జగన్ రెడ్డి పంచాయితీ నిధులను కాజేస్తున్నారని అన్నారు.శుక్రవారం కశింకోట మండలం పరవాడపాలెం గ్రామంలో టీడీపి జిల్లా రైతు ప్రధానకార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి అధ్యక్షతన జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళీతో కలిసి పాల్గొన్నారు. అంతకముందు గ్రామంలోని టీడీపి శ్రేణులతో ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్.ఎల్.సీ ఎన్నికులపై సమిక్ష సిర్వహించారు.రానున్న ఎన్నికల్లో టీడీపి అధికారంలోకి రావడం ఖాయం అని,నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే గ్రామాల అబివృద్ధి కొరకు నిధులను మంజూరు చేస్తామని అన్నారు.వైకాప ప్రభుత్వంలో ఒక 2 కిలోమీటరు ఐన సింమ్మెంట్ రోడ్డు వేశార అని అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కశింకోట మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గొంతిన గంగాదర్,కలగా సోమేశ్వర రావు,సిద్ధిరెడ్డి సూర్యనారాయణ,పార్టీ అధ్యక్షులు సేనాపతి కృష్ణా,ఎంపీటీసి బుద్ధిరెడ్డి అప్పడు,ఉల్లింగల రమేష్,జెర్రిపోతుల నూకి నాయుడు,కరణం గోవిందా,మడక రమణ,మడక నాగేశ్వార రావు,దోప్ప రామోజి,పరవాడ చిన్న రమణ,సేనాపతి శ్రీను,కోనేటి నాగ సత్యం,ప్రధాన కార్యదర్శి పరవాడ బాల కృష్ణ,గొంతిన శావాజీ,ఎదిని నాయుడు,ఎలమంచిలి వీరు నాయుడు,మడకా రవి,పదల గణేశ్ పరవాడపాలెం గ్రామ టీడీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వాలీబాల్ రాష్ట్ర జట్టుకు డౌనూరు విద్యార్థి ఎంపిక

**అభినందించిన ఎటిడబ్ల్యుఓ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు**

కొయ్యూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



రాష్ట్ర అండర్14 వాలీబాల్ జట్టుకు మండలంలోని డౌనూరు గిరిజనసంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి గెమ్మెలిప్రకాష్ ఎంపికయ్యారు. ఇటీవల పల్నాడు జి ల్లా, నరసరావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్19 స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న గెమ్మెలి ప్రకాష్ ఉత్తమప్రతిభ కనబర్చారు. దీనితో ఇతన్ని రాష్ట్రజట్టుకు ఎంపి కచేశారు. త్వరలో జరగనున్న జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో రాష్ట్రం తరపున విద్యార్థి గెమ్మెలి ప్రకాష్ పాల్గొననున్నాడు. విద్యార్థి ఎంపికపట్ల ఎటిడబ్ల్యుఓ పి.క్రాంతికుమార్, ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రభుదాస్, ఎంఇఓ బోడంనాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థి ప్రకాష్‌ను, పిడి పోతురాజును అభినందనలతో ముంచెత్తారు. భవిష్యత్‌లో విద్యార్థి గెమ్మెలిప్రకాష్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

**అన్నసంతర్పణకు పెద్దసంఖ్యలో హాజరైన భక్తులు**

కొయ్యూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మండలంలోని చీడిపాలెం పంచాయితీ, శింగవరంలోని షిరిడిసాయిబాబా ఆలయ 18వ వార్షిరోత్సవాన్ని శుక్రవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. వార్షిరో త్సవాన్ని పురస్కరించుకుని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోనేకాక చుట్టుప్రక్కల గ్రామాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు హాజరై పూజల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమానికి విశేష స్పందన కనబడింది. చుట్టుప్రక్కల గ్రామాలనుండి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆద్యంతం ఆలయకమిటీ సభ్యులు వార్షికోత్సవ నిర్వహణకు సహాయ సహకారాలు అందించారు.

## ఇంగ్లీషు వైద్యం నుంచి ప్రకృతి వైద్యం వైపు...

**'ఆశ్రమ' విద్యార్థులకు సోకిన చర్మవ్యాధులకు వేప, పసుపు చూర్ణం**

కొయ్యూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



విద్యార్థులకు సోకిన చర్మవ్యాధులను నివారించడానికి ఇంగ్లీషు మందులపై విసిగివేసారిపోయిన ఆశ్రమపాఠశాలల నిర్వాహకులు ప్రకృతివైద్యం బాటపట్టారు. మండలంలోని వివిధ గిరిజనసంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థినీవిద్యార్థులకు సాధారణంగా ప్రతీఏడాది చర్మవ్యాధులు ఎక్కువగా సోకుతూ ఉంటాయి. వ్యాధి వచ్చినతరువాత ఆసుపత్రుల చుట్టూ విద్యార్థులను త్రిప్పడానికే హెచ్‌ఎం, డిప్యూటీవార్డెన్‌ల సమయం సరిపోతుంది. దీనివలన సమయం వృథా ఆవడంతో పాటు సరైన ఫలితం కూడా కనబడకపోవడంతో విద్యార్థుల్లో కొంతమందికి చర్మవ్యాధులు సోకిన లక్షణాలు కనిపించగానే నిర్వాహకులు స్పందించి మొత్తం పాఠశాలలోని అందరు విద్యార్థులకు పసుపు, వేప కలిపిన చూర్ణాన్ని చర్మానికి పూస్తున్నారు. దీనివలన విద్యార్థులందరికీ చర్మవ్యాధులు సోకకుండా నివారించడమేకాకుండా అప్పటికే వ్యాధులు సోకినవారికి కూడా తగ్గుముఖం పడుతున్నాయి. ఇటీవల కాలంలో కొయ్యూరు బాయ్స్ 2 ఆశ్రమ పాఠశాల హెచ్‌డబ్ల్యుఓ దుమంతివేణు ఇదే ప్రకృతివైద్యం పద్ధతి అవలంభించగా, తాజాగా మండలంలోని యు.చీడిపాలెం ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం మిరియాల రాజుబాబు కూడా ప్రకృతివైద్యంలో భాగంగా విద్యార్థుల చర్మాలకు పసుపు, వేప చూర్ణాన్ని పూయించారు. ఈ ప్రకృతివైద్యం వలన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు చర్మవ్యాధులు సోకకుండా నివారించగలమని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## లింగాపురంరోడ్డు ఇంజనీరింగ్ అధికారుల తనిఖీ

కొయ్యూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మండలంలోని చిట్టింపాడు పంచాయితీ, లింగాపురం గ్రామ రోడ్డును శుక్రవారం ఇంజనీరింగు అధికారులు తనిఖీ చేశారు. పంచాయితీరాజ్ శాఖ ఇంజనీరింగు ఎస్ఇ, డిఇ, జెఇ, వర్క్ఇన్‌స్పెక్టర్లు తదితర సిబ్బంది స్థానిక డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, ఉపసర్పంచ్ పాడిధారలక్ష్మి, వైసిపినేత గాంధీ తదితరులతో కలిసి చిట్టింపాడు పంచాయితీ గోపవరం గ్రామం నుంచి లోపలిగ్రామమైన లింగాపురంలో 2018-19 ఆర్థికసంవత్సరంలో చేపట్టిన రోడ్డునిర్మాణం ఎంతవరకు జరిగింది, నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు ఎలా ఉన్నాయి? అనే అంశాలపై తనిఖీ చేశారు.

## పెదజాలారిపేటలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం

పీఎం పాలెం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి పెదజాలారిపేట ప్రాంతంలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మంచి నీటిపై మూతలు సరిగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. డెంగ్యూ నివారణ పద్ధతులు, మలేరియా నిర్మూలన పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఓపెన్ డ్రైనేజీ శుభ్రంగా ఉంచుకోవాలని, స్థానిక ప్రజలు, ఆరోగ్య సిబ్బంది ప్రతీ శుక్రవారం డ్రైడే-ఫ్రైడే పాటించాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అవగాహన కలగచేశారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఉమాపతి, స్థానిక వైద్యులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయ ప్రాంగణం సమావేశ మందిరం నందు ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా పలు సూచనలు చేశారు. శిక్షణా ప్రశంసా పత్రాలు అందరికీ అందచేశారు. ఈ కార్యక్రమంలో డా.బి. ఉమాపతి, బి.సత్యవతి, ధరేంద్ర, లక్ష్మి, నీలిమ, దిశాపోలీస్ స్టేషన్, మణికుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే కార్యక్రమం

అరకులోయ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు అరకులోయలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది వివిధ జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఓపెన్ డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వివిధ జూనియర్ కళాశాలల విద్యార్థులు వారి సిబ్బందితో అరకులోయ నందలి రెండు డిగ్రీ కళాశాలలను సందర్శించారు. డిగ్రీ కళాశాలల యందలి వివిధ లేబొరేటరీలు, సెమినార్ హాల్, ఇంగ్లీషు లేబ్ క్రీడా ప్రాంగణం, జవహర్ నాలెజ్ సెంటర్, లైబ్రరీ మొదలగు వసతులను సందర్శించి కాలేజీల నందలి వివిధ సదుపాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ రామకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర బృందాలు డిగ్రీ కళాశాలల నందలి వివిధ సదుపాయాలు, ఉన్నత విద్య, జాబ్ మేళా, వర్చువల్ తరగతుల నిర్వహణ తదితర అంశాల గూర్చి వివరించారు. త్వరలో జరగబోయే డిగ్రీ కళాశాలల ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియలో విద్యార్థులందరూ అరకు డిగ్రీ కళాశాల, అరకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలను ఎంపిక చేసుకుని ఇక్కడి సదుపాయాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కేజీహెచ్ అంబులెన్స్ ఇవ్వకపోవడం దుర్మార్గం : గిరిజన మహిళా సంఘం

అరకులోయ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం కుమడకు చెందిన బెండా మత్స్య కొండబాబు, మహేశ్వరి దంపతుల చిన్నారి అనారోగ్యంతో చికిత్స పొందుతూ కేజీహెచ్‌లో మృతి చెందింది. ఈ సందర్భంగా మృతదేహాన్ని తీసుకెళ్లడానికి అంబులెన్స్ అడిగినా ఇవ్వకపోవడం చాలా దుర్మార్గం అని దీన్ని పూర్తిగా గిరిజన మహిళా సంఘం ఖండిస్తూ బిడ్డ చనిపోయి పుట్టుడు దు:ఖంలో ఉన్న తల్లిదండ్రులకు కేజీహెచ్ సిబ్బంది, సూపరింటెండెంట్ నిర్లక్ష్య ధోరణికి సమాధానం చెప్పడం గిరిజనులను చిన్న చూపు చూడడమే నని ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమని ఇంతటి ఘోరం జరిగిన ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ఎవ్వరూ స్పందించకపోవడం చాలా అన్యాయం అన్నారు. గిరిజన ప్రాంతం నుంచి అనేకులు పౌష్టికాహారం లోపంతో రక్తం తక్కువ కావడంతో బిడ్డ బరువు పెరగకపోవడంతో ప్రసవం సక్రమంగా జరగకపోవడంతో ఇలా అనేక కారణాలు వల్ల కేజీహెచ్‌కి వెళుతుంటారు. కాని సక్రమంగా వైద్యం అందించడంలో నిర్లక్ష్యం, మనిషి చనిపోయినా అంబులెన్స్ ఇవ్వడం లేదని గతంలో పద్మాపురం దుమ్ముగూడ ఖూనీ కేసు విషయంలో కూడా చినలబబుడు మండలం హట్టగూడ గ్రామంలో పిల్లలపుట్టు కేజీహెచ్‌లో చనిపోతే ఆ తల్లిదండ్రులకు కూడా ఈ రకమైన సమాధానమే ఇచ్చారు. అంబులెన్స్ ఇవ్వకపోతే ఆ పేద గిరిజనులు అప్పు చేసి వాహనం పెట్టుకుని మృత శిశువులను ఇల్లుకు తీసుకువచ్చారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని శిశు మరణాలపై గిరిజన మహిళా సంఘాలు కలెక్టర్‌ను కలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివి జయ ఐద్వా రాష్ట్ర నాయకులు, గొల్లారి భాగ్యవతి, సన్యాసమ్మ, శ్రీమణి పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో అధికారుల తనిఖీలు

**విద్యార్థుల సర్దుబాటు... నివేదికల తయారీ...**

నక్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మండలంలోని బీసీ, ఎస్సీ వసతి గృహాలను మండల స్థాయి అధికారుల బృందం శుక్రవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఎండివో దెందుకూరి సీతారామరాజు ఎంఇవో డివిడి ప్రసాదులు ఏపీ రెసిడెన్షియల్, నక్కపల్లి బీసీ, ఎస్సీ, గొడిచెర్ల బీసీ హాస్టల్స్‌ను అణువణువు తనిఖీ చేశారు. ప్రధానంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఇటీవల నక్కపల్లి దేవుడు మడి వీధిలో ఉన్న బీసీ హాస్టల్ పరిస్థితిపైన ఈ బృందంగా పర్యటించి అక్కడ విద్యార్థులతోని, నిర్వాహకులతోని మాట్లాడారు. ప్రధానంగా గొడిచెర్ల, ఏపీ రెసిడెన్షియల్, నక్కపల్లి ఎస్సీ హాస్టల్స్‌లోని, విద్యార్థులు, వార్డెన్‌ల మధ్య ఉన్న పరిస్థితులపైన సంతృప్తి వ్యక్తం చేశారు. నక్కపల్లి బీసీ హాస్టల్ అద్దె భవనంలో ఉండడం, నివాస యోగ్యంగా లేకపోవటం వంటి పరిస్థితులను గుర్తించిన మేరకు ప్రక్కనే ఉన్న ఎస్సీ హాస్టల్‌లో ఖాళీగా ఉన్న గదులు కేటాయించి అందులోకి వీరిని సర్దుబాటు చేసేటట్టు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయించారు. ఇదిలా ఉండగా ఏపి రెసిడెన్షియల్‌తో పాటు కొన్ని చోట్ల భవనాలు సక్రమంగా లేకపోవడం, ఫ్యాన్లు లేకపోవడం, తాగడానికి మంచినీరు లేకపోవడం, దోమ తెరలు అవసరమని ఈ విధంగా విద్యార్థులనుంచి వివరాలు రాబట్టారు. స్పందించిన ఎండివో సీతారామరాజు, ఎంఇవో డివిడి ప్రసాదులు ఒకానొక దశలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఏ విధంగా నైనా హాస్టల్స్‌లో పలు సౌకర్యాలను కల్పించేటట్లు జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని విద్యార్థులకు చెబుతూ బాగా చదువుకోమని చెప్పారు. ఈ మేరకు వార్డెన్లుతో సంప్రదించిన మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ హాస్టల్ విద్యార్థులను సర్దుబాటు చేసేందుకు సిద్ధమవగా సమస్యలతో ఉన్నామని చెప్పిన విద్యార్థులు తిరిగి ఎస్సీ హాస్టల్‌కు వెళ్లమని చెప్పడంతో విద్యార్థుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను కబురుపెట్టి పరిస్థితులను తెలియజేసి, వీరి చదువులు దెబ్బతినకుండా అన్ని వసతులున్న చోట, నిఘా ఉన్న చోటకు పంపించాలని వారు నిర్ణయించారు. ముందుగా వార్డెన్లను వెంట పెట్టుకుని వీరి చదువుతున్న పాఠశాలకు వెళ్లి ఆరా తీశారు. సరైన వివరాలు రాకపోవడంతో ఆశ్చర్యానికి లోనయ్యారు. ఒక్క నక్కపల్లి బీసీ హాస్టల్ తప్ప మిగతా హాస్టల్స్ పర్యవేక్షణ, విద్యార్థుల చదువు అన్ని సక్రమంగా ఉండడంతో ప్రిన్సిపాల్ టి.శారదా, గొడిచెర్ల వార్డెన్, ఎస్సీ హాస్టల్ వార్డెన్లను అభినందించారు. ఈ హాస్టల్స్ పరిశీలన నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని ఎండివో సీతారామరాజు స్థానిక విలేకరులకు తెలిపారు.

## విజ్ఞాన ఆధారిత ఆర్థిక ప్రగతి దేశానికి అవసరం

### ఐపిఇఎ 26వ వార్షిక సమావేశాలలో గీతం విసి

రుషికొండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త




ప్రజా సంక్షేమంతో పాటు సంపదను సృష్టించే ఆర్థిక వ్యవస్థను రూపొందించాలని ముఖ్యంగా విజ్ఞాన ఆధారిత ఆర్థిక ప్రగతి దేశానికి అవసరమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం అభిప్రాయపడ్డారు. ఇనిస్టిట్యూట్ ఫర్ డవలప్‌మెంట్ స్టడీస్ ఆంధ్రప్రదేశ్ గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇండియన్ పొలిటికల్ ఎకానమి అసోసియేషన్ (ఐపిఇఎ) 26వ వార్షిక సమావేశాలను శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అధికారంలోకి రావడానికి ఆర్థిక వనరులను ఒక ప్రణాళిక లేకుండా ఖర్చు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఉన్నత విద్య పరిశోధనా రంగంపై నిధులు కేటాయింపు పెరగాలని అలాగే దేశంలో మౌలిక సదుపాయాల వృద్ధిపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని సూచించారు. గీతం ప్రొవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక పరిస్థితులను గమనిస్తూ దేశ ఆర్థిక ప్రణాళికలలో మార్పులు చేసుకోవలసి ఉంటుందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరగడంతో పాటు రూపాయిపై తీవ్ర వత్తిడి ఉందని ఆయన తెలిపారు. మరోపక్క ప్రాంతీయ పార్టీల ప్రాభల్యం నానాటికి పెరుగుతోందని ఈ నేపధ్యంలో రాజకీయాలను ఆర్థిక రంగాన్ని వేరువేరుగా చూడలేమని అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విశిష్ట ప్రొఫెసర్ డాక్టర్ కె చిన్నయ్యసూరి ప్రపంచ రాజకీయ ఆర్థిక రంగాలలో వస్తున్న మార్పులను వివరిస్తూ ప్రస్తుతం భారత దేశంలో ప్రభుత్వాలు ప్రైవేటీ కరణ వైపు మొగ్గ చూపుతున్నాయని అలాగే చట్టసభలను నిర్వహించే పద్దతిలో మార్పులు రావడం ప్రజాస్వామ్యానికి గల అర్ధాన్ని మారుస్తోందని అభిప్రాయ పడ్డారు. దేశ ప్రజాస్వామ్యంలోని లోపాలను సవరించి గాడిలో పెట్టడం పెను సవాలుగా మారిందన్నారు ఇండియన్ పొలిటికల్ ఎకానమీ అసోసియేషన్ (ఐపిఇఎ) ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ టి ఉపాధ్యాయ మాట్లాడుతూ రాజకీయ అంశాలను ఆర్థిక అంశాలను జోడించిన రాజకీయ ఆర్థిక (పొలిటికల్ ఎకానమి) పై అధ్యయనాలు అవసరమని దీనికి గాను అధ్యాపకులలో విద్యార్థులలో విద్యార్థులలో ఐపిఇఎ ద్వారా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి నళిని ఇనిస్టిట్యూట్ ఫర్ డవలప్‌మెంట్ స్టడీస్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ప్రొఫెసర్ గాలిబ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నాగభూషణరావు, సెంటర్ ఫర్ ఎకనామిక్ స్టడీస్ అండ్ ప్లానింగ్ ప్రొఫెసర్ సురజిత మజుందార్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన జూ పార్కు ప్రవేశ ధరలు

ఆరిలోవ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల ప్రవేశ ధరలతో పాటు ఇతర ధరలు ఈనెల 11 నుంచి అమలు చేసినట్లు జూ క్యూరేటర్ అనంత్ శంకర్ తెలిపారు. ఇంత వరకు ప్రవేశ టికెట్టు ధరలు పెద్దలకు రూ. 50, పిల్లలకు రూ. 10 ఉండేది. తాజాగా పెద్దలకు రూ. 70, పిల్లలకు రూ. 30 పెంచారు. కారు ప్రవేశానికి రూ. 500ల నుంచి 750కి పెంచగా.. విదేశీయులకు పెద్దలకు రూ 200, పిల్లలకు 100 చేశారు. లోపల తిరిగే బ్యాటరీ వాహనాలకు పెద్దలకు రూ. 70, వీడియో కెమెరా 150 నుంచి 200 చేయగా స్టిల్ కెమెరా 30 నుంచి 50 రూ చేసినట్లు క్యూరేటర్ తెలిపారు.

## శ్రీచైతన్యలో అలరించిన చిన్నారుల క్రీడోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



స్థానిక రామ్‌నగర్ శ్రీచైతన్య పాఠశాలలో చిన్నారుల క్రీడోత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా పాఠశాల జోనల్ ప్రి ప్రైమరీ కోఆర్డినేటర్ మహితజ్యోతి జ్యోతి ప్రజ్వలనతో సభను ప్రారంభించి క్రీడ పతకాన్ని ఎగురవేశారు. సభలో ఆమె మాట్లాడుతూ క్రీడల వలన నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ మానసిక ఉల్లాసం ఆత్మవిశ్వాసం పెంపొందడంతోపాటు మంచి పోటీ తత్వం ఏర్పడుతుందన్నారు. ఈ క్రీడోత్సవాల్లో భాగంగా పరుగు పందాలు స్పూన్ అండ్ లెమన్ బాల్‌రోలు, హడ్డింగ్ జంపింగ్ మొదలుగు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు మెడల్స్ అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ మండ సూర్యానారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు వ్యక్తి గత వికాసం అభివృద్ధి చెందే పలు కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. విజేతలకు ఉత్తరాంధ్ర ఎజిఎం ఎంవి సురేష్, పట్టణ ప్రాంతీయ సంచాలకులు వై.ఆసిబాబు పాఠశాల డైరెక్టర్ సీమ, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు చేసిన యోగాడ్రిల్ చూపరులను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డి నలిని, ఏ ఓ మారియారాజు, ప్రభలతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా బంగారు శివలింగం ఏర్పాటు

అగనంపూడి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మాకుమారీస్ దివ్యజ్యోతి భవనం అగనంపూడి బ్రాంచి ఆధ్వర్యంలో అమరనాథ్ సెట్ వేయడం జరిగింది. మంచు పర్వతాలతో పార శునాథుడైన శివపరమాత్ముని బంగారు శివలింగాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక వైసీపీ ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకార ్యక్రమానికి ఒక విశిష్టత వుంది అది ఇక్కడ వివపరమాత్ముని వరదానం కార్డు ఇస్తారు.ఆ కార్డు తీసుకొని మనసులో ఏదైనా సంకల్పం చేసి ఆ కార్డును హుండీలో వేస్తే వెంటనే బంగారు శివలింగంపై వున్న కలశం నుంచి గంగాజలం శివలింగంపై పడుతుంది. శివ పరమాత్మునికి గంగాజలంలో అభిషేకం అవుతుంది. కావున భక్తులు, పురప్రజలు అందరూ పాల్గొని శివ కృపకి పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లపు ప్రసాద్, రౌతు శ్రీనివాసరావు, ఎం నీలబాబు, పుర్ణానంద శర్మ, బలిరెడ్డి సత్యనారాయణ రాజయోగిని బికె సోమేశ్వరి ఆధ్వర్యంలో ఈ విశేష పూజ కార్యక్రమం జరిగింది.

## జూమ్‌ను విడుదల చేసిన హీరో మోటోకార్ప్స్

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

పరిశ్రమలో మొట్టమొదటి కార్నర్ బెండింగ్ లైట్స్‌తో వస్తున్న జూమ్‌ను హీరో మోటోకార్ప్స్ అందుబాటులోకి తీసుకువచ్చింది. స్కూటర్ కేటగిరిని పునర్వ్యచిస్తూ స్కూటర్ విభాగంలో టెక -ఎనేబుల్డ్ జర్నీ యొక్క తదుపరి దశను చార్ట్ చేస్తూ ప్రపంచలోనే అతిపెద్ద మోటార్‌సైకిళ్లు స్కూటర్ల తయారీదారు హీరో మోటోకార్ప్స్ కొత్త 110 సీసీ స్కూటర్ జూమ్ ను విశాఖపట్నంలో విడుదల చేసింది. చీఫ్ గ్రోత్ ఆఫీసర్ రంజీవ్‌జిత్ సింగ్ మాట్లాడుతూ రోజువారీ ప్రయాణాలో సాహసం ఉత్సాహాన్ని కోరుకునే కస్టమర్‌ల జనరేషన్‌ను ఆకట్టుకునేలా నిశితంగా రూపొందించబడింది. అత్యన్నత చురుకుదనం అద్భుతమైన పనీతీరును అందిస్తుందన్నారు. హీరో జూమ్ 110సిసి కేటగిరిలో సరికొత్త ఫీచర్లను కలిగి ఉందని ఇండస్ట్రీ ఫస్ట్ ఫీచర్ హీరో ఇంటెలిజెంట్ కార్నర్ బెండింగ్ లైట్స్ సెగ్మెంట్ ఫస్ట్ ఫీచర్లు సెగ్మెంట్‌లో పెద్ద విస్తృత టైర్లు జిప్పీ యాక్సిలరేషన్‌తో ఇది యజమానులకు అసమానమైన చలనశీలత అనుభూతిని అందిస్తుందని చెప్పారు.

## డబ్ల్యూ హెచ్‌ఆర్‌సీ ఉత్తరాంధ్ర సర్వసభ్య సమావేశం

ఆరిలోవ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త




ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలోగల ఓ ప్రైవేట్ హోటల్‌లో శుక్రవారం (డబ్యూ హెచ్‌ఆర్‌సి) ప్రపంచ మానవ హక్కుల సమతి ఉత్తరాంధ్ర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానకి ముఖ్యఅతిధిలుగా నేషనల్ ఛైర్మన్ బాలరాజు, నేషనల్ సెక్రటరీ మధుబాబు, ఎపీ ఎడ్వైజరీ కమిటీ ఛైర్మన్ ఆచార్యులు, ఎపీ ఛీఫ్ అబ్జర్వర్ కార్తీక్‌రామ్, రీజనల్ ఛైర్మన్ జానకిరామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నేషనల్ ఛైర్మన్ బాలరాజు మాట్లాడుతూ సంస్థ ఆశయాలు, సంస్థ చేయిచున్న కార్యక్రమాలు తెలియజేశారు. సామాజిక హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, రక్తదాన శిబిరాలు, కాలేజీలలో మాక్ పార్లమెంట్, లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలు తదితర విషయాలు వివరించారు. అనంతరం డబ్యూ హెచ్‌ఆర్‌సి 2023 యాక్టివిటీ క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి విజయనగరం, తుని, పాడేరు. అరుకు వివిధ జిల్లాల నుంచి డబ్యూహెచ్‌ఆర్‌సీ సభ్యులు హాజరయ్యారు.

## తప్పెవరిది ... శిశువు తరలింపుపై వివాదాలు

### - తాము అంబులెన్స్ ఇచ్చినా బాధితుడు వద్దన్నాడు ... సూపరింటెండెంట్

### - పచ్చి అబద్ధం - శిశువు బంధువులు - సిబ్బందిని కాపాడే ప్రయత్నం చేస్తున్న కెజిహెచ్ యాజమాన్యం

జ్ఞానాపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఎంత దారుణం .. ఎంత అమానుషం ... తప్పించుకోడానికి దారులు వెదకడం కంటే జరిగిన తప్పును సరిదిద్దుకునే ప్రయత్నాలు జరగకపోవడం దారుణమైన విషయం. కెజిహెచ్‌లో గురువారం శిశువు మరణిస్తే అంబులెన్స్‌ను అందించడంలో పూర్తిగా విఫలమైన కెజిహెచ్ యాజమాన్యం తప్పించుకునేందుకు సదరు బాధితుడు మా మాట వినలేదని చెప్పడం విడ్డూరంగా కనిపిస్తోంది. కెజిహెచ్ యాజమాన్యం, సిబ్బంది రోగులపై చూపిస్తున్న నిర్లక్ష్య ధోరిణి వ్యవహారాలు మీడియాలో విస్తృత స్థాయిలో ప్రచారం కావడంతో స్పందించిన కెజిహెచ్ సూపరంటెండెంట్ వివరణ పొందుపరిచారు. ఈ వివరణ కూడా హాస్యాస్పదంగా ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఆసుపత్రిలో గిరిజన బాలుడు ఉదయం 7.50 గంటలకు మరణించినట్టు, శిశువు శవాన్ని అప్పగించేందుకు సుమారు అర్థగంట పడుతుందని అంటే సుమారు 8.30 గంటలకు శవాన్ని పేరెంట్స్‌కు అప్పగించామని, వెంటనే ట్రైబల్‌సెల్‌కు 8.40 గంటలకు సమాచారం ఇచ్చామని తదుపరి ఉదయం 9.15 గంటలకు అంబులెన్స్ ఏర్పాటు చేశామనేది సదరు సూపరంటెండెంట్ ఇచ్చిన వివరణ. ఇదిలా జరుగుతుండగా బాదితుడు 08.57 గంటలకు శిశువుతో ద్విచక్రవాహనంతో వెళ్ళినట్టు ఆయన చెబుతున్నారు. జరిగిన సంఘటన నుంచి తప్పించుకునే ప్రయత్నంలో ఇదంతా జరిగినట్టు కనిపిస్తునే ఉంది. వాస్తవానికి బాధిత గిరిజనున్ని అంబులెన్స్ డ్రైవర్లు ఎంతగా ఇబ్బంది పెట్టారన్నది అక్కడి వారిని అడిగితే ఇట్టే తెలుస్తుంది. విచారణ జరపకుండా మా తప్పేమీ లేదని బాధితునికి అంబులెన్స్ ఏర్పాటు చేసినప్పటికీ గిరిజన బాధితుడు అంబులెన్స్ వద్దంటూ టూ వీలర్‌పై వెళ్ళినట్టు ఆయన వెటకారమాడటం వెనుక ఎంత అమానుషం దాగిఉందనేది బోదపడుతుంది. కెజిహెచ్ సిబ్బందిని కాపాడే ప్రయత్నాన్ని సూపరంటెండెంట్ చాలా గట్టిగానే చేస్తున్నారు. బాదితుడు ఏ పిక్నిక్‌కో వెళ్ళలేదండీ ... బాబు శవాన్ని మోసుకుంటూ పాడేరు వెళ్ళాడు. అంబులెన్ ఏర్పాటు చేయడానికి పావుగంట ముందు అంటే సరిగ్గా 8.57 నిమిషాలకు తల్లిదండ్రులు అదికారుల మాట వినకుండా శిశువు మృతదేహాన్ని తీసుకు వెళ్ళినట్టు ప్రకటించారు. ఈ అధికారులు పాడేరు వైద్యాలయాలకు ఫోన్ చేసి 120 కిలోమీటర్ల దూరంలో అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగినట్టు ప్రకటించారు. ఈ అదికారులకు విశాఖ నుంచి బాధితుడు ఎన్ఎడి, వేపగుంట, సబ్బవరం, చోడవరంల మీదుగా ప్రయాణించాడు. ఈ ప్రాంతాల్లో పిహెచ్‌సిలు ఎన్నో ఉన్నాయి. కెజిహెచ్ యాజమాన్యానికి పాడేరు వైద్యాలయమే గుర్తుకు వచ్చినట్టుంది. మరో కోణంలో పరిశీలిస్తే నిజంగా అంబులెన్స్ ఇవ్వాలనుకుంటే బాదితునికి ఫోన్ చేసి అంబులెన్స్ పంపుతున్నామంటూ నిలువరించే ఏర్పాట్లు చేయొచ్చు. చివరి ప్రయత్నంగా పోలీసుల సహకారం తీసుకోవచ్చు. బాదితుడు ఎంతో విసుగు చెందిన తర్వాతే నిర్ణయాలు తీసుకుంటారన్న వాస్తవాలను కెజిహెచ్ యాజమాన్యం కప్పిపుచ్చే ప్రయత్నం చేయడం ఎంత ఘోరం. పైగా ఆసుపత్రి లోపం లేదని సూపరంటెండెంట్ సర్టిఫికేట్ ఇవ్వడం తన సిబ్బందిని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే పరిశీలించాలని పలువురు చెబుతున్నారు. సంఘటన జరిగిన గంట సమయం కూడా కాకముందే ప్రాదమిక విచారణలో తల్లిదండ్రలదే తప్పని తేలినట్టు ఆయన చెప్పడం కూడా కట్టుకదగానే బాధితుడు చెబుతున్నారు. తనకు ఎలాంటి సహాయం అందించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోకుండా, ప్రైవేటు అంబులెన్స్‌లను అరికట్టడంలో విఫలం చెందిన యాజమాన్యం తప్పుడు ఆరోపణలతో బాధ్యులను చేస్తూ తప్పు పట్టేలా మాట్లాడటంపై బాధిత తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించి భాద్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్‌పై ఉంది. జీవీఎంసి ఎన్నో సంఘటనలు ఆసుపత్రిలో జరుగుతున్నప్పటికీ రోగులకు ఎలాంటి లబ్ధి చేకూర్చకుండా కలెక్టర్ నిర్మాణాత్మక పాత్రను పోషించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. సిబ్బందిని జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించాల్సిన యాజమాన్యం వారిని వెనకేసుకు రావడం వెనుక అంతర్గత సూపరింటెండెంట్‌కే తెలియాలి. ఈ తరహా సంఘటనలు ప్రభుత్వ ప్రతిష్ఠను దిగజార్చేదిగా మారుతుండడాన్ని వాస్తవానికి కెజిహెచ్ యాజమాన్యం గుర్తించాల్సి ఉంది.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సెంట్రల్ సాంస్కృత సర్టిఫికేట్ కోర్సు ప్రవేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సెంట్రల్ సంస్కృత విశ్వ విద్యాలయం సహకారంతో 2022- 23 సంవత్సరానికి సంస్కృత సర్టిఫికేట్ కోర్సును ప్రవేశపెట్టింది. సంస్కృ తంలో సర్టిఫికేట్ కోర్సు శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి, భాషలు, సంప్రదాయాలను పరిరక్షించడం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులను చైతన్యపరిచారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన సుందర్ రాజ పెరుమాళ్ ప్రధాన వైద్యుడు ఆరోగ్య దాత్రి సంస్కృతి భారతి కార్యకర్త సంస్కృతం నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు సంస్కృతి భాషపై శాస్త్రీయ పరిశోధనలు ఉన్నత విద్యావకాశాలు సంస్కృతంలో వృత్తి అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. సుబ్రజీత్ పహాడీ సంస్కృత విద్యా ఉపాధ్యాయుడు సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం కోర్సు ప్రాత్యప్రణాళిక గురించి వివరించారు. కోర్సు కోసం విద్యార్థులను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వై.లక్ష్మీ, ఐక ఊ్యఏసీ కోఆర్డినేటర్ డి అరుణపద్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 120 మంది విద్యార్థులు 8 మంది అధ్యాపకులు హాజరయ్యారు.

## 9వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార జోరు

ఆరిలోవ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మార్చి 13వ తేదిన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించాలని కోరుతూ స్థానిక 9వ వార్డులో విశాలాక్షి నగర్, సంజీవినగర్, ఎస్సీ,ఎస్టీ కాలనీ, చలపతినగర్‌లో వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో పట్టభద్రులను నేతను కలిసి ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంచారు. తుగ్లక్ పరిపాలనతో రాష్ట్ర ప్రజలు విసుగు చెందారని, నిలకడలేని పాలన చేస్తూ... పన్నుల పేరుతో ప్రజలను అవస్థలు పెడుతున్న ఈ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని తెదేపా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలరావు, గాడి సత్యం, గాదు అప్పలనాయుడు, రవిరమావత్, చంటిరాజు, నల్ల ఈశ్వరరావు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## బిఎండబ్ల్యూ 3 సిరీస్ గ్రాన్ లియోసిన్ విడుదల

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

దేశంలో బిఎండబ్ల్యూ ఇండియా కొత్త బిఎండబ్ల్యూ 3సిరీస్ గ్రాన్ లియోసిన్‌ను విడుదల చేసింది. స్థానికంగా గ్రూప్ ప్లాంట్ చెన్నైలో తయారు చేసిన కారు ఇండియా డీలర్‌షిప్‌లలో పెట్రోలు, డీజిల్ వేరింట్‌లలో అందుబాటులో ఉంది. లిఆసిన్ తన సిగ్మెంట్‌లో పొడవైన విశాలమైన సౌకర్యవంతమైన కారు అని అన్నారు. ప్రెసిడెంట్ విక్రమ్ పవాహ్ మాట్లాడుతూ 3 సిరీస్ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది వినియోగదారుల మనసులను గెల్చుకుంది సరికొత్త 3సిరీస్ గ్రాన్ లియెసిన్‌ను నడిపే వారి కోసం అంతిమ స్పోర్ట్స్ సెడాన్, ప్రయాణికులకు సాటిలేని లగ్జరీ కలయికను కలిగివుందన్నారు. ఇది షీర్ డ్రైవింగ్ ప్లెజర్ ని అందిస్తుంది. సూపర్‌లేటివ్ లగ్జరీని అందిస్తుంది. వ్యక్తలకు కుటుంబానికి సరైన ఎంపికగా చేస్తుంది. దాని మార్గదర్శక కనెక్ట్ డ్రైవ్ టెక్నాలజీ శక్తివంతమైన ఇంజిన్‌తో కొత్త బిఎండబ్ల్యూ 3 సిరీస్ గ్రాను ప్రీమియం సెగ్మెంట్‌లో డ్రైవింద్ ఆనందాన్ని అందిస్తుంది.

## బీచ్‌రోడ్డులో వైద్యునాథుడి దివ్యదర్శనం

### -మూడు రోజుల పాటు నిర్వహణ - పరమశివుని అవతరణే శివరాత్రి

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఆర్‌కె బీచ్, నేవల్ కోస్టల్ బ్యాటరీ సమీపంలో ఉన్న ప్రజాపిత బ్రహ్మాకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆశేష భక్త జనావళికి వైద్యునాథుడి దివ్యదర్శనం కల్పిసుతన్నారు. శుక్రవారం రాత్రి గాయిత్రీ విద్యాసంస్థల ఛైర్మన్ పి పోమరాజు, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వందలాది భక్తులు వైద్యనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే ప్రాంగణంలో ఉన్న జ్యోతిర్లింగాలు వాటిప్రాముఖ్యతను ఆధ్యాత్మిక భక్తిభావానికి సంబందించిన అనేక ఫోటోప్రదర్శనలులో భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు బ్రహ్మాకుమారీస్ ప్రతినిధి శివలీల మాట్లాడుతూ గత ఏడాది శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జ్యోతిర్లింగాలు ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కల్పించామన్నారు. మూడు రోజుల పాటు భక్తులు ఆచరించే ఉపవాస, జాగరణల ఆధ్యాత్మిక రహస్యాలను తెలియజేసే విధంగా అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావడం ఆ పరమశివుడి కృపగా భావిస్తున్నట్లు సోమరావు, శ్రీనుబాబులు తెలిపారు. ఇక్కడ ఏర్పాటుచేసిన వైద్యునాథుడిని దర్శించుకుంటే అన్ని రోగాలు, రుగ్మతలు నయమవుతాయని కాబట్టి శివరాత్రి ప్రతీ ఒక్కరూ ఈ దివ్యదర్శనాన్ని చేసుకోవాలని వీరు ఆకాంక్షించారు. అనంతరం ధ్యాన మందిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బ్రహ్మాకుమారీస్ ఆధ్యాత్మిక కేంద్రాన్ని అందంగా శోభాయమానంగా అలంకరించారు.

## మానసిక ప్రశాంతతో ఏదైనా సాధించడం సులభం

### -సహజయోగ వల్ల ఒత్తిళ్ళు దరిచేరవు

### : ఎయు విసి ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

ఎయు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మానసిక ప్రశాంతత ఉంటే ఏదైనా సాధించడం సాధ్యపడుతుందని ఆంధ్రా యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. సహజయోగ ప్రదాత మాతాజీ నిర్మలాదేవి శత జయతిఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎయు కాన్వొకేషన్‌హాల్లో జయంతి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలనచేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ నేటి యాంత్రికజీవనంలో ప్రజలు అనేక ఒత్తిళ్ళకు గురవుతున్నారన్నారు. ఇత్తిళ్ళను జయించేందుకుప్రతి ఒక్కరు సహజయోగ సాధన చేయాలని సూచించారు.



ఇటువంటి ఒత్తిడి లేనినాడే మానవుడు అనుకున్నది అత్యంత సులభంగా సాధించగలడన్నారు. నగర డిప్యూటీ మయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ నేడు అన్ని వయసుల వారు ఏదో ఒక రకమైన ఇత్తిళ్ళకు గురవుతూనే ఉన్నారన్నారు. ఈ ఒత్తిల్ళు మనిషిని కృంగతీస్తా యన్నారు. ఈ ఇత్తిళ్ళ గురించి ఆలోచించకుండా వీటి నుండి ఉపశమనం పొందేందుకు ప్రయత్నించాలని పిలుపు నిచ్చారు. మాతాజీ నిర్మలాదేవి ప్రసాదించిన సహజయోగ ద్వారా మానసికప్రశాంతత పొందవచ్చునని శ్రీధర్ అన్నారు. రైటర్స్ అకాడమి వ్యవస్థాపకులు, లీడర్ పత్రికా సంపాదకులు వి.వి.రమణమూర్తి మాట్లాడుతూ నిరంతరం సహజ యోగ చేయడం వలన ఒత్తిళ్ళు దరిచేరవని తెలిపారు. మాతాజీ నిర్మలాదేవి ఈ సమాజానికి సహజయోగ గొప్పఔషధంలా అందించారని అన్నారు. దీన్ని ఆచరించి చక్కని జీవితాన్ని అనుభవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి పెద్దసంఖ్యలో సహజయోగులు హాజరయ్యారు.

### వైభవంగా సాగిన శోభాయాత్ర

మూడు రోజుల పాటు జరగనున్న సాహసయోగ ప్రదాత మాతాజీ నిర్మలాదేవి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. కోలాటం, ఆధ్యాత్మ ప్రదర్శనలతో మాతాజీ నిర్మలాదేవి చిత్రపటాన్ని రథంపై ఉంచి సహజయోగులు శోభాయాత్ర చేపట్టారు. బీచ్‌రోడ్డులోని పార్క్ హోటల్‌వద్ద ప్రారంభమైన ఈ శోభాయాత్ర సిరిపురంలోని ఎయు కాన్వొకేషన్ హాల్‌వరకు జరిగింది. శోభాయాత్ర సాగిన ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభ, భక్తి గీతాల ఆలాపనతో మార్మోగాయి. అధికసంఖ్యలో సహజయోగులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి యాత్రలో పాల్గొన్నారు.

## పదో వసంతంలోకి అడుగిడిన శ్రీస్వామి వివేకానంద సంస్థ

జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



పరవాడలో గల శ్రీస్వామి వివేకానంద సంస్థ 2014 ఫిబ్రవరి 19వ తేదీన భగవాన్ శ్రీరామకృష్ణ పరమహంస జయంతిని పురస్కరించుకుని వివేకానంద వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసారు.ప్రారంభమై నేటికి పది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. అయితే ప్రారంభించిన తొలి దశలో ఒక వృద్ధురాలిని కొంతమంది స్థానికులు తీసుకువచ్చి ఈమెకు ఆశ్రమంలో ఆశ్రయం కల్పించాలని కోరారు. కొడుకు, కోడలు రోడ్డుమీద వదిలివేశారని చెప్పడంతో సంస్థవారు నిత్య అన్నదానం చేస్తూ ఉండేవారు అప్పుడు వివేకానంద సంస్థ వారు పిల్లలు ఉండి కూడా రోడ్డుమీద వదిలేసిన ఇలాంటి వారికి ఆశ్రయం కలి ంచాలని సంకల్పంతో వృద్ధాశ్రమాన్ని స్థాపించారని 2014లో ప్రారంభమైన వృద్ధాశ్రమం 9 వసంతాలు పూరిచేసుకుని, 10 సంవత్సరంలో అడుగుపెట్టింది. మొదట 6గురితో ప్రారంహైన ఈ సంస్థ ఇప్పుడు 15 మంది నవృద్ధులకు ఆశ్రయం కల్పిస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సూరాడ అప్పారావు,ఈ మధ్యలో చాలా మంది కాలంచేసారని, వారు వరలక్ష్మి,దర్మాపు చిన్నమ్మలు, అప్పయ్యమ్మ, మసలిగంటి అప్పలనరసమ్మ, షీలా, అప్పయ్యమ, ఒక తాత తదితరులున్నారని, వారి అంత్య క్రియంల్లో అప్పటి ఎమ్మెల్యేద్రోణంరాజు శ్రీనివాస్, సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ జహీర్ అహ్మద్‌లు పాడిని మోసి దహనసంస్కారాలు చేసారని వివరించారు. సంస్థ వృద్ధులకు ప్రతి సంవత్సరం దాతల సహకారంతో, ఆధ్యాత్మిక యాత్రలకు, కాశి, రామేశ్వరం, గయా,ప్రయాగ, కలకత్తా, కన్యాకుమారి, మదుర ఆరుణాచలం, శ్రీశలం, మహానంది, తిరుపతి, విజయవాడ, సింహాచలం తదితర పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్ళి వారి మానసిక ప్రశాంతతను కలుగచేసామన్నారు. కరోనా సమయంలో వృద్ధులకు మంచి మందులు వేస్తూ కరోనా నుంచి సమస్యలు ఎదురుకాకుండా ఉండేందుకు సంరక్షణా చర్యలు తీసుకున్నామని సూరాడ అప్పారావు తెలిపారు. ఈ సందర్బంను పురస్కరించుకుని వృద్ధులకు చీరలు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, డాక్టర్ జహీర్ అహ్మద్, ద్రోణంరాజు శ్రీవత్సవ, సనపల రవీంద్రభరత్, కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన శిశువు మృతదేహం తరలింపు నిర్లక్ష్యంపై సుమోటాగా స్వీకరణ

### కమిషన్ సభ్యులు సీతారాం

జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగ్‌పుట్ మండలానికి చెందిన మత్స్యరాజు దంపతుల శిశువు చికిత్స పొందుతూ కెజిహెచ్‌లో గురువారం తుదిశ్వాస విడిచింది. ఈ శివువు మృతదేహాన్ని వారి స్వగ్రామానికి అంబులెన్స్‌లో తరలించడంలో ఆసుపత్రి వర్గాలు చూపిన నిర్లక్ష్యవైఖరిపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై, ఆసుపత్రి సిబ్బంది, ఎస్టీసెల్ నిర్ల్యంవల్ల వంద కిలోమీటర్ల దూరం ద్విచక్రవాహనంపై తీసుకువెళ్ళడాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసును సుమోటాగా స్వీకరించి సంబంధిత అధికారులు, సిబ్బందికి నోటీసులు జారీ చేయనున్నామని కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం అన్నారు.శుక్రవారం కెజిహెచ్‌ను సందర్శించిన ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్‌పి. అశోక్‌కుమార్, ఆర్ఎంఒ, ఎఆర్ఎంఒలు, ఎస్టీసెల్‌సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ శిశువు మరణానికి వైద్య విధాన కారణాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఎన్ని ఆంబులెన్స్‌లు వినియోగిస్తున్నారు. చనిపోయిన పిల్లలను ఆసుపత్రి వర్గాలు ఎలా వారి స్వంత ప్రాంతాలకు చేరవేస్తున్నారు. ఎన్ని ప్రత్యేక వాహనాలు వినియోగిస్తున్నారు ప్రత్యామ్నాయ రవాణా ఏర్పాట్లు ఏమైనా ఉన్నాయా తదితర అంశాలపై సమాచారం సేకరించారు.ద్విచక్రవాహనంపై శిశువు మృతదేహం తరలింపు విధానం సరికాదన్నారు.భవిష్యత్‌లో ఇటువంటివి పునరావృతంకాకుండా అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలతోపాటు వసరం అనుకుంటే ఉదో ్యగాల నుండి సస్పెండ్ చేపట్టాలని ఆయా జిల్లాల ఉన్నతాధికారులకు, పాడేరు ఐటిడిఎ అధికారులకు స్పష్టమైన ఆదేశాల జారీ చేయనున్నట్టు చెప్పారు. బాలల హక్కుల పరిరక్షణకు రాష్ట్రంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అంతా సిబ్బంది సహకారం అంఇంచాల్సి ందేనని సూచించారు. బాలల హక్కులకు ఎటువంటి విఘాతం కల్గినా కమిషన్ తనదైన శైలిలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిల్లల వైద్యులు డాక్టర్ బి.ఎస్.చక్రవర్తి, డాక్టర్‌వసుదేవ, డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ రమ్య, డాక్టర్ అరుణదేవి, డాక్టర్ భవానిశంకర్, 1098 జిల్లా కో ఆర్డినేటర్ దేవిడ్‌రాజు, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రమేష్, సిఆర్పీఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ బి.శంకుతల, అల్లూరి సీతారామరాజు జిల్లా సీఆర్పీఎఫ్ కన్వీనర్ డాక్టర్ లవకుశ, ఫోరం ప్రతినిధులు డాక్టర్ ఆదిమూర్తి, కె.ఎల్లయ్య, పవీణ, డాక్టర్ జగ్గారావు, బొడ్డేపల్లి సంతోష్ వన్‌స్టాప్ సెంటర్ ప్రతినిధి శరణ్య తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, RAMACHANDRAPURAPU SUSMITA W/o Karmoji Samuel R/o FNo. 301, Alpine Homes, Mubarak Colony, Yendada, Vizag changing my name from Ramachandra purapu Susmita to Ramachandrapurapu Susmitha W/o Karmoji Samuel henceforth being called as RAMACHANDRAPURAPU SUSMITHA for all purposes.

(Ro.No.54086)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## సీతమ్‌లో జపాన్ మేధావుల సదస్సు



మాధవధార, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

స్థానిక సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో సత్య సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాం డెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి అధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన సదస్సులో జపాను శాస్త్రవేత్తలు మునేతోషి మసా నోబు, యోషియాకి ఆనన్, రామ్ తేజ్ టెక్నాలజీస్ సంస్థ అధినేత శాసుపల్లి సన్యాసిరావు తమ ఉప న్యాసాలతో విద్యార్థులను అలరించారు. జపాను రోడ్లనూ భవంతులనూ పోల్చి చూసి భారతదేశం అత్య ద్భుత ప్రగతి సాధిస్తున్నదని సోయరి కంపెనీ ఉన్నతాధికారి, మునేతోషి తన హర్షం వెలిబుచ్చారు. జపా నులో చాలా భవంతులు, ముందుగానే వేరే కర్మాగారంలో తయారుచేసిన భాగాలను నిర్మాణ స్థలము నకు తరలించి అమర్చడం ద్వారా నిర్మితమౌతాయని, నలభై ఏభై అంతస్థులు భవనాలను కూడా అతి తక్కువ సమయంలో నిర్మించవచ్చని మునేతోషి అన్నారు. సోయరి కంపెనీ డిజైన్ ఇంజనీర్ ఆనన్ తన అనుభవాలను పంచుకొంటూ కార్ల తయారీలోని సాంకేతిక సూక్ష్మాలను అబ్బుర పరిచే ధోరణిలో వెల్ల డించారు. అతి వేగంగా ప్రయాణించే కార్ల స్టీరింగ్ వ్యవస్థ నిర్మించడంలోను అతి శీతల ప్రదేశాల్లో ఇంధ నం, కందెనలు గడ్డకట్టకుండా ఉండేటట్టు చూడడమూ కష్టమైన సమస్యలని వివరిస్తూ అటువంటి సమ స్యలకు తానెట్లు పరిష్కారం కనుకొన్నదీ వివరించారు. క్లిష్టాతిక్లిష్టమైన సమస్యలను సులభంగా సాధిం చగల మేధస్సు, సాంకేతిక నైపుణ్యం ఉన్ననూ అతి వినయ విధేయతలు ప్రదర్శించడం అతినిరాడం బరంగా ఉండడం అందరినీ ఆకట్టుకొన్నది. నాణ్యత మన్నిక జపానుకు పెట్టిన పేర్లని అతిసూక్ష్మంగా పరిశీలించగలగడం జపాను నుంచి నేర్చుకోదగ్గ విషయమనీ సన్యాసిరావు అన్నారు. ఈ సభలో అన్ని విభాగాధిపతులూ, ఆచార్యులూ విద్యార్థులూ పాల్గొని తమ సందేహాలను శాస్త్రవేత్తలను అడగడం ద్వారా నివృత్తి చేసుకొన్నారు. ఈ రకమైన సాంకేతిక చర్చా వాతావరణం సీతమ్ కళాశాలలో నెలకొనడంపై కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు తన హర్షం ప్రకటించారు.

## శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి



మాధవధార, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మాధవదారలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలిపారు. శుక్రవారం ఉదయం ఆలయ ఆవరణలో మాట్లాడుతూ మాధవధారలో ఉన్న మల్లికార్జున స్వామి ఆల యం చారిత్రాత్మకమైనదని చుట్టూ కొండలు, ఆహ్లాదకరమైన వాతావర ణం మధ్యలో ఈ శివలింగం 17వ శతాబ్దంలో రావిచెట్టు కింద వెలసిం దని తెలిపారు. ఆలయంలో శివరాత్రి సందర్భంగా శనివారం తెల్ల వారు జాము నుంచి రుద్రాభిషేకం, ఏకవార అభిషేకాలు నిర్వహిస్తున్నామని అదే విధంగా సాయంత్రం కల శాలతో పూజలు రాత్రి తొమ్మిది గంటలకి లింగవార పూజలు ఉంటాయని శ్రీనివాస్ శర్మ పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం సింహాచలం దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండలంలోని వేమగిరి గ్రామంలో గురువారం రైతులు, డ్వాక్రా సంఘాల సభ్యులకు ప్రకృతి వ్యవ సాయం లాభాలపై అవగాహనా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎం.టి రామగోవింద్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట అధిక దిగుబడి వచ్చి అధిక లాభాలను పొందవ చ్చని సుమారు 18 నుండి 30 రకాల విత్తనాలను కలిపి పంట వేయడం వల్ల పంట దిగుబడి పెరుగు తుందని అన్నారు. అనంతరం గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు, రైతులతో నవధాన్యాలు సాగు నేలతల్లిబాగు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్బాయి దొర, ఎల్.1 నాగ గోవిందు ఎల్.1 రాము (ఐసిఆర్‌పి) వి.కనకరావు, ఏ.కాసులు, డి.నందిని, ఎస్. లావణ్య, ఏ.అనురాధ, రైతులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బి.సి బాలికల హాస్టల్‌లో ఉచిత మెడికల్ క్యాంప్



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండలంలోని లింగరాజుపాలెం గ్రామంలో గల బీసీ బాలికల వెల్ఫేర్ హాస్టల్ నందు సర్వసిద్ధి పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డా.ఎస్.ఎస్.శక్తి ప్రియ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు ఆరోగ్య విస్తరణాధికా రులు టి.నాగేశ్వరరావు, బి.సత్యనారాయణ సంయుక్తం గా తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్‌లో గల బాలి కలకు వున్న అనారోగ్య సమస్యలు తెలుసుకొని మం దులను ఉచితంగా అందచేశారు. విద్యార్థునులకు పలు వ్యాధులు, వాటి నివారణపై అవగాహన కల్పిం చారు. అనంతరం ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా సర్వసిద్ధి పి.హెచ్.సి ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న హెల్త్ మేళాలో బాలికలకు హ్యాండ్ వాష్, రక్త హీనత, పోషకాహారం ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఫ్రైడే, డ్రైడే సందర్భంగా యాంటి లార్వా ఆపరేషన్ నిర్వహించామని హెల్త్ అసిస్టెంట్ బి.ప్రేమ్ కుమార్ తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి.రామలక్ష్మి, హెల్త్‌అసిస్టెంట్ బి.ప్రేమ్ కుమార్, సచివాలయం హెల్త్ సెక్రటరీ డి.బేబీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మారేడు నీవని నేనేరి తేనా..

### శివరాత్రికి ఉపమాక శివాలయం ముస్తాబు

నక్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

జన్మకోశివరాత్రి అంటారు. ఈ నెల 18న శనివారం మహా శివరాత్రికి ఎంతో ప్రత్యేకత వుంది. చాలాకాలం తరువాత మాస శివరాత్రి, శని త్రయోదశి, మహాశివరాత్రి కలిసి రావ డంతో శివభక్తులు ఎంతో ఆనందపడుతున్నారు. మహా శివ రాత్రి రోజు ముక్కంటి పూజలకు శివభక్తులు సమాయత్తమవు తున్నారు. నక్కపల్లి మండలంలోని ఉపమాక ప్రాచీన శివాలయంలో ఆలయ చైర్మన్ చెరుకూరి వెంకటే శ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలో క్యూలైన్లు ఏర్పాటు చేశారు. తెల్లవారు జామును 3.30గం.కు పరమేశ్వరుడికి తొలి అభిషేకం జరుగుతుందని, ఉదయం 6గం.ల నుంచి నవ గ్రహ మండపాల వద్ద శనేశ్వరుడికి తైలాభిషేకాలు, రాత్రి లింగోద్భవకాలంలో త్రినేత్రుడికి ప్రత్యేక అభి షేకాలు జరుగుతాయని ఆలయ అర్చకులు వెలవలపల్లి మహేశ్, సంతోష్ చెప్పారు. నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలో వున్న శ్రీ శివ లింగేశ్వరస్వామి ఆలయం కూడా శివరాత్రి పూజలకు సిద్ధమైందని చెప్పారు.

## శ్రీ చైతన్యలో అలరించిన చిన్నారుల క్రీడోత్సవం



పీఎం పాలెం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

స్థానిక రామ్ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో చిన్నా రుల క్రీడోత్సవాలు ఘనంగా జరిగాయి. ముం దుగా పాఠశాల జోనల్ ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ జ్యోతి జ్యోతి ప్రజ్వలనతో సభను ప్రారంభించి క్రీడా పతకాన్ని ఎగరవేశారు. సభలో ఆమె మాట్లా డుతూ క్రీడల వలన నాయకత్వ లక్షణాలు, క్రమ శిక్షణ, మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం పెంపొందడంతోపాటు మంచి పోటీ తత్వం ఏర్పడుతుం దన్నారు. ఈ క్రీడోత్సవాల్లో భాగంగా పరుగు పందాలు, స్పూన్ అండ్ లెమన్, బాల్ రోల్, హర్డిల్ జంపింగ్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు మెడల్స్ అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు వ్యక్తిగత వికాసం అభివృద్ధి చెందే పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విజేతలకు ఉత్తరాంధ్ర ఎ.జి.ఎమ్. ఎం.వి.సురేష్, పట్టణ ప్రాంతీయ సంచాలకులు వై.ఆసిబాబు, పాఠశాల డైరెక్టర్ సీమ, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు చేసిన ఫ్యాషన్ డ్రిల్ చూపరులను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ డి.నళిని, ఏ.ఓ.మారియా రాజు, ప్రభుత్ పాఠ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతుల ధాన్యం కొనుగోలు చేయాల్సిందే

### ఉభయ గోదావరి జిల్లాల ఎంఎల్‌సి షేక్ సాబ్జి

వి.ఆర్.పురం, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త



రైతులు అందించేచోటల్లా అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి, ఆరు గాలం రెక్కలు ముక్కలు చేసు కొని పండించిన ధాన్యాన్ని గింజ తో సహా ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని, ఉభయ గోదా వరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్ సి షేక్ సాబ్జి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంఎల్‌సి సాబ్జి, వి.ఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, స్థానిక సర్పంచ్ వెట్టి లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య, సిపిఎం రంపచోడవరం జిల్లా కార్య దర్శి బొప్పెన కిరణ్, ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణలతో కలిసి పెద్దమట్టపల్లి గ్రామంలోగల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్ళు జరగక కుప్పలుగా పడిఉన్న ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. బాధిత రైతులతో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించలేకపోతున్న ఈ ప్రభుత్వం, చివరకు రైతులు పండించిన వరి పంటలను సైతం కొనుగోళ్ళు చేయలేకపోవటం సిగ్గుచేటన్నారు. తక్షణమే ధాన్యం కొనుగోలు కేం ద్రాల్లో ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలుచేసి, రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలన్నారు. ఈ పర్యటనలో ఎంఎల్‌సి వెంట సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం నాయకులు చిక్కాల రామారావు, కారం సత్తిబాబు రైతులు పాల్గొన్నారు.

## అడ్వైజరీ కమిటీ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కమిటీ సమావేశం



పీఎం పాలెం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

హుస్సేన్ సాహెబ్, రెవెన్యూ డివిజన్ అధికారి విశాఖ పట్నం వారి అధ్యక్షతన సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెం బర్ అప్రోప్రియేట్ అథారిటీ, అడ్వైజరీ కమిటీ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కమిటీ సమావేశం ఆర్డీఓ కార్యా లయంలో జరిగింది. ఈ సమావేశానికి డా. రమారెడ్డి కమిటీ సభ్యులందరినీ ఆహ్వానించి, ప్రసంగిస్తూ జిల్లా లో ఉన్నటువంటి స్కానింగ్ కేంద్రాలన్నీ తనిఖీ చేసి తగు సూచనలు ఇవ్వడం జరిగిందని, ఈ తనిఖీలు ప్రతీ మూడు నెలలకొకసారి జరుగుతాయని తెలిపారు. ఆర్డీఓ ప్రసంగిస్తూ అన్ని స్కానింగ్ కేంద్రాలు తగిన సమయంలో తనిఖీ చేయాలని, డెకాయ్ ఆపరేషన్స్ క్రమం తప్పకుండా చేస్తూ ఉండాలని ఆదేశిం చారు. ఆడపిల్లల నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం అనే నినాదంతో అవగాహన కలుగ చేయాలని ఐఇసి కార్యక్రమాలు తరచూ అన్ని ప్రాంతాలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డా.ఎన్.రమారెడ్డి, డా.ఉషాప్రసాద్, డా.వందన శశికిరణ్, ప్రజ్ఞాన్‌కుమార్, రామలక్ష్మి, బి.నాగేశ్వరరావు, డా.బి.ఉమాపతి, నీలిమ, కె.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా చాటిన గిరిజన విద్యార్థి చంద్రశేఖర్

అరకులోయ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



యూత్ గేమ్ కౌన్సిల్ ఇండియా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14, 15, 16వ తేదీలలో మూడు రోజులపాటు మధ్య ప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్ నందు జరిగిన రెండవ జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో అండర్-14 టీమ్ జూనియర్స్ విభాగంలో జరిగిన పోటీలలో ఆం ధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ స్పోర్ట్స్ స్కూల్ గిరిజన విద్యార్థి పాంగి చంద్రశేఖర్ జాతీయస్థాయిలో ప్రథమ స్థానంను కైవసం చేసుకున్నాడు. దీంతో చంద్రశేఖర్‌ను అతడి కోచ్ రాజుబాబు, గిరిజన సంఘాలు ప్రజా ప్రతినిధులు తదితరులు అభినందించారు.

## మహిళా పోలీస్‌కు ఘన నివాళి



హుకుంపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

హుకుంపేట మండలం రంగశీల గ్రామానికి చెందిన శెట్టి పూజిత అనే మహిళా పోలీస్ బ్లడ్ కాన్సర్ వ్యాధితో మరణించింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమెను విశాఖ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిం చగా ఆమె చికిత్స పొందుతూ గురువారం రాత్రి మర ణించగా పార్థివ దేహాన్ని శుక్రవారం రంగశీల గ్రామా నికి తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న అరకు శాసనసభ్యులు శెట్టి పాల్గుణ, ఎంపీ గొట్టేటి మాధవి పార్థివ దేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట వైఎస్‌ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తూబురూ ధర్మిత కుటుంబానికి కిడారి పరామర్శ

హుకుంపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



హుకుంపేట మండలం తాడపత్రి గ్రామ పంచాయితీ బోడపుట్టు గ్రామంలో గత మూడు రోజుల్లో కిందట విద్యుత్ స్తంభం పడి మృతి చెందిన తూబురూ ధర్మిత కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ మంత్రి కిడారిశ్రావణ్ కుమార్ శుక్రవా రం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్నిత మరణం చాలా విచారకరమని తీరని లోటు మిగిల్చిందని విచారం వ్యక్తం చేశారు. ధర్మిత మరణానికి నైతిక బాధ్యత ప్రభుత్వమే వహిం చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చిన్నారి మర ణించిందని కనుక చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునఃరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మండల ప్రధాన కార్యదర్శి సిరగాం సూర్యకాంతం రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సాగర సుబ్బారావు అరకు పార్ల మెంట్ అధికార ప్రతినిధిర వెంకటరమణ దారుల సర్పంచ్ పాండురంగ స్వామి హుకుంపేట ఎంపీటీసీ కొమ్మమ్మరమాజీ సర్పంచ్ దేవనరాజు టిడిపి నాయకులు వెంకట్, మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

### 600 మందికి వైద్య సేవలు ఎఎస్‌డిఎస్ డైరెక్టర్ వి.గాంధీబాబు



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లిలోని ఎఎస్‌డిఎస్ స్వచ్ఛంధ సంస్థ కార్యాలయంలో శుక్రవారం అలోక విజన్ ప్రోగ్రం జీసెస్, ఎఎస్‌డిఎస్ స్వచ్ఛంధ సంస్థల ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజ యవంతమైంది. వైద్య శిబిరాన్ని ఎంపిపి కారం లక్ష్మి, స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ పుల్ల య్య, తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఒ ఫణీంద్రలు లాంఛనంగా ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన రోగులు 600 మందికి కంటి వైద్య పరిక్షలు చేపించుకున్నట్లు ఎఎస్‌డిఎస్ సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు ప్రభాతవార్తకు తెలిపారు. వైద్య శిబిరానికి తరలివచ్చిన రోగులకు అలోక విజన్ ప్రోగ్రాం జీసెస్ సంస్థకు చెందిన కంటి ప్రత్యేక వైద్య నిపుణులు ఆధునిక పరికరాలతో, పరీక్షలు నిర్వహించారు. వీరిలో 200 మంది కళ్ళ జోళ్ళను అందించారు. 170 మందికి శాస్త్ర చికిత్స అవసరమైనట్లు గుర్తిం చారు. వారికి శాస్త్ర చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్య చికిత్సల కోసం తరలివచ్చిన రోగులకు పులిహోరా, మంచినీళ్ళ ప్యాకెట్లను అందించారు. అలోక విజన్ ప్రోగ్రాం జీసెస్ బెంగుళూరు బ్రాంచ్‌కు చెందిన సీనియర్ వైద్య నిపుణులు డా.ప్రేంజిత్ మూధిల్‌దీ, డా.పంద్రా ముఖర్జీ, డా.జస్‌బీర్ సింగ్ మరో 11మంది వివిధ కేటగిరిలకు చెందిన వైద్యులు, సిబ్బంది, ఎఎస్‌డిఎస్ సిబ్బంది కల్పనరావు, వెంకటేశ్వర్లు, మడకం రజిని, కో-ఆర్డినేటర్ రవి, రోగులు పాల్గొన్నారు.

## కళ్యాణానికి ముస్తాబైన చరిత్రాత్మక రుద్ర కోటేశ్వర స్వామి ఆలయం

విఆర్ పురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



పవిత్ర శభరి, గోదావరి జీవనదుల చెం తన వెంచేసి ఉన్న ఒడ్డిగూడెం గ్రామం లోని చరిత్రాత్మక శ్రీసతీ పార్వతి రుద్ర కోటేశ్వర స్వామి ఆలయం, మహాశివ రాత్రిని పురస్కరించుకొని నేడు రాత్రి 10.గం.లకు జరుగనున్న శివ పార్వతుల తిరు కళ్యాణానికి ముస్తాబైంది. స్వామివారి కల్యాణం ఆలయ ప్రధాన అర్చకులు సిహెచ్ శివ కామేశ్వర శర్మ వేద మంత్రోచ్ఛరణాలు, భక్తజనుల కోలాహల నడుమ అత్యంత భక్తి పర్వశంతో జరుగనుంది. స్వామివారి తిరు కళ్యాణాన్ని కనులారా వీక్షించటానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రానుండటంతో, దేవాదాయ ధర్మాదాయ శాఖవారు, పాలక మండలివారు ఏర్పాట్లు పూర్తిచేశారు.

**రుద్ర కోటేశ్వర స్వామివారి ఆలయ చరిత్ర ఇలా.......**

ఇక్కడి స్వామివారి ఆలయం కాకతీయులు ప్రతాప రుద్రుడు కాలం నాడు క్రీస్తు శకం 14వ శతాబ్దంలో నిర్మించినట్లు చరిత్ర చెప్తుంది. కాకతీయులకు, గజపతిరాజులకు మధ్య జరిగిన యుద్ధంలో కాకతీయుల రాజులు విజయం సాధించినట్లు చతిత్ర చెప్తుంది. అప్పటి ఆలయం గోదావరి నదిలో ఉండేదని, కాలక్ర మేణ సంభవించిన వరదలకు ఆలయం, గోదావరినదీ గర్భంలో కలిసిపోయింది. దీంతో ప్రతాప రుద్రు లు పవిత్ర శభరి, గోదావరి జీవనదుల చెంతన వడ్డిగూడెం వద్ద గోదావరి ఒడ్డునే శివలింగం ప్రతిష్ఠ గాచించి, శ్రీ సతీ పార్వతిరుద్ర కోటేశ్వర స్వామిగా నామకరణం చేశారని, ఇక అప్పటి నుండి ఆల యాన్ని అంచెలంచలుగా అభివృద్ధిచేసి, శ్రీ సతీ పార్వతి రుద్రకోటేశ్వర స్వామివారి తిరు కళ్యాణాన్ని వైభోపేతంగా ప్రతీ ఏటా జరుపుతున్నారు. చరిత్రాత్మక ఇక్కడి ఆలయంలో జరిగే సతీపార్వతి రుద్ర కోటేశ్వర స్వామివారి తిరు కళ్యాణాన్ని తిలకించటం అదృష్టంగా భక్తులు భావిస్తుంటారు.

## అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండండి

### సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండర్ దేవేంద్ర నాయుడు



చింతపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

గిరిజనులు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని జి/234 బిఎన్‌సిఆర్ పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దేవేంద్ర నాయుడు అన్నారు. శుక్రవారం మండలం లోని అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధి, మెట్ట వీధి గ్రామంలో సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో సివిక్ చర్య కార్యక్రమం (సివిక్ యాక్షన్ ప్రోగ్రాం) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న సిపిఐ మావోయిస్టులకు దూరంగా ఉండాలన్నారు. అటు వంటి వారు ఎవరైనా గ్రామాలకు వస్తే వారిని ఆదరించడం, భోజనాలు పెట్టడం వంటివి చేస్తే చట్ట రీత్యా నేరమన్నారు. గంజాయి పంటలు మాని సంప్రదాయ పంటలపై దృష్టి సారించి అధిక లాభాలు ఆర్జించాలన్నారు. అమాయక గిరిజనులు మధ్యవర్తుల మాటలు నమ్మి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశపడి గంజాయి విక్రయాలు, రవాణాలకు పాల్పడి బంగారు భవిష్యత్తును జైలు పాలు చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. గ్రామాలలో నాటు సారా విక్రయాలు జరిపితే వాటిని నిర్మూలించవలసిన బాధ్యత గ్రామస్తులపై ఉందన్నారు. నాటు సారా సేవించడం వలన ఒళ్ళు గుల్ల చేసుకోవడమే కాకుండా అనవసరపు తగాదాలతో కుటుంబాలకు, భార్య, పిల్లలకు దూరం కావలసి వస్తుందన్నారు. అనంతరం గ్రామస్తులకు దుస్తులు, యువతకు వాలీబాల్ కిట్లు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణం చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్న వైకాపా ప్రభుత్వం : గిడ్డి ఈశ్వరి



చింతపల్లి ఫిబ్రవరి17 ప్రభాతవార్త

మైనింగ్ ఉన్న ప్రాంతాలకు తప్ప మిగతా ప్రాంతాలకు రహదారుల నిర్మాణం చేపట్టడంలో వైకాపా ప్రభు త్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెదేపా పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. మండలంలోని కొమ్మంగి పంచాయితీ ఉరిసింగి కొత్తూరు గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి ఆ పార్టీ పాడేరు నియోజక వర్గం పరిశీలకుడు రాజమండ్రి నారాయణతో కలసి విచ్చేసిన ఆమె సమావేశాన్ని ఉద్దేశించి మాట్లా డుతూ మాట తప్పను మడమ తిప్పను అనే నినాదంతో గిరిజన పక్షపాతిగా చెప్పుకునే వైకాపా ప్రభుత్వం బాక్సైట్ 97 జీవోను రద్దు చేశామని ప్రగల్భాలు పలుకుతూనే మరోపక్క గిరిజనులకు నష్టం కలిగించే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు చాప కింద నీరులా అనుమతులు మంజూరు చేయడం ఈ ప్రాంత ప్రజలపై వైకాపా ప్రభుత్వానికి ఉన్న సవతి ప్రేమను తేటతెల్లం చేస్తుందన్నారు. పాడేరు కనెక్టివిటీ పేరిట రహదారుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న వైకాపా సర్కారు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన కొమ్మంగి, ఎర్ర బొమ్మల, అంజలి శనివారం, తమ్మంగుల రహ దారుల నిర్మాణాలను అర్థంతరంగా నిలిపివేయడానికి కారణమేమిటో ప్రజలకు సమాధానం చెప్పాల న్నారు. పెద్దగెడ్డ నుండి కొమ్మంగి వరకు కోటి 80 లక్షల రూపాయల నిధులతో తెదేపా ప్రభుత్వం మం జూరు చేసిన రహదారి నిర్మాణ పనులను గుత్తేదారు మరణించాడని ఆ నిర్మాణ పనులను పూర్తి చేయక పోవడం దుర్మార్గమన్నారు. నమ్మి అధికారమిచ్చిన ప్రజలను నమ్మకద్రోహం చేసి ఇబ్బంది పెడుతున్న వైకాపా ప్రభుత్వం నిత్యవసర ధరలు మొదలు అన్నింటినీ పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచిందన్నారు. బటన్ నొక్కి డబ్బులు జమ చేస్తున్నామంటూనే కుడిచేతితో వేస్తూ, ఎడమచేత్తో దోచుకుంటుందని ఆమె విమర్శించారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పుకుంటున్న వైకాపా నిన్న విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రి నుంచి అల్లూరి జిల్లా కుమడ గ్రామానికి చెందిన శిశువు మరణించి అంబులెన్స్ సమకూర్చక పోవడంతో మృత శిశువును పట్టుకుని తల్లిదండ్రులు స్కూటీపై సుమారు 120 కిలోమీటర్లు ప్రయాణించిన దురదృష్టకర సంఘటనకు ఈ ప్రభుత్వం గిరిజనులకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి గబ్బాడి సింహాచలం, అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, లక్ష్మణరావు, వెంగళయ్య, ఆనంద్, ఖాసిం వలి, ఆంద్రాబు, లక్ష్మణ్, శ్రీధర్, రాము, అప్పారావు, గణపతి, బాకూరి కృష్ణంరాజు, మంగు, నాగేశ్వరరావు గ్రామ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి.సుదర్శన్ చల్లంగి సురేష్‌బాబు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, సేవా మిత్రలు, బూత్ కన్వీనర్లు పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ ఉత్తరాంధ్ర నాయకుల సమావేశం

పద్మనాభం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం పెంట గ్రామ పంచాయితీలో ఎస్సీ కాలనీలో శుక్రవారం అంబేద్కర్ జగజ్జీవన్ రావ్ విగ్ర హాల దగ్గర ఎమ్మార్పీఎస్ ముఖ్య సమావేశం ఏపీ ఎమ్మార్పీఎస్ ఉత్త రాంధ్ర మాదిగ దం డోరా వ్యవస్థాప నాయకులు దేవరపల్లి గణేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశంలో ఏపీ ఎమ్మార్పీ ఎస్ ఉత్తరాంధ్ర జిల్లాలలో ఉన్న ప్రతి మండలాల వారీగా గ్రామ కమిటీలు వేయుటకు నిర్ణయించినట్లు తెలిపారు. ఎమ్మార్పీ ఎస్ నాయకులు కింతాడ దేవుడు ఎమ్మార్పీఎస్ మహిళా నాయకురాలు దేవరపల్లి రవణమ్మ, మండల నాయకులు నిమ్మ కాయల ఆదిలక్ష్మి నిమ్మకాయల నర్సింగ్‌రావు మండల నాయకులు అప్పారావు అతిథులుగా పాల్గొన్నారు.

## గూడెంరాజును పరామర్శించిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి కోరాడ



భీమునిపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పరిధి భీమిలి రూరల్ మండ లం టి.నగరపాలెంలో ప్రమాదంలో కాలు విరిగి పోయిన కుప్ప రమణ, గూడెంరాజును వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన పిమ్మట నగదు సహాయం చేసిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనై జింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు వారితోపాటు విశా ఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి భీమునిపట్నం రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ డి.ఎ.ఎన్.రాజు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, టీ.నగర్‌పాలెం మాజీ సర్పంచ్ పొట్నూరు రాము, సీనియర్ నాయ కులు తమ్మిన రాము, మాజీ ఎం.పి.టి.సి.చిట్టిబాబు, పల్ల రామారావు మండలనాయకులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలి : ఆర్.జె.డి.జ్యోతికుమారి

భీమునిపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి క్రీడలను చదువులో సమా నంగా తీసుకుని రాణించాలని గొప్ప క్రీడా కారులు కావాలని విద్యాశాఖ ఆర్.జె.డి. జ్యోతి కుమారి కోరారు. శుక్రవారం స్థానిక సెయింట్ ఆన్స్ గ్రౌండ్‌లో రాష్ట్ర స్థాయి ఖోఖో జట్ల ఎంపిక పోటీలను ఆమె ప్రారంభించారు. స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సి.హెచ్.వెంకట రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పోటీలను ప్రారంభిస్తున్నట్లు జ్యోతికుమారి ప్రక టించారు. డి.ఈ.ఓ. చంద్రకళ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థులు ఎంచుకున్న క్రీడల్లో రాణించే విధంగా కష్టపడాలన్నారు. క్రీడలతో విద్యార్థులు ఆరోగ్య ఆనందం పొందుతారన్నారు. డి.ఇ.ఓ. చంద్రకళ మాట్లా డుతూ రాష్ట్రస్థాయి జట్టులో స్థానం సంపాదించి జాతీయ స్థాయిలో పోటీలు వెళ్లేందుకు విద్యార్థులు మంచి వాతావరణంలో నిర్వహించాలన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా జిల్లా కార్యదర్శి సిహెచ్ వెం కటరెడ్డి మాట్లాడుతూ 13 జిల్లాల నుండి 400 మంది క్రీడాకారులు జిల్లా జట్టులో స్థానాలకు పోటీ పడుతున్నాయని అన్నారు. మూడు రోజులు పోటీలు నిర్వహంచి జట్టును ఎంపిక చేస్తామన్నారు. అడిష నల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటరు బి.శ్రీనివాసరావు, వైస్ డి.ఇ.ఓ.గౌరీ శంకరరావు, సెంటెన్స్ పాఠశాల కో-ఆర్డినేటర్ ట్రైస్ మేరి, డైట్ ప్రిన్సిపాల్ యు.మాణిక్యం నాయుడు, జిల్లా పి.ఇ.టి.లు కె.సతీష్, ఆర్. శేఖర్, బి.కిరణ్ కుమార్, ఎన్.శ్రీనివాసరావు, శ్యామల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ముందుగా సెంటెన్స్ విద్యార్థులు, ప్రకృతి విద్యార్థులు స్వాగత, శివతాండవం డాన్స్ ప్రదర్శించారు. ఆర్‌జెడి జ్యోతి కుమారి, డి.ఇ.ఓ.చంద్రకళకు సెంటెన్స్ విద్యార్థులు బ్యాండ్‌తో స్వాగతం తెలిపారు. మొదటి మ్యాచ్ ప్రకాశం జిల్లా, శ్రీకాకుళం జిల్లా జట్లకు నిర్వహించారు.

## జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ సొంత్యాం విద్యార్థుల ప్రతిభ



ఆనందపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో సొంతి హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరి చారు. ఈనెల 14న విశాఖ జీవీఎంసీ పరిధి లో చినవాల్తేర్‌లో కేడీపీఎం హైస్కూల్ ఎగ్జి బిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్లో సొం త్యాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నలుగురు రెండు ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగిం ది. వీటిలో ఒక ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది. రాష్ట్రస్థాయికి ఎంపిక అయి న విద్యార్థులు వై.సాయి, జి.ప్రకాష్ పాల్‌లను ప్రధానోపాధ్యాయులు కె.వి.సుబ్బారావు సైన్సు ఉపా ధ్యాయులు సిహెచ్ నరసింహ, పీ.జయశ్రీ రాణి, గ్రామ వైఎస్‌ఆర్సిపి సీనియర్ నాయకులు లెంక రాం బాబు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్, స్కై మార్షల్ ఆర్ట్స్ విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు బొద్దపు బంగార్రాజు అభినందించారు. ఈ సందర్భంగా లెంక రాంబాబు మాట్లాడుతూ పాఠశాల నుంచి విద్యా ర్థులు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక కావడం చాలా ఆనందకరమైన విషయం మీరందరూ కూడా ఇంకా మంచి ప్రదర్శన ఇచ్చి జాతీయ స్థాయి ప్రదర్శకు ఎంపిక కావాలని మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా మీకు అండగా ఉంటామని తెలియజేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థు లకు. పి.జయశ్రీరాణి, హిందీ టీచర్ పద్మ నగదు బహుమతి అందించారు. యువ నాయకులు స్కై మార్షల్‌ఆర్ట్స్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా మెంబర్ బొద్దపు సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీర సైనికులకు ఘన సత్కారం

భీమునిపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



గుడివాడ వాస్తవ్యులు వీర సైని కులు హెడ్ కానిస్టేబుల్ చిల్ల అప్పారావు బి.ఎస్.ఎఫ్ నుండి ఎ.సి.పి హవాల్దార్ సరగడ నర్సింగరావు 19 ఆర్మోడ్ రెజి మెంట్ నుండి ఫిబ్రవరి మాసం లోనే పదవీ విరమణ (ఇద్దరూ 22సం.లు దేశరక్షణలో నిమ గ్నం) అయ్యి సురక్షితంగా రావ టం ఆనందదాయకం మని ఈ ఇద్దరికి ఉత్తరాంధ్ర నామినేటేడ్ సహాయ కార్యదర్శి సి.పి.రెడ్డి పూలమాల, శాలువా వేసి వరుసగా సహాయ కార్యదర్శి ఎస్.వి అప్పారావు, అడ్వైజర్ ఎస్.ఎమ్ బాబు అలంకరించారు. పిదప భారత మాతాకీ జేజేలు, వీర సైనికుడుకీ జేజేలు పలుకుతూ ప్రజలు కొనియాడారు. అనంతరం ఎ.పి మాజీ సైనికులు హక్కుల పోరాట సమితి ఆర్గనైజర్ సెక్రటరీ చిల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏది ఏమైన ఒకే గ్రామంలో ఇద్దరు వీర సైనికులు దేశ రక్షణ విభాగంలో పనిచేసి సురక్షితంగా రావటం వారి వారి కుటుంబీకులు, ఉత్తరాంధ్ర వీర సైని కులు, గ్రామ పెద్దలు వగైరాలు నీరాజనం పలకటం అద్భుతం అని ప్రశంసించిస్తూ ఇక ప్రతి చిన్న చిన్న పల్లెల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలు జరిగేటట్టు ప్రసారం చేయాలని గౌరవనీయులైన విలేకర్లకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాలలో కుటుంబ సభ్యులతో పాటు ఉత్తరాంధ్ర నామినేటేడ్ సహాయ కార్యదర్శి జి.సూరి బాబు, చిల్ల సురేష్, దెక్కత విజయ్, జోగ ప్రభాకర్, ఉత్తరాంధ్ర నామినేటేడ్ అడ్వైజర్ కె రవిశేఖర్, గుజ్జు ఈశ్వర్రావు, చిల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ టెక్ సమ్మిట్ విజయవంతం

7వపేజీ తరువాయి

రియాద్, సియోల్, టోక్యో, రోమ్, పారిస్, న్యూయార్క్, మెల్‌బోర్న్, బీజింగ్, లండన్, టోక్యో, న్యూఢిల్లీతో సహా జి20 దేశాలలో గ్లోబల్ టెక్ సమ్మిట్ సిరీస్ ఈవెంట్‌లు నిర్వహించామని తెలిపారు. గ్లోబల్‌టెక్ సమ్మిట్ సిరీస్ అనేది జి-20 ప్రాయోజిత టెక్ ఈవెంట్‌ల సిరీస్‌లలో భాగంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇది టెక్నాలజీలో లేటెస్ట్ ట్రెండ్స్ డెవలప్‌మెంట్ గురించి చర్చించడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆలోచనాపరులు, ఆవిష్కర్తలు వ్యవస్థాపకులను ఒకచోట చేర్చుతుందని చెప్పారు. నూతన ఆవిష్కరణలు, పరస్పర సహకారం, పరిశ్రమల వృద్ధిని వేగవంతంచేయడానికి ఉద్దేశించిన కన్వర్జెంట్ టెక్నాలజీల సిరీస్ అని శ్రీనుబాబు తెలిపారు. ఆలోచనలను పంచుకోవడానికి, ఇతరుల నుండి నేర్చుకునేందుకు, లైఫ్‌టైమ్ సహకారం అందించే ఒక వ్యవస్థని నిర్మించే ప్లాట్‌ఫాం అని వివరించారు. గ్లోబల్ టెక్ సమ్మిట్ రెండోరోజు పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడారు.

### డెయిరీ డెవలప్‌మెంట్ రంగం

పాల ఉత్పత్తిని పెంచడం, పాల నాణ్యతను మెరుగుపరచడంలో సాంకేతికత కీలకపాత్ర పోషించింది. మానవ ప్రమేయం లేకుండా ఆవులను, పాలుపితికే యంత్రాలను ఉపయోగించడం వల్ల కూలీల ఖరుచులు తగ్గడం, సమయం ఆదా అవుతోంది. ప్రాసెసింగ్,ప్యాకేజిగ్ టెక్నాలజీలో పురోగతి పాలు, ఇతర పాల ఉత్పత్తుల యొక్క షెల్ఫ్ జీవితాన్ని పొడిగించింది. వాటిని వినియోగదారులకు మరింత అందుబాటులోకి తీసుకొచ్చేలా చేసింది.

### ఫిషరీష్ రంగం

చేపలను పట్టడం, ప్రాసెస్ చేయడం, మార్కెట్ చేయడం వంటి వాటిని అందుబాటులోకి వచ్చిన సాంకేతికత విప్లవాత్మకంగా మార్చిందని.సోనార్ టెక్నాలజీ, జిపిఎస్, శాటిలైట్ ఇమేజింగ్‌లో పురోగతి మత్స్యకారులు చేపలను గుర్తించి పట్టుకోవడంలో సహాయపడింది.చెరువులలోచేపల పెంపకంతోకూడిన ఆక్వాకల్చర్ వల్ల సముద్ర ఆహారానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో సహాయపడింది.ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, టెక్నాలజీ అభివృద్ధి వల్లచేపల ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా రవాణా చేయడం, మార్కెట్ చేయడం సాధ్యపడింది.టెక్నాలజీని వాడుకోవడం వల్ల పశుపోషణ, పాడిపరిశ్రమ అభివృద్ధి, చేపల పెంపకం రంగాలలో ఉత్పాదకత, సామర్థ్యాన్ని పెంచాయి. జంతుసంక్షేమాన్ని మెరుగుపరిచాయి. పర్యావరణ ప్రభావాలను తగ్గించి, ఆహారభద్రతను మెరుగుపరిచాయి. వ్యవస్థాపకులు, చిన్న వ్యాపారులకు కొత్త అవకాశాలను సృష్టించారు.

### పబ్లిక్ ఫండింగ్-జనరిక్ ఔషధాలు

సమ్మిట్‌లో వైద్య ఆరోగ్య రంగంపై ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ టి.వి.నారాయణ మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా చాలామంది ప్రజలు చికిత్సలు, ఔషధాల అధిక ధరలతో ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా ఆరోగ్యబీమా లేనినిరుపేద ప్రజలు వైద్య సేవలకు దూరం అవుతున్నారు.ఈ కారణాలు అకాల మరనానికి దారితీస్తాయి. పరిశోధన, అభివృద్ధితో సహ ఔషధం యొక్క అధికధరకు అనేక కారణాలు ఉన్నాయి. ఖర్చులు, మార్కెటింగ్ ఖర్చులు, పేటెంట్‌రక్షణలు వంటివన్నీ ఔషధాలు తక్కువ ధరలో లభిస్తున్నాయి. ఇవి పేదలకు చేరాలి. పబ్లిక్ ఫండింగ్ ద్వారా కొత్త ఔషధాల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం మరొక పరిష్కారంగా కనిపిస్తోంది. ఇది పరిశోధన, అభివృద్ధి ఖర్చులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో పారదర్శకత, పోటీని పెంపొందించే విధానాలకు, అలాగే షధాల ధరలు న్యాయంగా, సహేతుకంగా ఉండేలా చర్యలు తీసుకోవడానికి కూడా మేము మద్దతుఇవ్వాలని ఇండియన్ ఫార్మామస్యూటికల్ అసోసియేషన అధ్యక్షుడు డాక్టర్ టివి.నారాయణ అన్నారు.

## పంచాయితీ స్థలాల కబ్జా... కబ్జాలకు అండగా పంచాయితీ

7వపేజీ తరువాయి

ప్రాంతాల కబ్జాదారులు ఏకంగా ఇల్లులు నిర్మించుకుంటున్నారు. పంచాయితీలోని కొన్ని కమ్యూనిటీ స్థలాల్లో ఇది పంచాయితీ స్థలం ఎవరు ఆక్రమించిన చట్టరీత్యా శిక్షార్హులు అనే బోర్డులు పెడుతున్నారు.కబ్జాదారులు ఈ బోర్డులు ఏకంగా పీకేసి స్థలాలు కబ్జాచేసి కొంతమంది అమ్మేస్తుండగామరికొంతమంది అమ్మకానికి సిద్ధం చేస్తున్నారు. ఈ కబ్జాదారులను పంచాయితీ భుజస్కందాలపెమోస్తూ లక్షల రూపాయలు దోపిడీచేస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఊరుబాబోగులగురించి ఆలోచించాల్సిన పంచాయితీ ఊరుసర్వనాశనానికి అడుగులు వేస్తూ డబ్బు సంపాదనేప్రధాన ధ్యేయంగా పంచాయితీ అడుగులు వేయడం సిగ్గుచేటు. పాయకరావుపేటలో గజం స్థలం 10వేల నుంచి 30వేల వరకూ ఆయాప్రాంతాలను బట్టిధర పలుకుతోంది. మెయిన్‌రోడ్ మీదఅయితే సుమారు 80వేల నుంచి లక్ష రుపాయల వరకూ ధర పలుకుతుంది. గత20 ఏళ్ళకాలంలోపంచాయితీలో వందల ఎకరాలు పంటభూములు లేఅవుట్లగా మార్చారు. ఈ లేఅవుట్లగా మార్చినస్థలాల్లో ఎకరాకు 5 నుంచి 10సెంట్ల వరకూ కమ్యూనిటీస్థలాలు నిమిత్తం లేఅవుట్‌దారుపంచాయితీకి కేటాయించారు. ఈ స్థలాల్లో నిబందనల ప్రకారం పంచాయితీ లేఅవుట్‌దారినుండి రిజిస్ట్రేషన్ చేయించుకోవలసి ఉండగా ఆ పనిచేయలేదు. పంచాయితీ కనీసం కమ్యూనిటీ స్థలాల్లో పంచాయితీ స్థలాలు అనిబోర్డులైనా వేసింది అంటే నూటికి 10స్థలాల్లోమాత్రమే బోర్డులు వేసింది. పంచాయితీ లేఅవుట్ అప్రూవల్ చేసిన వారిలో ఎక్కడ పంచాయితీకికేటాయించారో పంచాయితీకే తెలియకపోవడం విచిత్రం. ఈ నేపధ్యంలో గుట్టుచప్పుడు కాకుండా కొంతమంది స్థలాలు ఆక్రమించుకుని ఇల్లు కట్టేసుకుంటుండగా మరికొంతమంది పంచాయితీల్లోరికార్డులు తారుమారుచేసి పంచాయితీ స్థలాలు అమ్మివేస్తున్నారు. ముందు పంచాయితీ లేఅవుట్ అప్రూవల్ కోసం ఒకప్లాన్ తయారుచేసి నిభందనల ప్రకారం పంచాయితీకి స్థలంకేటాయించి లేఅవుట్ అప్రూవల్ చేసుకుంటున్నారు. మళ్ళీ కొద్దిరోజులకు పంచాయితీ అధికారులకులక్షలు ఎరచూపి మొదట అప్రూవల్ చేయించిన ప్లాన్ కాగితాన్ని మార్చేసి కమ్యూనిటీస్థలం లేకుండా మరోప్లాన్ అప్రూవల్‌చేసి గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్నారు. ఇలా రకరకాలుగాపంచాయితీ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయి. ఈ పంచాయితీ స్థలాలు కబ్జాపై గతంలో కొంతమంది ఉద్యమాలు చేసిన విషయం కూడా తెలిసిందే. ఈ నేపధ్యంలో అప్పట్లోనేకొన్ని పంచాయితీ స్థలాలకు ఇది పంచాయితీ స్థలం అంటూ బోర్డులు వేశారు. ఈ బోర్డులు వేసిన పంచాయితీ స్థలాలను సైతం కబ్జాదారులు వదలడంలేదు. బోర్డులు పీకేసి మరీస్థలాలను కబ్జా చేస్తున్నారు. సుమారు 10 ఏళ్ళక్రితం రాజుగారి బీడు వెనుకవైపు సర్వేనెంబరు 184, 185లో సుమారు మూడుఎకరాలకు పైగా స్థలం లేఅవుట్ చేయబడింది.పినారాయణమూర్తి, యాళ్ళ రామారావులు ఈ స్థలం లేఅవుట్‌చేశారు. ఇందులో సుమారు200 గజాల స్థలం పంచాయితీకి కేటాయించారు. ఈ స్థలంలో పంచాయితీ సిమెంట్ ఫోల్సువేసి ఇది పంచాయితీ స్థలం అంటూ బోర్డుకూడా అమర్చింది. ఈ ప్రాంతంలో ఇటీవలగజం స్థలం 12 నుంచి 15వేల వరకూ ధరపలుకుతుంది. ఈ కమ్యూనిటీస్థలంలో కొంతమంది తమ అసులు స్థలం కలుపుకుని కబ్జాచేశారు. ఈ కబ్జాదారులకు పంచాయితీ స్థలం వెనుకక్కకోసు స్థలం ఉంది. ఈకోసు స్థలం ముందు ఉన్న పంచాయితీ స్థలం కబ్జాదారులు కలిపేసుకుని అందంగా తయారుచేసి అమ్మకానికి సిద్దంచేశారు. పంచాయితీ స్థలం ముందు రోడ్డుకూడా ఉండటంతో ఈ స్థలంనకు మరింత గిరాకీ పెరిగింది. ఇందులో భాగంగా పంచాయితీ స్థలంలోఇది పంచాయితీ స్థలం అన్న బోర్డును కూడా పీకేశారు. అంతేకాక నీటితో పెద్దగొయ్యగాఉన్న పంచాయితీ స్థలం శుభ్రంగా మట్టివేసి కప్పేసి కబ్జాచేసేశారు. పంచాయితీ స్థలంలోబోర్డుపీకేసి స్థలం ఆక్రమించడంపై ఆప్రాంతానికి చెందిన సురేష్‌అనేవ్యక్తి పంచాయితీకి రెండుసార్లు పిర్యాదుచేశారు. దీంతో పంచాయితీఅధికారులు ఫిర్యాదుదారుని బాధ తట్టుకోలేకఒకసారి వచ్చి బోర్డును పీకేసిన స్థలంలో తిరిగి ఇది పంచాయితీస్థలం అంటూ మరోబోర్డువేశారు. వేసిన రెండు రోజులకే మళ్ళీ ఆ పంచాయితీ బోర్డును కబ్జాదారులు పీకేశారు.పంచాయితీ అధికారులు మళ్ళీ బోర్డువిషయం పట్టించుకోలేదు. పంచాయితీ అధికారులుఈ కబ్జాదారులతో కుమ్మక్కై నందువల్లే ఈకబ్జాకు గురైన స్థలంలో పీకేసిన పంచాయితీ స్థలంబోర్డును తిరిగి వేయలేదని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పాయకరావుపేటలోకోట్లాది రూపాయలు విలువచేసే స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి. మళ్ళీ ఇప్పుడు సర్వేనెంబర్184, 185లలో కబ్జాకు గురైన స్థలం విలువ 5 లక్షలపైనే ఉంటుందని అంచనా. పంచాయితీఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పాయకరావుపేటలో కబ్జాకు గురైన స్థలాలన్నీ గుర్తించిఈ కబ్జాదారులు పంచాయితీ లేఅవుట్లు మార్పు చేసిన విషయం గుర్తించి తక్షణమే చర్యలుతీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా సర్వేనెంబర్ 184, 185లలో కబ్జాకు గురైనస్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని ఆ స్థలంలో పంచాయితీ బోర్డు ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## సి అండ్ డి వ్యర్థాలను తొలగించండి

7వపేజీ తరువాయి

ఉంచాలని, ఆ ప్రాంతంలో పిచ్చి మొక్కలు తొలగించి, సుందరీకరణ కొరకు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని, కాపులుప్పాడ యార్డులో రాక్ పేకర్స్ నివాసం ఉంటున్నారని వారిని వెంటనే ఖాళీ చేయంచాలని, ఇక్కడ ఉన్న 'వే బ్రిడ్జి'ను ఆధునీకరించాలని, హై ఓల్టేజి వలన వే బ్రిడ్జిలో అప్పుడప్పుడు సాంకేతిక ఇబ్బందులు వస్తున్నందున ఇపిడిసిఎల్ వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని, 15వ ఆర్థిక సంఘం నిధులతో ఆమోదించిన పార్క్‌ను త్వరితగతిన ఆధునీకరించి అభివృద్ధి చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. అనంతరం ఇస్కాన్ టెంపుల్, సాగర్‌నగర్, గుడ్లవానిపాలెం, సీత కొండ వ్యూపాయింట్, ఎయు ఇన్ గేటు వద్ద జరుగుతున్న ఇంజనీరింగ్ సుందరీకరణ పనులను పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో ఇంజనీరింగ్ పనులు సరిగ్గా నిర్వహించకపోవడంపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జి-20 సదస్సుకు వ్యవధి తక్కువ సమయం ఉన్నందున పనుల్లో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎల్జి శాస్త్రి, డిడిహెచ్ ఎం.దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఎఎంఒహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, డిఇఇ, సహాయక ఇంజనీర్లు, ప్రజా ఆరోగ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి కాదు ఉనికినే కోల్పోయే స్థితిలో తెదేపా

7వపేజీ తరువాయి

వ్యవధిలోనే ఇద్దరు హృద్రోగులకు విజయవంతంగా గుండె మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించిన పూణేలోని ఏఐసీటీఎస్ (ఆర్మీ ఇన్సిస్ట్యూట్ ఆఫ్ కార్డియో థోరాసిక్ సైన్స్) వైద్యులు సేవలు గర్వకారణమని అన్నారు. ఈ సంస్థ అందించే అధునాతన వైద్య సదుపాయాలు సైనికులకు వారి కుటుంబ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయని అన్నారు.

## ప్రణాళిక విభాగపు స్పందనలో 10 ఫిర్యాదులు

7వపేజీ తరువాయి

వరకు వివరణ అడిగి ఫిర్యాదులు పరిస్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్లు సంధ్య రత్నకుమార్, నరేంద్రనాధ్ రెడ్డి, కె పద్మజ, ఎసిపిలు, టిపిఒ, టిపిఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సముద్రం ఒడ్డుకు కొట్టుకువచ్చిన మృతదేహం



ఎస్.రాయవరం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండలంలోని బంగారమ్మ పాలెం గ్రామంలో సముద్ర తీరంవద్ద గురువారం రాత్రి కొట్టుకువచ్చిన మృదేహాన్ని గుర్తించిన గ్రామస్తులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు మృతుడు పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామానికి చెందిన గారలంక కార్తీక్‌గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడు నక్కపల్లిలో గల హెటరో మందుల పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్నాడని 15న డ్యూటీకి వెళ్తున్నట్టు చెప్పి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు వెతుకుతుండగా గురువారం సముద్రపు ఒడ్డుకి మృతదేహం కొట్టుకు వచ్చిన నేపథ్యంలో సమాచారం అందించామని స్థానిక పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంసభ్యులకు అప్పగించామని తెలిపారు.

## మత్స్యగుండంలో జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర పూజలు

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మహాశివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన హుకుంపేట మండలం మఠంలోని మత్స్యంగుండాన్ని దర్శించుకున్నారు. అక్కడ పార్వతీ పరమేశ్వరులకు, మత్స్యలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీ చైర్పర్సన్ సుభద్రకి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లపై ఆరా తీశారు. శివరాత్రి మహెూత్సవం ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని సుభద్ర వెల్లడించారు. మహాశివరాత్రి వేడుకలు మత్స్యగుండంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆ భగవంతుని నామస్మరణలో ఉంటే మనసు చాలా ప్రశాంతంగా ఉంటుందని ఆమె తెలిపారు. మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక చింతన ఒకటే సరైన మార్గమని సుభద్ర పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



శిశువు మృతదేహంతో 120 కిలోమీటర్లు స్కూటీపై తీసుకువచ్చిన హృదయ విధారకరమైన ఘటన వివిధ ప్రచార, సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించారు. శుక్రవారం అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం కుమడ గ్రామంలో విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ లీల ప్రసాద్, డిస్టిక్ టీబి కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ టి.విశ్వేశ్వరనాయుడు బాధిత కుటుంబాలను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ శిశువు మృతదేహం120 కిలోమీటర్లు స్కూటీపై తీసుకురావడం హృదయం కలచివేసిందని, ఇటువంటి సంఘటనలు గిరిజన ప్రాంతంలో జరగడం చాలా బాధాకరమని, ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చర్య తీసుకుంటామని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపడతామని అన్నారు. ఇది ఇలా ఉండగా మృతి చెందిన శిశువు తల్లిదండ్రులు చెండ మత్స్యరాజు, మహేశ్వరి దంపతులు కుటుంబ సభ్యులు, 15 రోజుల శిశువు మృతికి కారణం ముమ్మాటికి వైద్య శాఖ నిర్లక్ష్యమని ఆరోపిస్తున్నారు. ఈనెల రెండో తారీఖున పాడేరు ఆసుపత్రిలో జన్మించడం జరిగిందని, శిశు ఆరోగ్య పరిస్థితి బాగోలేదని చెప్పి విశాఖ కేజీహెచ్‌కు తరలించి అక్కడ సరైన వైద్యం అందించకపోవడం వల్లే శిశువు మృతి చెందడం జరిగిందని, సరైన వైద్యం అందించకపోవడమే కాక మృతి చెందిన శిశువు స్వగ్రామానికి తరలించడానికి అంబులెన్స్ కొరకు కేజీహెచ్ ఎస్టి సెల్లును సాంప్రదించగా ఐదు సంవత్సరాల లోపు పిల్లల మృతి చెందితే అంబులెన్స్ ఇవ్వడం కుదరదని, ప్రైవేట్ వాహనంలో లేదా సంచిలో మూట కట్టి బస్సులో వెళ్ళిపొండి అని చెప్పడం తో పాటు గత్యంతరం లేక ప్రైవేట్ వాహనంలో తీసుకువచ్చే స్తోమత లేకపోవడంతో చేసేది ఏమీ లేక స్కూటీపై విశాఖ నుంచి పాడేరు వరకు 120 కి.మీ తీసుకొచ్చామన్నారు. విషయం తెలుసుకున్న అధికారులు పాడేరు నుంచి కుమడ వరకు వాహనాన్ని ఏర్పాటు చేసి పంపించడం జరిగిందని అన్నారు. ఇటువంటి సంఘటనలు తరచూ జరుగుతున్నప్పటికీ విశాఖ కేజిహెచ్ ఎస్టి సెల్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు గాని స్పందించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. గతంలో అనేకమంది గిరిజనులు ఇటువంటి సంఘటనలు ఎదురైనప్పుడు బస్సుల్లో, సొంత వాహనాల్లో శిశు మృతదేహం తరలించిన సంఘటనలు అనేకం అని గుర్తు చేశారు. ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకూడదని కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్వీఎస్ రమేష్, పంచాయితీ కార్యదర్శి గోపి, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుముడలో రక్షిత మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించిన జెడ్పీ చైర్‌పర్సన్

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం కుమడ గ్రామంలో నూతనంగా నిర్వహిస్తున్న రక్షిత మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర శుక్రవారం పరిశీలించారు. జిల్లా పరిషత్ నిధులు రూ.10.9 లక్షలతో నిర్మితమవుతున్న ఈ ట్యాంకు నిర్మాణం పూర్తయితే పంచాయతీ ప్రజలకు సురక్షిత తాగునీరు అందే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు నాణ్యత, ఏ దశకు చేరుకున్నయన్న విషయాలను సుభద్ర పరిశీలించారు. సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుభద్ర మాట్లాడుతూ కుమ్మడు పంచాయతీ గ్రామ ప్రజల అవసరాల కోసం ఇక్కడ సర్పంచ్ మఠం ముక్తమ్మ, వైఎస్సార్సీపీ నాయకులు భాస్కర్, ఎంపిటిసి రాములమ్మ, గ్రామ ప్రజల వినతి మేరకు ఇక్కడ రక్షిత మంచినీటి ట్యాంక్ మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ప్రజల అవసరాలను తీర్చడమే ధ్యేయంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఒకపక్క సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూనే మరోపక్క మౌలిక సదుపాయాల కల్పనకు ఈ ప్రభుత్వం కృషి చేస్తునడానికి సాక్ష్యం ఈ రక్షిత మంచినీటి ట్యాంక్ నిర్మాణమని లిసుభద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమడ ఎంపీటీసీ రాములమ్మ, ముంచంగిపుట్టి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగబంధు, మాజీ ఎంపీపీ కూడా మత్స్యలింగం, వైఎస్సార్సీపీ నాయకులు భాస్కర్, అర్జున్ (కరిమికుపుట్టు), రామ్ ప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో వెలువడిన మృత శిశువుకు అంబులెన్స్ కరువు శీర్షికపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం ముంచంగిపుట్టు మండలంలోని కుమడ గ్రామంలో సందర్శించడం జరిగిందని మృత శిశువు తల్లిదండ్రులైన ఛండా రాజేశ్వరి, మత్స్యరాజులను పరామర్శించి కారణాలను ఆడిగితెలుసుకోవడం జరిగిందని పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె లీలాప్రసాద్ తెలియజేశారు. ఎంక్వయిరీ రిపోర్టును జిల్లా కలెక్టర్‌కి అందజేయడం జరుగుతుందని అన్నారు. ఉన్నతాధికారులతో చర్చించి ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగు చర్యలు తీకుంటామని అన్నారు. అత్యవసర పరిస్థితులలో వైద్యం కొరకు విశాఖపట్నం కె.జి.హెచ్, ఇతర ఉన్నతాసుపత్రులకు వచ్చే రోగులపట్ల సిబ్బంది సేవాభావంతో మెలగాలని అన్నారు. రోగులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టి.బి అధికారి డా.టి విశ్వేశ్వరరావు ముంచంగిపుట్టు మండల యం.పి.డి.ఓ ఆర్వి ఎస్ రమేష్ పాడేరు ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి గ్రామస్తులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ సీనియర్ నేత పాంగి కృష్ణారావు కుటుంబానికి జెడ్పీ చైర్పర్సన్ సుభద్ర పరామర్శ

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం కర్రిముక్కు పుట్టు పంచాయితీ ధూళిపుట్టు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాంగి కృష్ణారావు మూడు రోజుల క్రితం హఠాన్మరణం చెందారు. శోక సంద్రంలో ఉన్న కుటుంబాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర శుక్రవారం పరామర్శించారు. కృష్ణారావు హఠాన్మరణానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి సమయంలోనే గుండె నిబ్బరంతో ఉండాలని కృష్ణారావు సతీమణికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కృష్ణారావు కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి కృష్ణా రావు సుభద్ర కొనియాడారు. నిరంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం, మండలం అభివృద్ధి గురించి తపించే వారిని చెప్పారు. కృష్ణారావు హఠాన్మరణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. తమతో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్న కృష్ణారావుని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమడ ఎంపీటీసీ రాములమ్మ, ముంచంగిపుట్టి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగబంధు, మాజీ ఎంపీపీ కూడా మత్స్యలింగం, వైయస్సార్సీపీ నాయకులు భాస్కర్, అర్జున్(కరిమికుపుట్టు), రామ్ ప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో శివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

చోడవరం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మహాశివరాత్రి ఉత్సవాలకు చోడవరం సర్వసన్నద్ధమైంది. ఈ మేరకు స్థానిక స్వయంభు గౌరీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈనెల 16వ తేదీ నుంచి ఇక్కడ శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 21 వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో సినీ నటుడు ఆలీ ఉత్సవాలను ప్రారంభించారు. అయితే పవిత్రమైన మహాశివరాత్రి రోజు శనివారం ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గౌరీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉదయం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు సర్వదర్శనాలు ఏర్పాటు చేశారు. రాత్రి 11 గంటల నుంచి దేవస్థానం వారిచే 12:30 గంటల వరకు లింగోద్భవ కాలాభిషేకం నిర్వహించనున్నారు. అలాగే ఈ ఉత్సవాల సందర్భంగా సురభి పౌరాణిక సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఏడాది మహాశివరాత్రికి ప్రత్యేక ప్రాశస్త్యం నెలకొనడంతో భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. 12 పుష్కరాలకు ఒకసారి వచ్చే శని త్రయోదశి రోజున అందులో శనివారం మహాశివరాత్రి పర్వదినం రావడం అదృష్టమని కాబట్టి ప్రజలందరూ పరమశివుని దర్శించుకుంటారనీ భావిస్తున్నారు. దీంతో ప్రత్యేక పాటలు చేస్తున్నారు. రాత్రి లింగోద్భవ కాలం అనంతరం స్వామివారి రథోత్సవ కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. అలాగే ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నమాచార్య సంగీత పీఠం వారిచే సంకీర్తన స్రవంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అలాగే తాడి సుజాత త్రినాథ్ అన్నమాచార్య కీర్తనలు, సరిపల్లి భాస్కరమ్మ బృందంచే సుందరకాండ పారాయణం, లలిత జ్యోతి కోలాటం నుంచి సాంప్రదాయ కోలాటం నృత్య ప్రదర్శన, విశాఖ నిర్మల నృత్య నికేతన్ వారిచే కూచిపూడి నుంచి ప్రదర్శన, సురభి వారిచే పాతాళ భైరవి భూకైలాస్ పౌరాణిక నాటక ప్రదర్శనలు వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నందున భక్తులందరూ శివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ కోరుతుంది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవ కమిటీ, స్వైంభు గౌర్వేశ్వర స్వామి ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో గల శివాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు.

## అద్భుతం నేటి శివరాత్రి వేడుకలు

### 12 పుష్కరాలకు ఒకసారి వచ్చే నేటి వేడుక -ప్రతి ఒక్కరు శివ దర్శనం చేసుకోవాలన్న పండిత వర్గాలు

మాడుగుల ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

శివనామ స్మరణతో మార్మోగే నేటి మహా శివరాత్రి వేడుకలు ఒక ప్రత్యేకతను చాటుకున్నాయి. కొన్ని తరాలు తర్వాత 12 పుష్కరాలు అనంతరం శనివారం శని త్రయోదశితో కూడుకున్న మహాశివరాత్రి వేడుకలు నేడు జరుపుకోనున్నాం. మరల ఈ అవకాశం రావాలంటే మరో 12 పుష్కరాలు అంటే 144 సంవత్సరాలు వేచి చూడాల్సిందే. ఈ అవకాశం ఈ ఏడాది రావడం ప్రజల అదృష్టంగా చెప్పుకోవచ్చు. కాబట్టి శనివారం జరుపుకోనున్న మహాశివరాత్రి వేడుకలను ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక శక్తితో దైవ ఆలయాలు సందర్శించి పరమశివుని ధ్యానించి దర్శించి అభిషేకాధి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని పండిత వర్గాలు సూచిస్తున్నాయి. అవకాశం ఉన్నవారు అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో స్వామిని దర్శించుకొని అభిషేకించడం మరింత మంచిదని చెబుతున్నారు. అలాగే ఇదే రోజు జాగరణ ఉండి మరుసటి రోజు ఉదయం ఉత్తర దిశలో పారే నదిలో స్నానం ఆచరించడం ద్వారా మరి పుణ్యఫలితాలు పొందవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా ఈ శివరాత్రి రోజు ప్రతి ఒక్కరు విధిగా పరమశివుని దర్శించుకోవాలని చెబుతున్నారు. ఇందుకు సంబంధించి మాడుగుల, మండలంలో గల వివిధ శివాలయాల్లోనూ మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాటు చేశారు. మాడుగుల గల ఉబ్బలింగేశ్వర స్వామి, కృష్ణ భూపాలేశ్వర స్వామి, స్వర్గలింగేశ్వర స్వామి, భీమలింగేశ్వర స్వామి, శివగంగ ఆలయాలతో పాటు, వాసవి శివాలయంలోనూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే మండలంలో గల ఎంకోడూరు, కృష్ణం పాలెం, జంపిన ఎం కృష్ణాపురం, పిట్ట గడ్డ కేజే పురం వీరవెల్లి తదితర గ్రామాలలో గల శివాలయంలో కూడా మహాశివరాత్రి వేడుకలు నిర్వహించనున్నారు. కాబట్టి భక్తులందరూ ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయా కమిటీలు కోరుతున్నాయి.

## రెచ్చిపోయిన ఆకతాయిలు

### మహిళ పట్ల అసభ్య ప్రవర్తన ఆపై దుస్తులు చించేసిన వైనం -ప్రశ్నించిన వారిపై దాడి -నిందితుల అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పట్టపగలు ఆకతాయిలు రెచ్చిపోయారు. మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటుగా దుస్తులు చించేసారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై దాడికి పాల్పడ్డారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, రంగిరీజు వీధిలో గురువారం రాత్రి జరిగిన ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగి నిందితులను అరెస్ట్ చేశారు.శుక్రవారం మధ్యాహ్నం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హార్బర్ జోన్ ఏసీపీ శిరీషా తెలియజేశారు. రంగిరీజు వీధికి చెందిన సుదాదేవి(28) తన భర్త రాజు, కుమార్తెతో కలిసి గురువారం రాత్రి 9.30 గంటల సమయంలో షాపింగ్ ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో ఇద్దరు ఆకతాయిలు తమ బైకును వేగంగా వాళ్ళ పక్కనే నడిపి భయ బ్రాంతులకు గురిచేశారు. దీంతో ఆకతాయిలను ప్రశ్నించగా సుదాదేవి భర్తపై అసభ్య పదజాలం చేశారు. ఆ తర్వాత కొంతమంది వ్యక్తులు అక్కడకు వచ్చి వారిపై కూడా అసభ్య పదజాలం ఉపయోగించారు. ఆకతాయిలు సుదాదేవి ఛాతీని తాకి, దుస్తులు చింపేశారు. ఆ సమయంలో సుదాదేవి సోదరుడు వంగలపూడి అభిలాష్‌కుమార్ సంఘటనా స్థలానికి వచ్చి ఇదేంటని ప్రశ్నించగా అతనిపై రాళ్లు రువ్వారు.. ఈ ఘటనను జీర్ణించుకోలేని భర్త, సోదరుడు. ఆకతాయిలను అడ్డుకునే ప్రయత్నం చేయగా.. వాడిపై కూడా దాడి చేశారు, పిడి గుద్దులతో విరిచుకుపడి తీవ్రంగా గాయపరిచారు. అయితే, ఈ ఘటనపై పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు.. దీంతో వన్ టౌన్ సిఐ రేవతమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులు వీర్రాజు, సంపత్‌లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నిందితులపై గతంలో ఎటువంటి కేసులు లేవని హార్బర్ జోన్ ఏసీపీ శిరీష పేర్కొన్నారు..రంగిరీజు వీధిలో ఎటువంటి గంజాయి కార్యకలాపాలు జరగడం లేదని ఆమె స్పష్టం చేశారు.

## రియల్టర్ కిడ్నాప్ కలకలం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఓ రియల్టర్‌ను దుండగులు కిడ్నాప్ చేసి భారీగా డబ్బులు డిమాండ్ చేసారు. రియల్టర్ వద్ద ఉన్న నగదు, బంగారంను బలవంతంగా దోచుకున్నారు. కిడ్నపర్ల చెర నుండి చాకచక్యంగా తప్పించుకున్న రియల్టర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కిడ్నాప్ వ్యవహారం బయటకొచ్చింది. పిఎంపాలెం పోలీసుల సమాచారం మేరకు పెద ఋషికొండ, వుడా రోస్ విల్లాస్‌లో నివసించే కొప్పోజు మధుసూధనరావు(33 స్టాక్ ట్రేడింగ్ తో పాటుగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మధుసూధనరావుకు వెంకట హేమంత్ అనే వ్యక్తితో పరిచయమైంది. ఆ పరిచయంతో ఒక విల్లా అమ్మకానికి ఉందని చెప్పడంతో ఈ నెల 14న వెంకట హేమంత్ ఫోన్ చేసి మరుసటి రోజు ఉదయం బయ్యర్ వద్దకు వెళ్దామని మధుసూధనరావుకి చెప్పాడు. దీంతో 15న ఉదయం 6.30 నుండి 7 గం సమయంలో మధుసూదనరావుకు హేమంత్ ఫోన్ చేసి బేమౌంట్ రోడ్డు వద్దకు రమ్మని చెప్పాడు. ఈ నేపథ్యంలో కారులో అక్కడి వెళ్ళగా, వెంకట హేమంత్, ఇద్దరు అపరిచితులు అక్కడున్నారు మధుసూదనరావుని కారులో ఎక్కించికాళ్ళు, చేతులు కట్టేసి, నోటికి ప్లాస్టర్ వేసి, గుర్తు తెలియని ప్రాంతానికి తీసుకుపోయారు. తర్వాత రూ.30 లక్షలు డిమాండు చేసారు. దీంతో మధుసూధనరావు ప్రాణభయంతో తన అకౌంటు ద్వారా రూ.12 లక్షలను కిడ్నపర్లకు ట్రాన్సర్ చేసాడు. తర్వాత మధుసూధనరావు వద్ద ఉన్న బంగారు వస్తువులు, సెల్ ఫోన్, కారు కూడా బలవంత దోచుకున్నారు. కొంత సేపటికి మధుసూధనరావు కిడ్నపర్ల చెర నుండి చాకచక్యంగా తప్పించికుని పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పిఎంపాలెం సిఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డిసిపి సుముత్ సునీల్ గరుడ ఆధ్వర్యంలో 10 బృందాలు నేరస్తులకై గాలిస్తున్నారు.

## 19న ఎస్సై అభ్యర్థుల ప్రిలిమినరీ రాత పరీక్ష

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

విశాఖ సిటీ కమీషనరేట్ పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఎస్.సి.టి. పోలీస్ సబ్ ఇన్స్పెకటర్ (ఎస్సై సివిల్), ఎస్.సి.టి. ఆర్మేండ్ రిజర్వు సబ్ ఇన్స్పెకటర్ (ఏ.పి.ఎస్.పి) అభ్యర్దుల నియామకం కొరకు 35 పరీక్ష కంద్రాల వద్ద ఈ నెల 19న ప్రిలిమినరీ రాత పరీక్ష జరగనున్నదని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ఉదయం 10 గంటల నండి మధ్యాహ్నం 1 గంటల వరకు పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు రెండో పేపర్ నిర్వహించబడును. నియామకం కొరకు మొత్తం 23882 అభ్యర్దులు హాజరు కానున్నారు. ఇందులో పురుషుల 18666, మహిళలు 5216 హాజరుకానున్నారని పేర్కొన్నారు.

**రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్దులు పాటించవలసిన నియమ నిభంధనలు..**

పరీక్షకు హాజరగు అభ్యర్దులు పరీక్షా కంద్రాలకు నిర్ణీత సమయానికి ఒక గంట మందు పరీక్ష హాలులో హాజరుగా ఉండవలెను. పరీక్షకు హాజరగు అభ్యర్దులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైన్న ఫోటో గుర్తింపు కార్డును తీసుకురావలెను. పరీక్షకు హాజరగు అభ్యర్దులు బ్లాక్ లేదా బ్లూ బాల పాయంట్ పెన్ మాత్రమే ఉపయోగంచవలెను. పరీక్షా కంద్రంలోనికి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరములు (సెల్ ఫోన్స్, కాలిక్యూలేటర్, స్మార్ట్ వాచ్‌లు, బ్యాగులు, బ్లూ టూత్ వంటి పరికరాలు) అనుమతంచబడవు. అభ్యర్దులు వారివంట తెచ్చుకొన్న విలువైన సామానులు వాళ్ళే భద్రపరుచుకోవలెను. పరీక్షా కంద్రాలకు సంబందించిన ప్రదేశానిన మందుగానే గూగుల్ సెర్చ్ చేసుకొని లేదా మందుగానే విజిట్ చేసి పూర్తిగా అవగహన చేసుకొని పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరవలెను. అభ్యర్దుల కొరకు ఆర్టీసీ వాళ్ళు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పరీక్షా కేంద్రాలకుప్రత్యేక బస్సులు నడుపుచున్నారు. పరీక్షా కంద్రాల చుట్టుపక్కల ఎటువంటి లౌడ్ స్పీకర్స్, మైకులు అనమతంచబడవు. పరీక్షా కేంద్రాల వద్ద జవెరాక్స్ షాపులు, ఫోటో స్టూడియోలు పరీక్ష సమయంలో మూసిఉంచవలెను. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 సి.ఆర్.పి.సి అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా ఉండకూడదు. బందోబస్తు నిర్వర్తించు సమయంలో పోలీసులకు పరీక్షకు హాజరయ్యే అభ్యర్దులు ప్రజలు సహకరించని సీపీ శ్రీకాంత్ పేర్కొన్నారు.

## జైతవరంలో పాడి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

మాడుగుల ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

చీడికాడ మండలం జైతవరం రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం పాడిపశులకు గర్భకోస వ్యాధి చికిత్స నివారణ కార్యక్రమం నిర్వహించారు. చీడికాడ పశు వైద్య అధికారిని డాక్టర్ జి గాయత్రీ దేవి పశువులను పరీక్షించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన సదస్సు కూడా నిర్వహించారు. పాడి పశువుల పట్ల ప్రజలు అవగాహన చాలా అవసరమని పశువును మనం పరిశీలిస్తూ ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. జీవాలకు ప్రస్తుతం వ్యాక్సినేషన్ జరుగుతుందని, గొర్రెలు మేకలు పెంపకం దారులు రైతులు వీటిని ఉపయోగించుకోవాలన్నారు.

# రామతీర్థంలో నేటి నుంచి మహాశివరాత్రి జాతర

## జాతరకు సర్వం సిద్ధం చేసిన అధికారులు



**(నెల్లిమర్ల, ప్రభాతవార్త) :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద శనివారం నుంచి రెండు రోజుల పాటు శివరాత్రి జాతర పెద్ద ఎత్తున జరుగునున్నది. ఏటా శివరాత్రి నాడు, ఆ మరుచటి దినం రామతీర్థంలో జాతర జరుగుతున్నది. జాతరకు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన భక్తులు రావడం సాంప్రదాయంగా వస్తున్నది. ప్రధానంగా రాముడి గుడి ఉన్న రామతీర్థంలో శివరాత్రి జాతర జరగడం ఒకింత ఆశ్చర్యమే అయినా దీనికి కూడా చారిత్రక కదనం ఉన్నట్లు పూర్వీకులు చెబుతుంటారు. ఈ జాతరకు సుమారు లక్ష మంది వచ్చే అవకాశం ఉంది. శివరాత్రి జాతరను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి డివివిప్రసాదరావు పర్యవేక్షణలో పగడ్బందీగా చేసిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. శివరాత్రి ని పురస్కరించుకుని సీతా రాములను, అనంతరం దేవస్థానం క్షేత్ర పాలకుడు ఉమాసదా శివ స్వామిని దర్శించుకునేందుకు శనివారం వేకువ జామునుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు. విజయనగరం జిల్లా పరిధిలోని భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ మండలాలకు చెందిన మత్స్యకారులతో పాటు శ్రీకాకుళం జిల్లా పరిధిలోని రణస్థలం, లావేరు తదితర మండలాలకు చెందిన మత్స్యకారులు ఈ జాతరకు వచ్చి అదే రోజు రాత్రి జాగరణ చేస్తారు. మరుచటి రోజు తిరిగి పుణ్య స్నానం ఆచరించి సీతారాముల దర్శనానికి వెళ్తారు. జాతరకు పల్లె సీమల నుంచి ఎడ్ల బండ్లపై రావడం, రాత్రికిజాగరణ చేసి మరుచటి రోజు మద్యాహ్నం భోజనం అయిన తర్వాత తిరుగుముఖం పట్టడం ఆనవాయితీగా వస్తున్నది.

**రాముడి గుడిలో శివరాత్రి పూజలు ?!**

ప్రధానంగా భక్తులు శివరాత్రి నాడు కేవలం శివుని దర్శనానికి మాత్రమే వెళ్తారు. కాని ఇక్కడ మాత్రం సహజ విరుద్ధంగా పెద్ద జాతర జరగడంతో పాటు సీతారాముల దర్శనానికి వెళ్లడం ఇక్కడ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఇందుకు సంబంధించిన చారిత్రక కధనాన్ని పరిశీలిస్తే...శివ భక్తుడైన రావణాసురుడ్ని రాముడు చంపిన కారణంగా ఆ పాప నివృత్తికి శ్రీరాముడు శివరాత్రి నాడు ఉపవాసంతో శివుడికి పూజలు చేస్తాడని, అందు వల్లే శివరాత్రి ఉపవాసంతో ఉన్న శ్రీరాముడిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని చరిత్రకారుల కథనం. ఇక్కడ మరో ప్రత్యేకత ఏమిటంటే భూమికి సమాంతరంగా ఉన్న తెల్లటి శేషాచలం అనే బల్లపరుపు కొండపై దేవస్థానం మొత్తం రాతి పలకల పేర్పుతో నిర్మించడాన్ని చారిత్రక కట్టడాల విశిష్టతకు నిలువుటద్దంలా నిలుస్తుంది.

**శివరాత్రి జాతరకు ఏర్పాట్లు పూర్తి :**



దేవస్థానంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం క్యూలైన్‌లకు బారి కేడ్లను బలంగా నిర్మించారు. ఈ క్యూలైన్‌లు దేవస్థానం పక్క నుంచి ప్రారంభించారు. ఉచిత దర్శనం తో పాటు మరో రెండు ప్రత్యేక క్యూలైన్‌లను కూడా ఏర్పాటు చేశారు. శివరాత్రి జాతరలో భాగంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా రామగుండం కోనేరు వద్ద భక్తులు మద్యకు వెళ్లకుండా నీటిలో బారికేడ్లు నిర్మించారు. ఆపద సమయాల్లో సహకారం తీసుకునేందుకు ముందు జాగ్రత్త చర్యగా గజ ఈతగాళ్లను కూడా ఏర్పాటు చేశారు.

భక్తుల సౌకర్యార్థం కేశ ఖండన శాలను కళ్యాణ మండపం ఆవరణలోని పెద్ద తాటాకు కమ్మల శాలలో ఏర్పాటు చేశారు. ఈ జాతరకు వచ్చే భక్తుల కోసం ఆర్‌టిసి అధికారులు వివిధ ప్రాంతాలనుంచి సుమారు 300 బస్సులను నడిపేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ బస్సులు విజయనగరం, రాజాం, చీపురుపల్లి, ప్రాంతాలతో పాటు శ్రీకాకుళం, రణస్థలం ప్రాంతాలనుంచి కూడా నడుపుతారు. ఇందుకోసం రామతీర్థంలో రెండు చోట్ల బస్సులు నిలిపేస్థలాలను గుర్తించారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటైంది. విజయనగరం రూరల్ సిఐ కెకెవి విజయానాధ్ పర్యవేక్షణలో నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు ఆధ్వర్యంలో ఈ బందోబస్తు ఏర్పాటయింది. వైద్య శాఖ ఆద్వర్యంలో రామతీర్థంలో ఉచిత వైద్య శిబిరం కూడా ఏర్పాటవుతున్నది.

**ప్రత్యేక ఆకర్షణగా కోలాటలు :**

శివరాత్రి జాతరకు రామతీర్థం వచ్చే భక్తుల్లో అధిక శాతం మంది రాత్రంతా ఇక్కడే ఉండి శివరాత్రి జాగరణ చేస్తారు. జాగరణ కాలక్షేపంలో భాగంగా మత్స్యకార కుటుంబీకులు ప్రదర్శించే కోలాటలు జాతరకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. కుటుంబీకులు అంతా ఒళ్లంతా నూనె పూసుకుని మద్యలో కాగడా పెట్టి పాటలు పాడుకుంటూ రాత్రంతా నృత్యం చేస్తారు. దీనినే కోలాట అంటారు. ఈ ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన కాగడాలతో కొండంతా నక్షత్రాల్లా మిరుమిట్లు గొలుపుతాయి.

**కొండపై చారిత్రక చిహ్నాలు :**

దేవస్థానం పక్కనే 800 అడుగుల ఎత్తులో ఉన్న బోడికొండపై కోదండరామాలయం తో పాటు పలు చారిత్రక చిహ్నాలు ఉన్నాయి వీటిని చూసేందుకు జాతరకు వచ్చే భక్తులు కొండపైకి వెళ్తారు. కొండపై నిత్యం నీటితో నిండిఉండే కొలను, భీముడి గుహ, భీముడి బుర్ర అచ్చు, సీతమ్మపురిటిమంచం ,



పాండవుల పంచ తదితర చిహ్నాలు ఉన్నాయి. శివరాత్రిని పురస్కరించుకుని ఈ కొండ పై ఏర్పాటు చేసిన అఖండ జ్యోతిని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు తన చేతులతో ఏటా వెలిగిస్తారు.

## వైసీపీ విజయానికి రథ సారథులై పని చేయాలి

**– ఎమ్మెల్యే 'కడుబండి'**



**కొత్తవలస, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :**

చింతలపాలెం, సంతపాలెం, ఉత్తరాపల్లి, సచివాలయాల పరిధిలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు ప్రత్యేక సమావేశం ఎమ్మెల్యే కబడుబండి శ్రీనివాసరావు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ మళ్లీ విజయం సాధించేలా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. చింతలపాలెం,సంతపాలెం, ఉత్తరాపల్లి సచివాలయ గృహసారథులు తమ పరిధిలో ఉన్న ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించడంతో పాటు ఆయా కుటుంబాల్లో ఎవరికైనా పథకాలు అందకపోతే మంజూరు చేయించేందుకు కృషి చేయాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వ పాలనకు వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు పథకాల మంజూరులో వివక్ష చూపించడంతో పాటు లంచాలు తీసుకుని పథకాలు ఇచ్చే వారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సిపి ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులందరికీ పారదర్శకంగా పథకాలు అందుతున్నాయని, రూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేకుండా పథకాలకు సంబంధించిన డబ్బులను నేరుగా లబ్ధిదారులు ఖాతాల్లో జమచేస్తున్నామని చెప్పారు. అందరికి అందుబాటులోకి విద్య, వైద్యం, ఇల్లులేని ప్రతీ పేదోడికి జగన్ ప్రభుత్వము అండగా ఉందన్నారు, ఇంటి స్థలం, ఇల్లు మంజూరు, రైతన్నలకు రైతు భరోసా ఇలా ప్రతీ వర్గానికి పథకాలు అందుతున్నాయని వివరించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు తైనాల విజయకుమార్,కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు,ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, జడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, పిఏసిఎస్ చైర్మన్ గొరపల్లి శివ,మండలపార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, జెసిఎస్ మండల ఇన్‌ఛార్జ్ బోంతల వెంకటరావు, మేలాస్త్రి అప్పారావు,వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, కొత్తవలస మేజర్ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, చింతలపాలెం పల్ల భీష్మ, బి.ఎ. నాయుడు, మండల మహిళ అధ్యక్షురాలు బొడ్డి చాముండేశ్వరి, బి.ఎ.నాయిడు, దెందేరు సర్పంచ్ విరోతీ వెంకటరమణ, ఉత్తరాపల్లి గణేష్, చిన్ని పాలెం రంగుడు పవన్,ఎంపిటిసిలు వెలగల రమణ, ప్రసాద్,గనిశెట్టి పాలెం సర్పంచ్ జామి ఈశ్వర రావు, గులివిందాడ గణేష్, నిమ్మల పాలెం ఆతవ రమేష్,దెందేరు ప్రసాద్,కన్వీనర్లు, మండలంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల టాక్స్‌లు కట్టని వారికి ఫైన్లు

**జిల్లా రవాణా శాఖ అధికారి మల్లికార్జునరావు**



**సాలూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :**

సాలూరు పట్టణ సర్కిల్లో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాల టాక్స్‌లు కట్టని వారికి జరిమాన విధించామని జిల్లా ప్రాంతీయ రవాణాశాఖాధికారి మల్లికార్జునరావు స్థానిక విలేకరులకు తెలిపారు. అంతేకాకుండా హెచ్‌ఆర్‌సి నేమ్ ప్లేట్లు లేని వాహనాలు గుర్తించి వాటిని కూడా ఫైన్లు వేసామన్నారు. 48 వాహనాలకు ఫైన్‌లు వేయగా 2 లక్షల 80 వేలు వచ్చిందన్నారు. ప్రతి వాహనం యొక్క ధ్రువపత్రాలు వాహన యజమాని వద్ద ఉండాలని లేదంటే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో సాలూరు, పార్వతీపురం, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు జె.వి.ఎస్.ఎస్.ఎస్.ప్రసాద్, శశికుమార్, ఏఎంవిఐ ఎన్.రమేష్, ఎ.వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ రహదారి గోతులమయం!



**గరివిడి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**

గరివిడి రైల్వే వంతెన దిగువ, సర్వీసు రోడ్డు నుంచి గర్భాం వైపు వెళ్ళే రహదారి గతుకుల మయమైంది. ఈ రహదారిపై రాకపోకలు సాగిం చడం కష్టతరమైంది. అడుగుకోగొయ్యి అవడంతో రహదారిపై ప్రయాణీకులు పడిలేస్తూ ప్రయాణాలు సాగించే దుస్థితి నెలకొంది. అను నిత్యం భారీ వాహనాలు ఇదే రహదారిపై రాకపోకలు సాగిస్తుండటంతో రహదారి అధ్వాన్నానికి అద్దం పడుతోంది. బారీ వాహనాల వల్ల రహదారి పోవడం సమీప నివాసితుల ధూళి,దుమ్ము పీల్చుతూ ఊపిరితిత్తులు ఇతర వ్యాధుల బారిన పడుతున్నారు. రహదారికి మరమ్మతులు చేపట్టాలని మొర పెట్టుకున్నా ప్రజల మొర ఆలకించే నాధుడే కరువయ్యాడు. ప్రజలు ప్రాణాలు హారీ అంటున్నా, నివాసితులు వ్యాధుల బారిన పడుతున్నా పట్టించుకునే వారు లేకపోవడంతో ఈ ప్రాంత నివాసితులు, వాహన చోదకులు తీవ్ర వేదనకు గురవుతున్నారు. ప్రయాణీకులు అవస్థలు, వాహన చోదకుల ఇబ్బందులను పరిగణలోకి తీసుని ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాల్సిన అవశ్యం ఎంతైనా ఉంది.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి : ఎమ్మెల్సీ



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**

మహాశివరాత్రి సందర్భంగా పుణ్యగిరి క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శుక్రవారం ఎస్.కోట పరిధిలోని పుణ్యగిరి క్షేత్రాన్ని ఎమ్మెల్సీ రఘురాజు సందర్శించారు. శనివారం మహాశివరాత్రి సందర్భంగా ఆలయం వద్ద భక్తుల కోసం ఎటువంటి ఏర్పాట్లు చేశారో ఆయన పరిశీలించారు. అనంతరం పుణ్యగిరి దేవాస్దానం ట్రస్టు బోర్డు చైర్మన్ పి.రామకృష్ణ, ఎస్.కోట పంచాయతీ సర్పంచ్ సంతోషికుమారి, కార్యదర్శి పాత్రోలతో ఏర్పాట్లు విషయమై ఎమ్మెల్సీ రఘురాజు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ ఆలయంకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేపాడ వైస్ ఎంపీపీ అడప ఈశ్వరరావు, ఎంపీటీసీ దారగిరి, వార్డు మెంబర్లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావసతులు లేక ఉత్తరాంధ్ర వెనుకబాటు

**ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావు**



**చీపురుపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**

సరైన విద్యా వసతులు లేక పోవడం వలనే ఉత్తరాంధ్ర వెనుకబడి ఉందని టీడీపీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కిమిడి నాగార్జున అధ్యక్షతన ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అనాలోచిత నిర్ణయాలు వల్ల నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు. పాదయాత్రలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తామని నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక యువతను మోసం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజులకే ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేస్తామని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక అవగాహన లేకపోవడంతో హామీ ఇచ్చామని మాట మార్చారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు ను గెలిపించాలని ఆపార్టీ చీపురుపల్లి నియోజకవర్గం ఇంఛార్జ్ కిమిడి నాగార్జున పిలుపునిచ్చారు. నియోజకవర్గం ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జున మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరఫున ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజ్ఞానవంతుడు, నిరుద్యోగ యువత, ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేసే చిరంజీవి రావుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు, పైల బలరాం, వెన్నె సన్యాసినాయుడు, తిరుమలరాజు కిరణ్‌కుమార్‌రాజు, చనమల మహేశ్వరరావు, సారేపాక సురేష్ బాబు, దన్నాన రామ చంద్రుడు, తాడ్డే సన్యాసినాయుడు, బలగం వెంకటరావు, కెంగువ ధనుంజయ్, మహంతి అప్పలనాయుడు, పిల్లా అప్పలనాయుడు, గవిడి నాగరాజు, మహంతి రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీరాంజనేయస్వామి తీర్థ మహోత్సవం



**వేపాడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**

మండలంలో బానాది గ్రామ పంచాయతీ శివారు ఎం.సింగవరం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా ముగిసింది. మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ వేపాడ మండల టీడీపీ అధ్యక్షుడు గొంప వెంకటరావు, ఎంపీ టీసీ గొంప తులసి ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారు జాము నుండి వీరాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు అలాగే గ్రామస్తులు, భక్తులు కూడా అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు జరపటమే కాకుండా వారి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ ఉత్సవం సందర్భంగా వేలాది మందికి భారీ అన్న సమారాధన నిర్వహించారు. అలాగే కుండల పోటీలు, సైకిల్ స్పీడ్ పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులను గ్రామ పెద్దలు చేతుల మీదుగా అందజేశారు. ఈ ఉత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## స్టోన్ క్రషర్‌లో వ్యక్తి మృతి

**కురుపాం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**

కురుపాం మండల కేంద్రంలో గ్రామ శివారులో గల స్టోన్ క్రషర్‌లో ప్రమాదవశాత్తు జేసీబీ ఢీ కొని క్రషర్ కూలీ మృతి చెందాడు శుక్రవారం విధి నిర్వహణలో ఉన్న మృతుడు గరుగుబిల్లి మండలం కొంకరాడ గ్రామానికి చెందిన ఆర్ సూర్యనారాయణ (60) గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినా ఫలితం లేకపోయింది.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
శనివారం, 18 ఫిబ్రవరి 2023

**ప్రతి పక్షాల అసత్య ప్రచారాలకు**

## కన్వీనర్లు, గృహ సారథులే సమాధానం కావాలి

**– టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి**

**– ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్‌రెడ్డే : మంత్రి బొత్స**



**చీపురుపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**

ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలకు కొత్తగా నియమించిన కన్వీనర్లు, గృహ సారథులే సమాధానం కావాలని వైసీపీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక రాధ మాధవ కళ్యాణ మండపంలో వైసీపీ జిల్లా సమన్వయకర్త, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన చీపురుపల్లి నియోజకవర్గ నూతన గృహ సారథులు, కన్వీనర్లు, మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలన్ని ముఖ్యమంత్రి అయిన వెంటనే 98శాతం నెరవేర్చారన్నారు. పార్టీని బలోపేతం చెయడానికి సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు ఏర్పాటు చేసి వారికి సమాజంలో గౌరవాన్ని తీసుకురావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనన్నారు. గత ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం మీద లేని పోనీ అబద్దాలు ప్రచారం చేస్తున్న ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. మార్చి 16 నుంచి 26 వరకు కన్వీనర్లు, గృహసారదులు, వలంటీర్లు స్థానిక నాయకులతో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరించి గత ప్రభుత్వం చేసిన పనులు కోసం వివరించాలని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్‌రెడ్డినే గెలిపించాలని పిలుపునిచ్చారు. సచివాలయం కన్వీనర్లు, గృహసారథులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి జగనే రావాలని, ప్రతి పేదవాడు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి జగన్ వల్లే సాధ్యమవుతుందని, రాబోయే ఎన్నికల్లో అందరూ వైసీపీ అధికారంలోకి వచ్చేలా పని చేయాలని సూచించారు. పార్టీలో ఎవరికి ఏ కష్టమొచ్చినా అంతా ఒక కుటుంబంలా కలిసి పనిచేసుకుందా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు ఇందుకూరి రఘురాజు, నియోజకవర్గ పార్టీ నాయకులు, చీపురుపల్లి నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ నాయకులు డిసీఎంఎస్ మాజీ చైర్మన్ పెదబాబు, కె.వి.సూర్యనారాయణ రాజు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనువాస నాయుడు, ఎంపిపి ఇప్పిలి అప్పల నర్సమ్మ, జెడ్పిటిసి వలిరెడ్డి శిరీష, మీసాల విశ్వేశ్వరరావు, వెంకటరావు, శీర అప్పలనాయుడు, పోట్నూరు సన్యాసి నాయుడు, చీపురుపల్లి నియోజకవర్గ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, నూతనముగా నియమితులైన గృహ సారథులు, కన్వీనర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పు చేయను.. తప్పుడు కథనాలకు భయపడను!



**గజపతినగరం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**

ఇటీవల తనపై ఒక చానల్ తప్పుడు కథనం సృష్టించిందని, అలాంటి వాటికి తాను భయపడేది లేదని, తాను తప్పు చేయనని, తప్పుడు ప్రచారాలను పట్టించుకోనని బొత్స అప్పలనర్సయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ రెండు ఛానళ్లు, రెండు పత్రికలు తెలుగుదేశం పార్టీని బతికించడం కోసం నానా హైరానా పడుతున్నాయన్నారు. అయితే తన నియోజకవర్గంలో ఆ పార్టీకి నూకలు చెల్లిపోతున్నాయన్నారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా తన గెలుపును వీరెవరూ అడ్డు లేరని జోష్యం చెప్పారు. తాను వ్యాపారం చేసుకుంటాను తప్ప అన్యాయంగా సంపాదన కోసం గడ్డి తినే రకం కాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ గార తవుడు, పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, కనకల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన



**పార్వతీపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**

విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించి సైన్స్, సాంకేతికరంగాలలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక డా.డి.వి.ఎం.ఎం. పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో సైన్స్, సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని, జిజ్ఞాసను పెంచుతాయన్నారు. తాను కూడా హైస్కూలు చదువుకునేటప్పుడు జిల్లాస్థాయిలో మొదటి స్థానం, జోధ్‌పూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ప్రదర్శనలో పాల్గొని 4వ స్థానం పొందానని అన్నారు. తక్కువ ఖర్చుతో వస్తువుల ఉత్పత్తి చేయుటపై పరిశోధనలు చేయాలని విద్యార్థులకు సూచించారు. పర్యావరణ హిత వస్తువులు తయారుచేసేటప్పుడు ప్రస్తుతం అందుబాటులో గల వస్తువుల కంటే తక్కువ ధరకు అందించినపుడే ప్రోజెక్టు విజయవంతమవుతుందని అన్నారు . ప్రోజెక్టు తయారు చేసేటప్పుడు వాటిలో వాడే వస్తువులగూర్చి పూర్తి విషయ సేకరణ చేయాలన్నారు. ఇటువంటి ప్రదర్శనలలో పాల్గొని ప్రోజెక్టును వివరించుట ద్వారా విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయన్నారు. నేటిరోజులలో చదువుతో పాటు వివిధరంగాలలో నైపుణ్యాలు కూడా కలిగి ఉండాలన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి సైంటిస్టులుగా ఎదగాలని, జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు . వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించి విద్యార్థులను వారు రూపొందించిన ప్రోజెక్టులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అయిదు అంశాలపై వైజ్ఞానిక ప్రదర్శన పెట్టగా జిల్లాలో గల 15 మండలాల నుండి పర్యావరణహిత వస్తువులు తయారీపై 14 ప్రోజెక్టులు, ఆరోగ్యం మరియు పరిశుభ్రత అంశాలపై 14 ప్రోజెక్టులు, సాంకేతికత, యాప్‌లు అంశంపై 12 ప్రోజెక్టులు, పర్యావరణ మార్పులపై 14 ప్రోజెక్టులు, మోడలింగు మాధమెటిక్స్ పై 14 ప్రోజెక్టులు ప్రదర్శనకు పెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.డి.వి.రమణ, ఉప జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు




**బొబ్బిలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**

రీచ్‌లు లేనివద్ద ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని జిల్లా సహాయ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ డి.శైలజారాణి హెచ్చరించారు. స్థానిక ఎస్ఈబి కార్యాలయంలో వివిద నేరాలపై పట్టుబడ్డ వాహనాలను వేలం కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో 10 ఎసీఈబి స్టేషన్‌లు ఉన్నాయి. 26 పోలీస్‌స్టేషన్లు ఉన్నాయని అన్నారు. బొబ్బిలి పరిధిలో సిబ్బంది పనితీరు భాగుందని అన్నారు. ఎక్కడైనా గొలుసు ధుఖాణాలు పెడితే చర్యలు తప్పవని అన్నారు. ఆపరేషన్ పరివర్తన ద్వారా కళాశాలలో పాఠశాలలో మత్తు పదార్థులు వాడకంపై అవగాహన కల్పించనున్నామన్నారు. సారావంటకాలపై పూర్తిస్థాయి నిఘా పెట్టామన్నారు.సిబ్బంది కొరతతో పూర్తి స్థాయి నిఘా పెట్టలేకుండా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జైభీమ్ ఉన్నారు.

# వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేసిన అధికారులు



**సాలూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా బిఐఎస్ మార్కులేని వాటర్ ప్లాంట్ల తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి.వెంకటరమణ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న వాటర్ ప్లాంట్‌ను అలాగే డబ్బి వీధిలో ఉన్న వాటర్ ప్లాంట్‌లో పరిశుభ్రమైన మంచినీటి తయారీ విధానం పరిశీలించారు. అందులో భాగంగా వాటర్ ప్లాంట్ అనుమతి పత్రాలు పరిశీలించి, మంచినీటి నమూనాను స్వాధీనం చేసుకుని దీనిని విశాఖ పట్నంలో ఉన్న ల్యాబ్‌కు పంపిస్తామని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తెలిపారు. శుభ్రత పాటించకుండా మంచి నీటి తయారీ విధానంలో ప్రమాణాలు పాటించకుండా లోపం కనిపిస్తే వాటర్ ప్లాంట్ యజ మానులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. విజిలెన్స్ ఇన్స్పెక్టర్ రొంగలి అప్పలనాయుడు, ఫుడ్ సేఫ్టీ విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్రవరూప జీవన ఎరువులను వినియోగించాలి



**పాచిపెంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నా యంగా రైతులు ద్రవరూప జీవన ఎరువు లను వినియోగించడం వలన భూమి సారవంతము అవుతుందని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో తాడూరు గ్రామంలో రైతుబడి కార్యక్రమం శుక్రవారం ఆయన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ మన సాగు భూములను పరీక్షించగా నత్రజని లోపాలు ఎక్కువగా కనిపించాయి భాస్వరం పొటాష్ స్థాయిలు భూమిలో ఎక్కువగా ఉన్నా యని అయితే భాస్వరం, పొటాష్‌లు భూమిలో ఉన్నప్పటికీ అవి మట్టి పొరల మధ్య బంధింపబడి పంటలకు లభ్యమయ్యే స్థితిలో ఉండవని అన్నారు. కొన్నిరకాల సూక్ష్మజీవుల చర్యల ద్వారా భూమిలో నిక్షిప్తమైన ఈ ఎరువులను లభ్యమయ్యే స్థితిలోనికి మార్చవచ్చు వాటిలో ప్రధానమైనవి భాస్వరంని, పొటాష్‌ను కరిగించే బ్యాక్టీరియాలు బ్యాసిల్లస్ థయో బాసిల్లస్ సుడోమోనాస్ మైక్రోకోకస్ మొదలగునవి వీటిని ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై అందిస్తుంది ఆయన అన్నారు. ఎక్కువగా రసాయన ఎరువులు వినియోగిస్తే భూమిలో సమతుల్యత దెబ్బతిని అనేక రకాలైన మూలకాలు మొక్క వేర్లు గ్రహించే స్థితిలోనికి రూపాంతరం చెందక పోవడం వలన ,పంటలు గ్రహించలేవు ఇలాంటి పరిస్థితుల్లో ద్రవరూప జీవన ఎరువులు రైతులకు ఎంతో ఉపయోగపడతాయని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. తాడూరులో పొలంబడి కార్యక్రమంలో మాట్లాడుతూ500 మిల్లీలీటర్ల ఈ దృవరూప జీవన ఎరువులను 100 కిలోల మెత్తటి పశువుల గెత్తంతో కలిపి 24 గంటల తర్వాత పొలంలో చల్లుకుని కలియ దున్నుకోవాలని తెలిపారు. దీనివల్ల కరగని స్థితిలో ఉన్న భాస్వరం, పొటాష్ ఎరువులు కరిగి మొక్క వేర్ల వద్ద పంటలు గ్రహించే స్థితిలోనికి అందుబాటులోనికి వస్తాయి కాబట్టి రైతులు డిఎపి, పొటాష్ ఎరువులు అందుబాటులో లేవని చింతించకుండా అతి తక్కువ 20 శాతం ఖర్చుతో పంటలకు ఎలాంటి పోషక లోపాలు లేకుండా దిగుబడులు పెంచుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నీటిలో కరిగే పొటాష్ ఎరువు తయారీని చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దండుపాటి రాము, వి.ఎ.ఎ.దినేష్ కుమార్ సిఆర్పీ బాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మాధవ్‌ను గెలిపించండి



**వంగర, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పివిఎన్ మాధవ్‌కి మద్దతుగా వంగర మండలంలో ప్రచారం నిర్వహిం చారు. జిల్లా బీజేపి ప్రధాన కార్యదర్శి ఉత్తారావెల్లి మోహన్‌రావు తదితరులు మద్దివలస, శివ్వం, ఎం.సీతారాం పురం గ్రామాల్లో పట్టభద్ర ఓటర్లును కలిసితమ అభ్యర్థికి మద్దతు తెలిపిఓటు వేయాలని కోరారు. బీజేపి అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి సహకరిస్తారని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలోవిజయనగరం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లీ మోహన రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఉదయాన చిన్నం నాయుడులు కలిసి బిజెపి అభ్యర్థి మాధవ్‌కు మద్దతు ఇవ్వా లని గ్రామాల్లో పర్యటించి ఓటర్లను కోరారు. గత ఆరు సంవత్సరాలుగా ఎన్నో ప్రజాసమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. బీజేపీ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, అందుచేతన విద్యావంతులైన ఓటర్లు ఆలోచించి మాధవికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు మాదవ్ కువేయాలని వారు కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయి




**శృంగవరపుకోట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని రకాలు సౌకర్యాలు ఉన్నాయని కళా శాల ప్రిన్సిపాల్ సి.హెచ్.కేశవరావు తెలిపారు. శుక్రవారం ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ఓపెన్ డే" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు మాట్లాడుతూ డిజిటల్ క్లాస్ రూమ్,లైబ్రరీ, జిమ్,కంప్యూటర్ విభాగం తదితర సౌకర్యాలు ఉన్నాయని అందువలన విద్యార్థులు కళాశాలలో చేరాలని తెలిపారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను విద్యార్థులు వినియో గించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణమూర్తి, ఉపాధ్యాయులు వలీఖాన్, వాసుదేవరావు, శ్రీనువాసరావు, రవీంద్రనాథ్, లక్ష్మీ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి అందరూ మద్దతు ఇవ్వండి!



**కురుపాం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం గద్దెదిగే సమయం ఎంత దూరం లేదని తెలుగుదేశం పార్టీకి అందరూ మద్దతు తెలియజేయాలని ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. శుక్రవారం కురుపాం మండలం కిచ్చాడ గ్రామంలో జరిగిన ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం కురుపాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయ రామరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామానిక చెందిన పెద్దలు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ప్రజా జీవితాలు నలిగిపోతునానరని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ విజయరామరాజు మాట్లాడుతూ ప్రజాకంటక ప్రభుత్వాన్ని గద్దెదించే సమయం ఎంతో దూరం లేదని ఈ విషయాన్ని ప్రజలంతా గమనించి టీడీపీకి మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి మాట్లాడుతూ వైకాపా నాయకులు ప్రజల వద్దకు వెళ్ళి ఓట్లు అడిగే హక్కు కోల్పోయే విధంగా పరిపాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిళించి బంగాళాఖాతంలో కలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మళ్ళీ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేసి అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా ప్రస్తుతం ఉన్న మన రాష్ట్రాన్ని అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుకునే బాధ్యత ఎంతైనా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మంల పార్టీ కన్వీనర్ కె.వి.కొండయ్య, జియ్యమ్మవలస పి.పి. బొగు సురేష్, మాజీ మండల పార్టీ కన్వీనర్ చిలకల పల్లి వెంకటరావు, అరుకు పార్లమెంటు ఎస్.టి.సెల్ అధికారి ప్రతినిధి నందివాడ కృష్ణబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికారి ప్రతినిధి కోలా రంజిత్, కిచ్చాడ గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ వేతనం పెరగాలి

## ఎపిడి జనార్ధనరావు



**రామభద్రపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల దుప్పల పూడి గ్రామ పంచాయతీలో గల కర్రి వాని చెరువు పనులను శుక్రవారం ఎపిడి జనార్ధనరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజపతినగరం క్లస్టర్‌లో ఆరు మండలాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక రోజుకు వేతనదారుడుకి 257 రూపాయలు వేతనం చెల్లించాలి. రెండు పూటలు పని చేయించి ఉదయం 6.30 గంటల నుంచి 11.30 గంటల వరకు అలాగే మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటలవరకు పని కల్పించాలన్నారు. ఈయనతో క్లస్టర్ టి.ఎ.లక్ష్మీనారాయణ, పి.టి.వి.సత్యవతి, ఫీల్డ్ అసిస్టెంట్ గౌరీ హాజరయ్యారు.

# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

## – టిడిపి మండల నాయకులు ఆనంద్‌కుమార్, రవిశేఖర్



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** వచ్చే నెలలో జరిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించేందుకు పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ సూచించారు. నెల్లిమర్లలో శుక్రవారం జరిగిన టిడిపి మండల, నగర పంచాయితీ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆనంద్‌కుమార్, రవిశేఖర్ మాట్లాడారు. అలాగే 2024లో జరుగునున్న సాధారణ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బంగార్రాజు విజయానికి కూడా ఇప్పటినుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. ప్రధానంగా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న తమకు పార్టీ పెద్దల నుంచి భరోసా లభించిందని ఆనంద్‌కుమార్,రవిశేఖర్ ఈ సందర్భంగా వెల్లడించారు. పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున తమ ఇంటికివచ్చి తమతో మాట్లాడారని, పార్టీ అధినేత చంద్రబాబుతో కూడా మాట్లాడి తమను కలిపేందుకు అభయం ఇచ్చారని వారు వెల్లడించారు. తమతో పాటు నాలుగు మండలాల పార్టీ నాయకులకు అధిష్టానం భరోసా ఇవ్వాలన్నదే తమ అభిమతం అని వారు స్పష్టం చేశారు. ఇక నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ పటిష్టత కోసం, టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆనంద్‌కుమార్, రవిశేఖర్‌లతో పాటుపార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయతీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ



**కొత్తవలస, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** మండలంలో మంగళపాలెం గ్రామా నికి చెందిన గురుదేవా చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు వంద మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేయడం జరిగింది. శుక్రవారం ఉదయం ముంబాయికి చెందిన పూజశ్రీవత్సవ, సెవ్వామ్ ట్రీత్‌మెంటు ప్లాంట్‌ను ప్రారంభించారు. ముందుగా ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు చేస్తున్న కార్యక్రమాలన్నీ పరిశీలించారు. అనంతరం 150 మంది వృద్ధులకు బియ్యం పంపణీ చేసి, వంద మంది అంధులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎప్‌సిఐ మాజీ చైర్మన్ ఇ.ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో విజయం సాధించడం ఎలా?

## నాలెడ్జ్ ఆన్ వీల్స్ తిలకించిన విద్యార్థులు



**గరివిడి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధవహించాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం డీన్ మురళీ అన్నారు. శుక్రవారం గరివిడి శ్రీరామ్ జూనియర్ కళాశాల విద్యార్థు లకు విద్యార్థి దశలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి? మనం సంతోషంగా ఉండాలటే మన ఆలోచనలు ఎలా ఉండాలి? మంచి ఆలోచ నలు, మంచి అలవాట్లు, నమ్మకం, విశ్వాసం ఉంటే మనం జీవితంలో విజయం సాధించగలమని వివరించారు. ఆ దిశగా విద్యార్థులు ముందడుగు వేయాలన్నారు. అనంతరం సెంచూరియన్ విశ్వ విద్యాలయానికి చెందిన నాలెడ్జ్ ఆన్ వీల్స్ వాహనాన్ని విద్యార్థులు తిలకించి ఇంజన్ తయారీ, దాని పనితీరు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మజ్జి భాస్కరరావు, డీన్ మురళీ, అడ్మిషన్స్ ఎజిఎం చిరంజీవులు, స్కిల్ మేనేజర్ అఖిల బదాత్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏనుగుల సంచారంతో గజగజ

## – కిమ్మి ప్రాంతంలో తిష్ట వేసిన ఏనుగులు – బిక్కుబిక్కుమంటున్న ప్రజలు



**వీరఘట్టం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** ఏనుగులు సంచారంతో పార్వతీ పురం మన్యం జిల్లాను గజగజలాడిస్తు న్నాయి. విజయనగరం జిల్లా వంగర మండలం తలగాం నుంచి శుక్రవారం వేకువ జామున పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం కిమ్మి నడుకూరు గ్రామాల మధ్య సంచరిస్తుండడంతో ఈ ప్రాంత ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వీటి సంచారంతో అటవీశాఖ సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేస్తూ వాటిని జనసంచారంలోకి రాకుండా ట్రాక్టర్లతో జాగ్రత్తలు తీసుకున్నారు. 15 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఏనుగులు సమస్య సర్వసాధారణమై పోయింది. వీటి కారణంగా ఆయా ప్రాంతాల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అధికార యంత్రాంగం అన్ని విధాలా అప్రమత్తమై వాటి కదలికలను గమనిస్తున్నా నష్టం మాత్రం ఆగడం లేదు. ఏనుగులు ఎక్కువగా చెరకు, అరటి, వరి, ఇతర పంటలను సర్వనాశనం చేయడం సర్వసాధారణంగా మారిపోయింది. ఎక్కడో అడవుల్లో ఉన్న ఏనుగులు గుంపు మైదాన ప్రాంతాల్లోకి రావడంతో ఆస్తి నష్టంతో పాటు ప్రాణనష్టం కూడా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనీ ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. భారీకాయంతో ఉండే ఏనుగులు ఆహారంతో పాటుపెద్దఎత్తున నీటిని తాగుతాయి. కొండ కోనల్లో పొట్టను నింపుకుని మైదాన ప్రాంతాల్లోకి తాగునీటి కోసం తరలి వస్తుంటాయి. ఎండ తీవ్రత పెరగడంతో పాటు నీటి కోసం జన సంచారంలోకి రావడం పరిపాటిగా మారిపోయింది. ప్రస్తుతం ఏడు ఏనుగులు ఈ ప్రాంతంలో సంచరిస్తున్నాయనీ వీటిని ఎవరూ కూడా కవ్వింపుచర్యలు చేపట్టకూడదని అటవీ శాఖాధికారులు హెచ్చరిస్తున్నారు. వీటిని తక్షణమే ఈ ప్రాంతం నుంచి తరలించి తమ ప్రాణాలను కాపాడాలనీ వీరఘట్టం మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి



**చీపురుపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా పట్టణంలోని కొత్త గవిడివీధి, విజయకాలనీ, వంగపల్లిపేట ప్రాంతాల్లో పర్యటించిన ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, దన్నాన రామ చంద్రుడు, రౌతు నారాయణరావు, గవిడి నాగరాజు, వెంపడాపు లక్షుం నాయుడు, మీసాల కాశీ, గడే సన్యాసప్పల నాయుడు, అరతి సాహు, సబ్బి సోనియా, రెడ్డి లక్ష్మణరావు, మండల చైతన్య, సప్ప సూరప్పడు, రౌతు కనకరాజు, శనపతి శ్రీనువాసరావు శనపతి శంకర్, ఎస్ ఎం ఎస్ శ్రీను, పిన్నింటి వివేక్,రాకేష్,సాయి,తమ్మిన వెంకటేష్,కెంబూరి సాయి కృష్ణ, మీసాల నీలకంఠం, గవిడి శ్రీను, లెంక లక్ష్మణరావు, గడే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా పటిష్ట బందోబస్తు



**విజయనగరం, ఫిబ్రవరి 17 (ప్రభాత వార్త) :** మహా శివరాత్రి సందర్భంగా శనివారం రామతీర్థం, పుణ్యగిరి, వంగర మండలం సంగం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఎస్‌పి ఎం.దీపిక తెలిపారు. వీటితో పాటు జిల్లా వ్యాప్తంగా పలు శివాలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్లు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహాశివరాత్రి సందర్భంగా విజయనగరం దేవాలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు విధులు నిర్వహించేందుకు 700 మందితో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నదులు, కాలువలు, కోనేరు, సముద్ర స్థానాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆలయాల వద్ద ఏర్పాటు తాత్కాలికంగా పోలీసు కంట్రోల్ రూంలను ఏర్పాటు చేస్తున్నట్లు, ఎవరికైనా ఏదైనా సమస్య వచ్చినట్లయితే వారు వెంటనే పోలీసు కంట్రోల్ రూంను సంప్రదించి, పోలీసుల సహాయాన్ని పొందాలని తెలిపారు.

# టీడీపీ నేత పిడుగు నాగరాజుపై కేసు నమోదు





**విశాఖపట్నం (ప్రభాత వార్త) :** జిల్లాలోని భోగాపురం మండలం ముంజేరు గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న భూ కబ్జాకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలుగుదేశం పార్టీ నేత పిడుగు నాగరాజు, మరో వ్యక్తి మధుపై భోగాపురం పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన భోగాపురం మండల సర్వేయర్ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు అనుచితంగా ప్రవర్తించా రన్న ఆరోపణలపై కేసు నమోదైంది. మండల సర్వేయర్ ఎం.మధుసూధనరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భోగాపురం పోలీసులు ఈనెల 13వ తేదీన కేసు నమోదు చేసారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... నిందితుడైన పిడుగు నాగరాజు ముంజేరు గ్రామంలోని ఒక రియల్ ఎస్టేట్ లేఅవుట్‌కు సంబంధించిన సర్వే చేయాల్సిందిగా దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తు ఆధారంగా మండల సర్వేయర్ విఆర్‌ఎ కలసి ముంజేరు గ్రామానికి ఈ నెల 10వ తేదీన వెళ్లారు. దరఖాస్తులో పేర్కొన్న సర్వే నెంబర్ల వివరాలను పిడుగు నాగరాజును అడిగారు. నాగరాజు, మరికొంతమంది రెండు సర్వే నెంబర్లను అధికారులకు చూపించారు. వాటికి సంబంధించి సరి హద్దులను గుర్తించారు. అదేవిధంగా మిగిలిన సర్వే నెంబర్ల వివరాలను కూడా నాగరాజును మండల సర్వేయర్ అడగడం జరిగింది. దీనిపై వాదోపవాదాలు జరిగాయి. సర్వేయర్ విధులకు ఆటంకం కలిగించారు. పైగా సర్వే నివేదికను వెంటనే ఇవ్వాలంటూ ఒత్తిడి తెచ్చారు. ఈమేరకు మండల సర్వేయర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భోగాపురం పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది.

# ఈనెల 26న ఒలింపిక్ అసోసియేషన్ ఎన్నిక



**విజయనగరం, ఫిబ్రవరి 17 (ప్రభాత వార్త) :** ఈనెల 26వ తేదీన విజయనగరం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో ఒలింపిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గురాన అయ్యలు, సి.హెచ్.వేణుగోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశాన్ని స్థానిక జీఎస్‌ఆర్ హోటల్‌లో నిర్వహిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ గుర్తింపు పొందిన రాష్ట్ర క్రీడా సంఘం నుండి అఫిలియేషన్ లెటర్‌ను, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అఫిలియేషన్ లెటర్‌ను జిల్లా క్రీడా సంఘాల వారు ఈనెల 21వ తేదీలోపల జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శికి అందజేయాలని కోరారు. ఈ గుర్తింపు పత్రాలు ఉన్నవారికి మాత్రమే ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు.

# చంద్రబాబును అడ్డుకోవడం హేయమైన చర్య



**విజయనగరం, ఫిబ్రవరి17 (ప్రభాత వార్త) :** తూర్పు గోదావరి జిల్లా అనపర్తి పర్యటనకు వెళుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడుని బలభద్రపురం వద్ద పోలీసులు అప్రజాస్వామికంగా అడ్డుకు న్నందుకు.. ప్రభుత్వ మొండివైఖరికి నిరసన తెలుపుతూ శుక్రవారం సాయంత్రం పార్టీ కార్యాలయం నుండి ఆర్ అండ్ బి జంక్షన్ వరకు తెలుగుదేశం నియోజవర్గ పార్టీ నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉందంటూ చంద్రబాబు సభలను అడ్డుకో వడం ప్రభుత్వ అరాచకత్వానికి, నిరంకుశత్వానికి అద్దం పడుతోందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని ఆంక్షలు ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్టడం జగన్ రెడ్డి ఫ్యూడల్ మనసత్వానికి అద్దంపడుతున్నాయని విమర్శించారు. పోలీసులతో తెలుగుదేశం పార్టీ సభలను అడ్డుకోవాలనుకోవడం హేయనీయమన్నారు. 175 నియోజకవర్గాల్లో గెలుస్తామంటూ గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ పెద్దలు తెలుగుదేశం పార్టీ సభలను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయారన్న విషయం ఈ సంఘటన ద్వారా మరోసారి స్పష్టమైందన్నారు. అనపర్తి సభకు జిల్లా పోలీసుల నుంచి అన్ని అనుమతులు తీసుకున్నా అకారణంగా సభకు అనుమతులు లేవంటూ అడ్డుకోవడం అప్రజాస్వామిక మని పేర్కొన్నారు.

# ఫిష్ ఆంధ్రా యూనిట్లను ప్రోత్సహించాలి



**విజయనగరం, ఫిబ్రవరి17 (ప్రభాత వార్త) :** ఫిష్ ఆంధ్ర యూనిట్ల స్థాపనకు ప్రభుత్వం ఆర్థికంగా సహకారం అందిస్తున్నందున ఈ రంగంలో ఆసక్తి ఉన్న యువతను, మహిళలను ప్రోత్స తహించాలని జిల్లా కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు. వండిన చేపల కూరలను మార్కెటింగ్ చేసేందుకు స్టాళ్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను, కూడళ్లను గుర్తిం చాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఫిష్, డైరీ డెవలప్‌మెంట్ యూనిట్ల లక్ష్యాలపై సమీక్షించారు. విద్యార్హతలు లేనందున ఆసక్తి వారికి అవగాహన కలిగించి ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో యూనిట్లను ఏర్పాటు చేయించాలని తెలిపారు. ఎఫ్‌పిఓలు మండలాల్లో జరిగే జెఎంఎల్‌బిసి సమావేశాలకు తప్పక హాజరు కావాలని, అలా హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని ఫిషరీస్ డిడి నిర్మలదేవికి ఆదేశించారు. ఎయిర్‌పోర్ట్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో డిగ్రీ పాస్ అయిన వారిని గుర్తించి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వాలని ఆ శాఖ అధికారి గోవింద రావుకు సూచించారు. పోలిపల్లిలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తే స్వయం ఉపాధి అవకాశాలను మెరుగు పరచవచ్చున్నారు. కానీలలో తిరిగి షాపింగ్ కాంప్లెక్స్ ఎక్కడ పెట్టాలి, ఎంత మంది నిరుద్యోగులు ఉన్నారనే అంశాలను డిఆర్‌డిఎ, మెప్మాల ద్వారా సర్వే చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డైరీ యూనిట్లను నెలకొల్పేలా చూడాలని ఆ శాఖ జెడి డాక్టర్ రమణకు తెలిపారు. సమావేశంలో జెసి మయూర్ అశోక్, డిఆర్ఒ గణపతి రావు, ఎల్‌డిఎం శ్రీనివాస రావు, మెప్మా పీడీ సుధాకర రావు, హార్టికల్చర్ డిడి జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకోవడం సిగ్గు చేటు



**చీపురుపల్లి, ఫిబ్రవరి17 (ప్రభాత వార్త) :** చంద్రబాబు నాయుడు అనపర్తి పర్యటన అడ్డుకో వడం సిగ్గు చేటని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇదేం ఖర్మ మన రాష్టనికి కార్యక్రమంలో భాగంగా అనపర్తి నియోజకవర్గ పర్యటనకు వెళుతుండగా బలభద్రపురం వద్ద అనుమతి లేదని పోలీసులు అడ్డుకోవడం దారుణ మన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని వైసిపి చూస్తుందన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు రోడ్డు షోకి, బహిరంగ సభకు పోలీసు శాఖ నుండి ముందుగా అనుమతులు తీసుకున్న కూడా మరలా వచ్చి మీకు అనుమతి ఇచ్చిన ప్రదేశంలో కాకుండా వేరే ప్రాంతంలో నిర్వహించుకోమనడం వైసీపీ ప్రభుత్వం మొక్క పిరికిపంద చర్య అని అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఈ రాక్షస పాలనపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజు దగ్గరలో ఉందన్నారు. ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని, ప్రజల్లో తెలుగుదేశం పార్టీపై రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ చూడలేకే నేడు ఇలా చేస్తున్నారని, ఆనాడు జగన్ మోహన్ రెడ్డి పాద యాత్రను కూడా ఇలానే అడ్డుకుంటే ఆయన పాదయాత్ర చేసేవాడా? అని ప్రశ్నించారు. ప్రజలు అధికారం ఇచ్చింది వారికి మంచి చేస్తారని.. అంతేగాని ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసు కోకుండా ఇలా అప్రజాస్వామిక చర్యలు చేస్తూ ఇదే చివరి అవకాశంగా చేసుకొన్నారు. జెడ్+ సెక్యురిటి ఉన్న చంద్రబాబు నాయుడు భద్రత పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు. ఇందుకు ఖచ్చితంగా తగిన మూల్యం చెల్లించుకొంటారని కిమిడి నాగార్జున అన్నారు.

# యాక్షన్ థ్రిల్లర్ సిరీస్ 'రానా నాయుడు'

రానా నాయుడుకి సెలబ్రిటీలు, వివాదాలు, గాయాలు పెద్ద విషయం కాదు. కానీ అతని తండ్రి ? అది వేరే కథ.. నెట్‌ఫ్లిక్స్ నుంచి రాబోయే సిరీస్.. రానా –నాయుడు.. ఇండియన్ సూపర్‌స్టార్స్‌లో ఇద్దరు రానా దగ్గుబాటి, వెంకటేష్ దగ్గుబాటి. మొదటిసారిగా తండ్రీ కొడుకులుగా కలిసి నటిస్తున్న హై యాక్టస్, యాక్షన్ ప్యాక్డ్ రైడ్‌కి సిద్ధంగా ఉండండి అని మేకర్స్ ప్రకటించారు. ప్రసిద్ధి అమెరికన్ సిరీస్ రే డోనేషన్‌కు ఎడాప్టేషన్ అయిన రానా నాయుడు ప్రీమియర్ మార్చి 10న ప్రీమియర్ అవుతుంది.. దీన్ని సుందర్ ఆరోన్ లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించారు. ఇండియా కోసం కరణ్ అన్షుమాన్ రూపొందించారు. ఈసిరీస్‌కు కరణ్ అన్షుమాన్, సువర్ణ్ ఎస్.వర్మ దర్శకత్వం వహించారు. రానా ఒక అల్టిమేట్ సెలబ్రిటీ ఫిక్సర్ అయినప్పటికీ అతని తండ్రి నాగతో పెద్ద సమస్యేతో ఉంది. వెంకటేష్ దగ్గుబాటి, ఇంటెన్స్ పాత్రలో మైండ్ బ్లోయింగ్ పెర్ఫామెన్స్ ఇచ్చారు. అసాధారణ శక్తితో మునుపెన్నడూ చూడని పాత్రలో కన్పించే



సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌ను అందిస్తూ మరింత ఆసక్తిని పెంచారు. అతని పాత్ర చిత్రీకరణ అసాధారణంగా ఉంది. వెంకటేష్ పోషించిన నాగ పాత్ర హైదరాబాద్ తేజ్ ధమ్‌కా చాయ్ లాగా ఉంది.. ఫుల్ జోష్ ఫుల్ ఎనర్జీ, నో టెన్షన్.. ట్రైలర్‌ను విడుదల చేయటానికి రానా నాయుడు సిరీస్ తారాగణం వచ్చింది. ఈ కార్యక్రమంలో రానా దగ్గుబాటి, వెంకటేష్, సుర్వీన్ చావ్లా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, గౌరవ్ చోప్రా, ప్రియా బెనర్జీ, ఆశిష్ విద్యార్థితోపాటు కరణ్ అన్షుమాన్, సువర్ వర్మ, సుందర్ అరోన్, మోనిక పెర్గిల్, విపి కంటెంట్, నెట్‌ఫ్లిక్స్ ఇండియా పాల్గొన్నారు. భారీ అభిమానుల సందడి, ఉత్సాహం మధ్యం ఈ యాక్షన్ థ్రిల్లర్ మసాలా ఎంటర్‌టైనర్ నుంచి ప్రేక్షకులు ఏం ఆశించారో ఒక గ్లింప్స్ రూపొందించారు. వెంకటేష్ మాట్లాడుతూ, మొదటిసారిగా మా అన్నయ్యగారి అబ్బాయితో కలిసి పనిచేసే అవకాశం లభించినందుకు థ్రిల్‌గా అన్పించిందన్నారు. రానా నాయుడు మార్చి 10న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది.. హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో అందుబాటులోకి రానుంది.

# మనతో ప్రయాణించే సినిమా 'సార్': త్రివిక్రమ్ శ్రీనివాస్

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం 'సార్' (తెలుగు), వాతి(తమిళం) , శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ,



సాయి సౌజన్య నిర్మాతలు.. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్త మీనన్ జంటగా నటించారు. ఈచిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. ఈచిత్రం శుక్రవారం విడుదలైన సూపర్‌హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. గురువుల గురించి సినిమా తీసిన వెంకీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు.. లాక్‌డౌన్ సమయంలో ఈ కథ చెప్పాడని అన్నారు. ఆయన చెప్పిన కథను నమ్మి ధనుష్ ఈచిత్రం చేయటం పట్ల ధన్యవాదాలు అన్నారు. నిర్మాతల్లో ఒకరైన నా భార్య ఈసినిమా చూసి కథగా విన్నపుడు కంటే సినిమాగా చూసినపుడు ఇంకా బాగుందని అని చెప్పిందన్నారు. నేను కూడ ఈసినిమా చూశానని అన్నారు.. నాకు చాలా బాగా నచ్చిందన్నారు. ప్రతి కథకి ఒక ఆత్మ ఉంటుందని, ఈ కథ తాలూకు ఆత్మ ఏంటంటే.. విద్య, వైద్యం లాంటి మౌలిక సదుపయాలు , డబ్బుతో సంబంధం లేకుండా అందరికీ అందుబాటులో ఉండాలనేది ప్రపంచం మనకి నేర్పితున్న పాఠం అన్నారు. కానీ వాటినే సామాన్య జనాలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారన్నారు. అసలు చదువు ఎందుకు మనిషికి ముఖ్యమంటే ఒక మనిషి జీవన శైలిని మార్చగలిగేది చదువు మాత్రమే అన్నారు. టీచర్, స్టూడెంట్‌కు మధ్య ఉండే రిలేషన్ చాలా పవిత్రమైందన్నారు. మనం ఎంత దూరం ప్రయాణం చేసినా కూడ మన గురువులు మనతోపాటేఉంటారన్నారు.. అలాగే ఈ సార్ చిత్రం కూడ మనతోపాటు చాలాకాలంపాటు ప్రయాణించే సినిమా అవుతుందన్నారు. ఈతరం గొప్ప నటుల్లో ధనుష్ ముందు వరుసలో ఉంటాడని అన్నారు. ధనుష్ మాట్లాడుతూ, 2002లో నా మొదటి చిత్రం విడుదలైందని, ఇపుడు 2023లో నా మొదటి తెలుగు సినిమా విడుదలైందన్నారు. అపుడు ఎలాంటి ఫీలింగ్ కల్గిందో ఇపుడూ అలాంటి ఫీలింగ్ కలుగుతోందన్నారు. ఇది అద్భుతమైన ఎమోషన్స్, మెసేజ్‌తో కూడ సింపుల్ మూవీ అన్నారు. ఒక అర్థవంతమైన సినిమా చేశామని, ప్రేక్షకులు ఆదరిస్తు న్నందుకు ధన్యవాదాలు అన్నారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, ఈసినిమా విజయం పట్ల చాలా సంతోషంగా ఉన్నామన్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి, చిత్ర హీరోయిన్ సంయుక్త మీనన్, సంగీత దర్శకుడు థమన్, ప్రముఖ నటుడు సాయికుమార్, సముద్ర ఖని, నటుడు హైపర్ ఆది, గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, తదితరులు మాట్లాడారు.

## ప్రతి షోకూ వసూళ్లు పెరుగుతున్నాయి: సూర్యదేవర నాగవంశీ

భారీ అంచనాలతో ఈనెల 17న ఈచిత్రం ప్రారంభమైంది.. తాజాగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత సూర్యదేవర నాగవంశీమాట్లాడుతూ, చాలా ఆనందంగా ఉందన్నారు. చిన్నఏరియాల్లో కూడా హౌస్ ఫుల్ అయ్యాయని అన్నారు. ప్రతి షోకూ వసూళ్ల



పెరుగుతున్నాయన్నారు.. ఒక్క హైదరాబాద్‌లోనే 25 ప్రీమియర్ షోలు పడ్డాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కలిసి మొత్తం 40 షోలు వేశామన్నారు. తమిళంలో కూడ అద్భుతమైన స్పందన వస్తోందన్నారు.ఓవరాల్‌గా ధనుష్ కెరీర్‌లో రికార్డుస్థాయి వసూళ్ల వచ్చే అవకాశముందని అన్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ, 2018లో వచ్చిన నా మొదటి చిత్రం తొలిప్రేమ తర్వాత మళ్లీ ఇపుడు అందరి నుంచిఫోన్లు వస్తున్నాయన్నారు. చివరి 15 నిముషాలు ప్రేక్షకులు చప్పట్లు కొట్టారన్నారు. నేను భాగమైన సినిమాకు ప్రేక్షకుల నుంచి ఇంతమంచి స్పందన రావటం గర్వంగా ఉందన్నారు.

vaartha.com




# 'నేను స్టూడెంట్ సార్'..



స్వాతిముత్యం చిత్రంతో ఆకట్టుకున్న యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ తన రెండో సినిమా నేను స్టూడెంట్ సార్.. చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెంబర్2గా వస్తున్న ఈచిత్రాన్ని సతీష్ వర్మ నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రం టీజర్ అంచనాలను పెంచేసింది.. ఫస్ట్‌సింగిల్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈసినిమా విడుదల తేదీని ప్రకటించారు. మార్చి 10న థియేటర్లలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రధాన తారాగణంతో పోస్టర్‌ను విడుదల చేశారు. బెల్లంకొండ గణేష్‌కు జోడీగా అవంతిక దస్సాని హీరోయిన్‌గా నటించింది.. సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నారు.

# 'పులి మేక'

నేరాలు జరిగినపుడు ప్రజలు పోలీసులను ఆశ్రయిస్తారు. మరి వారినే ఓ హంతకుడు టార్గెట్ చేసి చంపుతుంటే పోలీసులు ఏం చేస్తారు? భయంకరమైన పనులు చేసే వ్యక్తిని మృగం అంటుంటా.. మృగం లాటి వేషంతో ఓ వ్యక్తి అలాంటి పనులు చేస్తే దాన్నేమనాలి.. అలాంటి మృగంలాంటి మనిషి సిటీలో వరుస హత్యలు చేస్తుంటాడు.. అయితే అతని టార్గెట్ సాధారణప్రజలు మాత్రం కాదు. ఏకంగా పోలీసులే.. తమ డిపార్ట్‌మెంట్ అధికా రులను ఎవరో ఓ వ్యక్తి వరుస హత్యలు చేస్తుంటే పోలీసులు ఏంచేశారు? అనే విషయాలు తెలియాలంటే జీ5లో ఫిబ్రవరి 24న స్ట్రీమింగ్ కాబోతున్న 'పులి మేక' ఒరిజినల్ చూడాల్సిందే అంటున్నారు మేకర్స్.. ఇండియాలో ప్రముఖ ఓటిటి జీ5 తమ ఆడియెన్స్ కోసం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ సహా ఇతర భాషల్లో అపరిమితమైన కొత్తదైన వైవిధ్యమైన కంటెంట్‌న అందిస్తోంది. ఈ ఓటిటి లైబ్రరీలలో ఫిబ్రవరి 24న మరో బెస్ట్ ఒరిజినల్ జాయిన్ కావటానికి సిద్ధమైంది.. కోన ఫిల్మ్ కార్పొరేషన్‌తో జీ5 జాయిన్ అయ్యింది.. లావణ్య త్రిపాఠి, ఆది సాయికుమార్, సిరి హన్మంత్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈచిత్రం టీజర్‌ను మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ రిలీజ్ చేశారు.



# 'కోనసీమ థగ్స్' భారీగా విడుదలకు సన్నాహాలు

ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా గోపాల్ దర్శకత్వంలో హ్రిదు హరూన్‌ను హీరోగా పరిచయం చేస్తూ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రం కోనసీమ థగ్స్.. సింహా.ఆర్.కె సురేష్, మునిష్ కాంత్, అనస్వర రంజన్ ఇతర ప్రధానపాత్రల్లో నటించి ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ షిబు తమీన్స్ తనయురాలు రియా షిబు హెచ్‌ఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై జియోస్టూడియోస్ భాగస్వామ్యంతో భారీస్థాయిలో నిర్మించారు. టాలీవుడ్‌లో అగ్రనిర్మాణ సంస్థ



మైత్రీ మూవీ మేకర్స్ ఇటీవల మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్‌ఎల్‌పి పేరిట పంపిణీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది.. సంక్రాంతి కి విడుదలై ఘనవిజయం సాధించిన ఆరీచిత్రాలు వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డిలను నిర్మించటమే కాకుండా ఒకే సయయంలో నైజాం ఏరియాలో విడుదల చేసి సంచలనం సృష్టించారు మైత్రీ మూవీ మేకర్స్., ఉత్కంఠ రేపేలా రూపొందిన కోనసీమ థగ్స్ కు సంబందించిన పోస్టర్స్, ట్రైలర్, అమ్మన్ సాంగ్ చూసి ఇంప్రెస్ అయి తెలుగు వెర్షన్‌ను మైత్రీ మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్‌ఎల్‌పి ద్వారా అన్ని ఏరియాల్లోనూ రిలీజ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 24న ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో రిలీజ్ కానుంది. కాగా ఈనెల 19న ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించబోతున్నారు.

# వరల్డ్ మ్యూజిక్ టూర్ 2023

ప్రఖ్యాత మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం శ్రీలేఖ సినిమా రంగంలో 25 సంవత్సరాలుపూర్తిచేసుకున్న సందర్భంగా 25 దేశాల్లో వరల్డ్ మ్యూజిక్ టూర్2023 మార్చి 17 నుంచి ప్రారంభిస్తున్నారు. ఈసందర్భంగా దీనికి సంబంధించి పోస్టర్‌ను ప్రపంచ ప్రఖ్యాత ఫిల్మ్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ఆవిష్కరించి అభినందించారు. ఈసందర్భంగా శ్రీలేఖ మాట్లాడుతూ, రాజమౌళిగారు పోస్టర్‌ను




ఆవిష్కరించటం ఆనందంగా ఉందన్నారు. ఆయన దర్శకత్వం వహించిన తొలి టెలిసీరియర్ 'శాంతి నివాసం'కు తాను సంగీతం అందించానని గుర్తుచేసుకున్నారు. రవి మెలొడీస్ ప్రై.లి. బ్యానర్ ద్వారా ఇన్వెస్టర్ గ్రోప్స్ ప్రై.లి. సహకారంతో మిడిల్ ఈస్ట్ (ఖతార్) నుంచి మొదలై లండన్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వరకు 25 దేశాల్లో 25 మంది సింగర్స్‌తో కలిసి ఈ మ్యూజిక్ టూర్ జరుగుతుందని శ్రీలేఖ వివరించారు.,

# సస్పెన్స్ థ్రిల్లర్.. 'కథ వెనుక కథ'

కొత్త కాన్సెప్ట్ చిత్రాలను అందిస్తున్న నిర్మాణ సంస్థ దండమూడి బాక్సా ఫీస్.. ఈ బ్యానర్‌పై రూపొందుతున్న తొలి చిత్రం కథ వెనుక కథ.. విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభ శ్రీ ప్రధానపాత్రల్లో నటించారు. కృష్ణచైతన్య దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని అవనింద్ర కుమార్ నిర్మిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందుతున్న ఈచిత్రంటీజర్‌ను శుక్రవారం ప్రముఖ దర్శకుడు గోపీచంద్ మలినేని రిలీజ్ చేశారు. టీజర్ ఆసక్తికరంగా ఉందని, సినిమా పెద్ద హిట్ కావాలని యూనిట్‌కు అభినందనలు తెలిపారు. 75 సెకన్ల కథ వెనుక కథ టీజర్‌ను గమనిస్తే ఓయంగ్ డైరెక్టర్ మరో పాత్రకు ఓ క్రైమ్ కథను చెప్పటంతో టీజర్‌స్టార్ట్ అవు తుంది.. సిటీ చాలా వరకు మిస్సింగ్ కేసులుగా నమోదు అవుతున్న అమ్మాయిలను ఎవరో హత్య చేస్తుంటారు. ఇంత భయంకరమైన హత్యల ను చేస్తున్న హంతకుడెవరో పోలీసులకు అంతు చిక్కదు. దీంతో వారు కేసును సత్య అనే సిన్సియర్ పోలీస్ ఆఫీసర్‌కు అప్పగిస్తారు. సిటీలో జరుగు తున్న హత్యలకు ఓ వ్యక్తి కారణం కాదని, ఓగ్యాంగ్ కలిసి ఈ హత్యలను చేస్తుందని తెలుసుకుంటారు. నిర్మాత దండమూరి అవనీంద్ర కుమార్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా రూపొందించినట్టు విజువల్స్‌ను చూస్తుంటే తెలుస్తోంది. త్వరలో సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తా మన్నారు.



# మార్చిలో 'వీరఖడ్గం'

వివి ప్రొడక్షన్స్ పతాకంపై ఎంఎ చౌదరి దర్శకత్వంలో కె.కోటేశ్వర రావు నిర్మించిన చిత్రం వీరఖడ్గం.. చరిత్ర శిథిలమైనా, దాని మూలాలు ఎక్కడో ఒక చోట మిగిలే ఉంటాయి. పగ కూడ అంతే . ఒక మనిషిని నాశనం చేయాలని అనుకుంటే ఎన్ని జన్మలైనా సరే దాన్ని సాధించే వారకు మనిషి జీవితం మసి అయి నా ఆ శవమే మృతమై వెంటాడుతుంది.. వాస్తవాన్ని వెంటాడుతూ గతం చేసిన యుద్ధమే ఈ వీర ఖడ్గం..ఆధునిక సాంకేతికతో ఈ చిత్రాన్ని రూపొందించారు. తమిళ్ పొన్ను సృష్టి దాంగే తన అందాలతో అలరించింది. సీని యర్ నటులు సత్యప్రకాష్, అనంద్‌రాజ్, తమదైన నటనాశైలితో మెప్పించారు. ఎంఎ చౌదరి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించారు. మార్చి మొదటివారంలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ప్రొడ్యూసర్ కె.కోటేశ్వరరావు తెలిపారు.





# 'ఇన్ కార్' థియేట్రికల్ ట్రైలర్

జాతీయ అవార్డు గెలుచు కున్న నటి, 'గురు' సిని మా ఫేమ్ రితిక సింగ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ఇన్‌కార్.. ఇన్‌బాక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై అంజుమ్ ఖురేషి, సాజిద్ ఖురేషి నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు. పాన్‌ఇండియా స్థాయిలో రూపొందిన ఈచిత్రంలో సందీప్ గోయత్, మనీష్ ఝుంజోలియా, జ్ఞాన్ ప్రకాష్ కీలకపాత్రలు పోషిస్తు న్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందించారు.. ఈసినిమా ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశ్వారు. ట్రైలర్‌లో కాలేజీకి వెళ్లే అమ్మాయిని కిడ్నాప్ చేసి, ఏకాంత ప్రదేశంలో ఆమెపై అత్యాచారం చేయాలని గూండాలి ప్లాన్ చేస్తారు. ఆమె వారి నుంచి పారిపోవటాఇకి ప్రయత్నించినపుడు, వారు ఆమెను తీవ్రంగా గాయపరుస్తారు. ఇలాంటి పిరిస్థితిలోఆమెకు పోరాటం తప్ప మరో మార్గం లేదు.. ట్రైలర్ ఎగ్జయిటింగ్‌గా ఉంది.. రితికా సింగ్ పెర్ఫామెన్స్ చాలా బాగుంది..ఈచిత్రం మార్చి 3న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో థియేటర్లలో విడుదల కాబోతోంది.

శ్రీకాకుళం వార్త
25 Glorious years

## ఆర్థిక సహాయం చేసిన సాదీ సెరామిక్ హెల్పింగ్ హ్యాండ్స్

సోంపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



సోంపేట మండలం రాణిగాం గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం ఊరికి ఆనుకుని ఉన్న పురాతనమైన పెద్ద చింతచెట్టు అనూహ్యంగా విరిగిపోయి పక్కనే ఉన్న ఇంటిపై కూలిపోయింది. దాని వలన డాబా ఇల్లు మొత్తం పాడైపోయిన సంగతి తెలుసుకుని సాదీ సెరామిక్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు స్పందించి శుక్రవారం 15,500 రూపాయలు ఇంటి యజమాని అయిన జోగి ఎర్రమ్మకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్, తాళ్లభద్ర, ఉపసర్పంచ్ గిరీశం, కె.చిరంజీవి, సింహాచలం, సంఘం అధ్యక్షులు శివ, నక్క కుమార్, అడతాల ఖగేష్, లక్ష్మీనారాయణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## సత్ఫలితాలిస్తున్న జగనన్న పశుసంచార వైద్యం

గార, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలోని మూగజీవుల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పశుసంచార వైద్యం కోసం మొబైల్ వ్యాన్ ద్వారా వైద్య సేవలు ఎంతో ఉపయోగకరమని పాడి రైతులు ఆనందిస్తున్నారు. శుక్రవారం కొర్నిలో వివిధ మూగజీవాలకు వైద్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీస గోపి, గార మండల వైసీపీ కన్వీనర్ పీస శ్రీహరి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

మందస, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త




సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం చొరవ చూపి వెంటనే పరిష్కరించాలని ఎపిటిఎఫ్ మందస మండల నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారంలో రద్దు చేస్తామన్న సీపీఎస్ రద్దు కాలేదని, ప్రతీ నెల ఒకటో తేదీన వేతనాలు అందక ఉద్యోగ, ఉపాధ్యాయులు అనేక విధాలుగా ఇబ్బంది పడుతున్నారని, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి తప్పించాలని తదితర డిమాండ్లతో కూడిన మెమోరాండంను స్థానిక తహశీల్దార్‌కు ఏపీటీఎఫ్ నాయకులు అందజేశారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు దశల వారీ ఆందోళనలలో భాగంగా ఈ మెమోరాండం అందించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం సమస్యల సాధనకు చొరవ చూపకపోతే ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు తాలుకా కేంద్రాల్లో నిరసన ప్రదర్శన మరియు అనంతరం జిల్లాస్థాయిలో ఆందోళన చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.భీమారావు, మందస ఎపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.ఢిల్లీ మరియు డి.చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## విద్యపై ప్రత్యేక దృష్టి

మందస, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మండలంలో కిల్లోయి గిరిజన బాలుర ఆశ్రమం ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి మద్రిపాటి లక్ష్మణరావు ఆకస్మిక తనిఖీ చేశారు. 4వ తరగతి నుంచి పదో తరగతి వరకు ఉన్న విద్యార్థుల యొక్క వర్క్‌బుక్స్ నోటు పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తప్పులు రాసే విద్యార్థులకు పలు సూచనలు, సలహాలను లక్ష్మణరావు తెలియజేశారు. ఇటీవల కాలంలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను నిరుపయోగంగా ఉండటం చూసి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాబ్‌లను ఏ విధంగా వినియోగించుకోవాలో విద్యార్థులకు తెలియజేస్తూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన బోధనను అలవర్చి నైతిక విలువలను పెంపొందించాలని లక్ష్మణరావు సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను పెట్టి 100 శాతం ఉత్తీర్ణతకు ప్రయత్నించాలని ఉపాధ్యాయులకు గైడ్‌లైన్స్ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ మద్రిపాటి లక్ష్మణరావుతో పాటు ప్రధానోపాధ్యాయులు కె.మదన్‌మోహన్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూతుర్ని చంపిన తండ్రి





ఆమదాలవలస, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఆమదాలవలస మున్సిపాలిటీ ఐదో వార్డు, శ్రీకాకుళం మండలం సొట్టవానిపేట గ్రామంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం శుక్రవారం భార్య కొలుసు సూర్యంపై అనుమానంతో భర్త శ్రీనివాసరావు అలియాస్ రామారావు మారణాయుధంతో దాడి చేశాడు. దాడిని ముందే గుర్తించిన రామారావు కుమార్తె విజయ అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీంతో ఆమె తలపై మారణాయుధంతో కొట్టడంతో విజయ (25) అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం భార్య సూర్యం తలపై దాడి చేయడంతో తీవ్రగాయాలపాలై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుంది. దాడి విషయం తెలుసుకున్న స్థానికులు 108 సహాయంతో శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించడానికి క్లూస్‌టీంను రప్పించి దర్యాప్తు ముమ్మరం చేశారు. హత్యకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పైడయ్య తెలిపారు. హత్యకు గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. నిందితుడు శ్రీనివాసరావు అలియాస్ రామారావు దాడి చేసి పరారయ్యాడని తెలిపారు. నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపడుతున్నామని వివరించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న తర్వాత అన్ని వివరాలు బయటకు వస్తాయన్నారు. విజయ మృతదేహాన్ని శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## తురకపేటలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

ఆమదాలవలస, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం తురకపేట గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో భాగంగా కళాజాత ప్రోగ్రాం ద్వారా సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మన్ టోల్ ఫ్రీ 14448 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాసరావు, పంచాయతీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్ వెంకటేష్ (చిన్నా), రామారావు నిర్వహించారు.

## రావివలస రోడ్డులో గుంతలు... చోద్యం చూస్తున్న అధికారులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర-రావివలస రహదారిలో గుంతలు పడ్డాయి. గత ఏడాది కాలంగా ఎటువంటి మరమ్మతు లేకపోవడంతో అడుగుకో గుంత దర్శనమిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉన్న ఈ రహదారి వెంట మండలంలో పలు గ్రామాల ప్రజలు టెక్కలి వెళ్తుంటారు. పాదచారులకు సైతం దడ పుట్టిస్తున్న ఈ రహదారి దుస్థితి అధికారులు కంట కనబడకపోవడం విచారకరమని పలువురు ప్రశ్నిస్తున్నారు. వాహన చోదకులు ఈ గోతులు తప్పించబోయి తరచూ ప్రమాదాలు బారిన పడుతున్నారు. నిత్యం బస్సులు, ఆటోలు, లారీలతో రద్దీగా ఉండే ఈ రహదారిపై పెద్దగోతులు ఏర్పడినా తమకేమీ పట్టనట్లు రహదారులు, భవనాల శాఖ అధికారులు మొద్దునిద్ర వహిస్తున్నారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి గోతులమయమైన ఈ రహదారిని మరమ్మతులు చేయించాలని ఆటోడ్రైవర్లు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పాలనాయుడుపేటలో కబడ్డీ పోటీలు ప్రారంభం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం నౌపడా పంచాయతీ పాలనాయుడుపేట గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జిల్లాస్థాయి ప్రోకబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ పిలక బృందావతి శ్రీకాశీవిశ్వేశ్వరస్వామిని దర్శించుకుని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి టెంకాయ కొట్టి పోటీలను ప్రారంభించారు. శాంతికి చిహ్నంగా పావురాలు ఎగరేశారు. అలాగే జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి తదితర నాయకులు,క్రీడాకారులతో కబడ్డీ ఆడారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వసంతరెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో కబడ్డీ పోటీలను జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నక్క భీమారావు, పిఏసిఎస్ డైరెక్టర్ పిలక రవికుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతినిధి కర్రి విష్ణుమూర్తి, సర్పంచ్‌లు బుడ్డా మోహన్‌రెడ్డి, పాల మహేష్‌రెడ్డి, ముదిలి సంజీవ్, పరపటి ధనుంజయరెడ్డి, పిన్నింటి ఎండయ్యరెడ్డి, కోళ్ల భాస్కరరావు, లోపింటి రామిరెడ్డి, సుగ్గు నాగిరెడ్డి, పూర్ణస్వామి, బుడ్డెపు చంద్రశేఖర్‌రెడ్డి, కోట నాగయ్యరెడ్డి, కోట భీమారావు, యూత్‌సభ్యులు పాల నాయుడుపేట, జగన్నాధపురం, కూర్మనాధపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

ఆమదాలవలస, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా గ్రామస్థాయి వైసీపీ క్యాడర్‌పని చేయాలని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం నియోజకవర్గంలో పొందూరు మండలం కొంచాడ, బొడ్డేపల్లి గ్రామాల వైసీపీ క్యాడర్‌తో తొగరాం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికలు దగ్గరికి వస్తున్న తరుణంలో క్యాడర్ మధ్య ఎటువంటి అభిప్రాయ బేధాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఐక్యతతో పార్టీ ఉన్నతికి, గ్రామాల అభివృద్ధికి భాగస్వాములుగా నిలవాలని కోరారు. గ్రామాల్లో ఏవైనా అభివృద్ధి పనులు చేపట్టాలంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. పార్టీ ఉన్నతే లక్ష్యంగా క్రిందిస్థాయి కేడర్‌ను సమన్వయం చేసే బాధ్యత గ్రామస్థాయి ముఖ్యనేతలపై ఉందన్నారు. ఇప్పటి వరకు పూర్తయిన పనులను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రతిపాదించిన ప్రతి చోట రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. నాడునేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల ఆధునీకరణ సుందరీకరణ ప్రక్రియ పూర్తి చేసినట్లు వివరించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృత సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వెల్‌నెస్ సెంటర్ల ద్వారా గ్రామాల్లో ప్రాథమిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. పింఛన్లను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు తావు లేదన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయడం జరిగిందన్నారు. పార్టీ నియమించిన గృహసారథులు, కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో ముందడుగు వేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. పార్టీ ఉన్నతే లక్ష్యంగా క్రింది స్థాయి కేడర్‌ను సమన్వయం చేసే బాధ్యత గ్రామస్థాయి ముఖ్యనేతలపై ఉందన్నారు. పొందూరు మండలం అభివృద్ధి తన అంతిమ లక్ష్యమని స్పీకర్ తమ్మినేని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో చేపట్టిన పనులు, పురోగతి వంటి అంశాలపై గ్రామాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా పార్టీ కేడర్ అడుగులు వేయాల్సిందేనంటూ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి నాగేశ్వరరావు, జెడ్పీటిసి లోలుగు కాంతారావు, పిఏసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్, బొడ్డేపల్లి సర్పంచ్ రమణ, కొంచాడ సర్పంచ్ అనురాధ, నాయకులు బొడ్డేపల్లి చంద్రశేఖర్, తవిటిరాజు, ఎ.ఢిల్లేశ్వరరావు, ఆయా గ్రామాల వైఎస్సార్‌పార్టీ క్యాడర్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు

కొత్తూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలోని ఓంశాంతి భవనం నందు శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాతపట్నం సీనియర్ వైసీపీ నాయకులు లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు, కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణిలు హాజరై కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి, కొత్తూరు మాజీ సర్పంచ్ లోతుగెడ్డ లక్ష్మీనారాయణనాయుడు (తాతబాబు) లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, జిల్లా వైఎస్సార్ ప్రధాన కార్యదర్శి రేగేటి కన్నయ్య స్వామి, వైశ్యరాజు విశ్వనాధరాజు (చిన్నరాజు) తదితరులు పాల్గొన్నారు.

## ఎటిఎంను వినియోగించుకోవాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఎస్‌బిఐ వారి ఆధ్వర్యంలో మండలంలోని నిమ్మాడ గ్రామంలో ఏర్పాటు చేసిన ఎటిఎంను ప్రజలు వినియోగించుకోవాలని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడులు అన్నారు. వారి స్వగ్రామంలో ఏర్పాటు చేసిన ఎటిఎంను వారు ప్రారంభించారు. అలాగే సంతబొమ్మాళిలో కూడా ఎటిఎంను ఏర్పాటు చేయాలని ఎస్‌బిఐ ఉన్నతాధికారులను వారిరువురు కోరగా స్పందించిన అధికారులు త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అధికారులకు సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో పర్యటన

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మండలంలోని తర్లిపేట సచివాలయం పరిధిలో జియ్యన్నపేట, బొడ్డపాడు, బమ్మిడిపేట గ్రామాల్లో ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ శుక్ర వారం పర్యటించారు. అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్, ఎంపిటిసి, వార్డు మెంబర్లు, గృహసారథుల నివాసాలకు వెళ్లి పలు విషయాలపై చర్చించారు. ఈ పర్యటనలో ఈయనతో పాటు పిఏసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, జెసిఎస్ కోఆర్డినేటర్ గడ్డవలస నాగభూషణరావు, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, బలగ సూర్యారావు, తదితరులు ఉన్నారు.

## సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు శిక్షణ



మెళియాపుట్టి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలంలో కమల కళ్యాణ మండపంలో సచివాలయ కన్వీనర్లు మరియు గృహసారథులకు శిక్షణ కార్యక్రమం పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిర్వహించారు. కన్వీనర్ సచివాలయ కన్వీనర్లు గృహసారథులు కలిసి సమన్వయంగా పని చేయాలని కోరారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు గూర్చి తెలియజేయాలని కోరారు. వైకాపా పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్మోహన్‌రెడ్డికి కానుక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్, జెడ్పీటిసి గూడ ఎండయ్య, పాక్స్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, మండల సచివాలయ కన్వీనర్ గణేష్ ప్రధాన్, మండల వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు యోగి, నక్క బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక, కళా సేవారంగాలకు సన్మానం



జలుమూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండలంలోని చల్లవానిపేట జంక్షన్‌లో ఉన్న ఎంఎస్ఎన్ స్కూల్ 11వ వార్షికోత్సవం సందర్భంగా డైరెక్టర్ మామిడి సూర్యనారాయణ శుక్రవారం పత్రిక, కళా, సేవారంగాలకు సన్మానం చేశారు. విద్యార్థులు సమాజం పట్ల అవగాహన, విద్యపట్ల దృక్పదం కలిగినప్పుడు మంచి విద్యార్థిగా రాణించగలడని సంస్థ డైరెక్టర్ సూర్యనారాయణ అన్నారు. చదువుతో పాటు సంస్కరణలు రెండు ఉంటే ఆ విద్యార్థికి మంచి మనుగడ ఏర్పడుతుందని ప్రగతి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ గణపతిరావు తెలిపారు. సంస్థ డైరెక్టర్ పత్రికా రంగంలో 35 సంవత్సరాలు అలుపెరగని మంచి గుర్తింపు తెచ్చుకున్న రిపోర్టరు సారవకోట విశ్వేశ్వరరావు, కళారంగంలో నిష్ణాతుడైన వైసీపీ నాయకుడు, చల్లవానిపేట వార్డు మెంబరు, 6 వెబ్‌సిరిస్‌లో నటించి ఎక్కువ మంది మన్ననలను పొందిన వ్యక్తి దుంగ రమణ సేవా రంగంలో చల్లవానిపేట జంక్షన్ హోటల్ యజమాని పొట్నూరు జనార్ధనరావు కృషికి ఎంఎస్ఎన్ స్కూల్ ఆవరణలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు వార్షికోత్సవమునకు వీడ్కోలు సభలో పాల్గొన్నారు.

## వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడుగా రవి

జలుమూరు/నరసన్నపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



నరసన్నపేట మండలంలోని ఉర్లాంలో జెపిఎస్ కన్వీనర్లు శిక్షణా కార్యక్రమంనకు వైసీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు రానున్న ఎన్నికల్లో విజయానికి వారధులుగా నిలిచే గృహసారథులే జగనన్న సైన్యం అని పిలుపునిచ్చారు. గృహసారథులపై గురుతర బాధ్యత ఉందని అన్నారు. సమావేశంలో నరసన్నపేట మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు లుకలాపు రవికుమార్‌ను నియమించి అతనిని ప్రత్యేకంగా అభినందించారు. రవి మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పార్టీకి కృషి చేస్తానని అన్నారు. ధర్మాన కృష్ణదాసు మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉర్లాం సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ సురంగి నరసింగరావు, ఎంపిపి ఆరంగి మురళీధర్, జెడ్పీటిసి చింతు అన్నపూర్ణ రామారావు, ఎంపిటిసి నడిమింటి లక్ష్మీకాంతారావు, బొబ్బాది ఈశ్వరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు ప్రభాకరరావు, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు రమేష్, జిల్లా అధికార ప్రతినిధి బార్ల వేణుగోపాలరావు, ఎంపిటిసి సురవరపు పాపినాయుడు, పోలాకి రమణయ్య, రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి విధిగా అమలు జరగాలి

కొత్తూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్, సబ్‌కలెక్టర్ల ఆదేశాల మేరకు మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి విధిగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అధికారిణి ఎం.పావని మరియు డెప్యూటీ తహశీల్దార్ బాణం వెంకటరమణలు సంయుక్తంగా అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వీరిరువురు మాట్లాడుతూ గ్రామాల్లో మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు జరిగేలా చూడాలన్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండలంలో ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎక్కడైనా రాజకీయ నాయకుల విగ్రహాలు ఉంటే వాటికి ముఖాలను కప్పిపుచ్చే చర్యలు చేపట్టాలన్నారు. ఫ్లెక్సీలు, బేనర్లు ఉంటే సంబంధిత రాజకీయనాయకులకు తొలగించి అప్పగించాలన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి కె.కృష్ణారావు, విఆర్వో, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు, పోలీసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష నిర్వహించిన తహశీల్దార్



పాతపట్నం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం నందు శుక్రవారం అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికల విధి విధానాలపై తహశీల్దార్ కె.రవిచంద్ర సమీక్ష చేపట్టారు. పోలీస్‌శాఖ నుంచి ఎస్సై ఎన్.కామేశ్వరరావు, ఆయా పార్టీలకు చెందిన వైసీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన వారు పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే రాష్ట్రంలో చంద్రబాబు పాలన రావాలి




కొత్తూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మాతల క్యాంపు కార్యాలయంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు పొత్రకొండ మోహనరావు అధ్యక్షతన శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల కార్యకర్తల సమావేశం జరిగింది. తెదేపా కార్యకర్తల కార్యక్రమానికి పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌లు పాల్గొన్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే కలమట మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు అవగాహన లేని ముఖ్యమంత్రి పరిపాలన సాగుతుందన్నారు. ధరలు అదుపులో ఉండాలన్నా రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా మన భావితరాల భవిష్యత్ బావుండాలంటే రాష్ట్రంలో చంద్రబాబుపాలన అవసరమన్నారు. అందుకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేంత వరకు సైనికుల వలెపని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో యువత తెలుగుదేశం పార్టీ కోసం పని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించి వారి సేవలను పార్టీ బలోపేతానికి పేద ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఉపయోగించాలని తెలిపారు. ఒక అవగాహన లేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పరిపాలించడం వలన రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయే పరిస్థితిని గ్రామాల్లో ప్రతి ఒక్కరికి తెలియపర్చి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి తెదేపా కార్యకర్తపైనా ఉందన్నారు.ఈ ఏడాది ధాన్యం అమ్ముకోలేక రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురి అగుచున్నారన్నారు. వారి తరపున ప్రభుత్వ అధికారులకు ఎన్ని దఫాలుగా ధాన్యం కొనుగోలు చేయాలని కోరినా వారిలో చలనం లేకుండా పోయిందన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన వేపాడ చిరంజీవిరావు గెలుపుకోసం ప్రతిఒక్కరు గ్రామాల్లో పర్యటించి పట్టభద్రులను గుర్తించి మన అభ్యర్థిని గెలిపిస్తే రేపు 2024లో వస్తున్న సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు ఒక ప్రారంభ గెలుపుగా ఉంటుందన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని తెలియజేశారు. కొంతమేర మిగిలియున్న ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీనాయకులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ కుటుంబానికి ఎంపీ పరామర్శ



బూర్జ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండల టీడీపీ అధ్యక్షులు వావిలపల్లి రాంజీ మాతృమూర్తి, బూర్జ మండలం అల్లెన ఎంపీటీసీ శ్రీరామ వరప్రసాదమ్మ ఇటీవలే చనిపోయిన విషయం తెల్సిందే. ఆ కుటుంబానికి శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు శుక్రవారం పరామర్శించారు. మృతునికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీరామవర ప్రసాదమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు రాష్ట్ర టీడీపీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు ఆనేపు రామకృష్ణంనాయుడు, మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారి చదును చేయించడంతో పలువురు అభినందన



పాతపట్నం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

పాతపట్నం తూర్పుదిశలో వెలసియున్న జోగికొండకు ఆ పర్వత శిఖరాగ్రణ స్వయంభూ వెలసియున్న జోగేశ్వరునికి ప్రతి ఏటా మహాశివరాత్రి నాడు అలాగే ఉగాదినాడు పాతపట్నం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు సరిహద్దు ఒరిస్సా ప్రాంతమైన పర్లాకిమిడి, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు కొకొల్లలుగా దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థమై రహదారి ఏర్పాటుకై గ్రామ పంచాయతీ అధికారులు మరియు సర్పంచ్ ప్రతినిధి శిర్ల జోగారావు ప్రత్యేక శ్రద్ధ వహించి వెళ్లే దారిని చదును చేయించడంతో పలువురు అభినందిస్తున్నారు. ఆయనతో పాటు శ్రీఆంజనేయగుడి కమిటీ సభ్యులు కనకల కర్రన్న, పోనుబోతు రామారావు, శిర్ల ప్రభాకరరావు, రాజు తదితరులు ఉన్నారు.

# ఆసీస్‌కు వణుకుపుట్టించిన భారత్ బౌలర్లు

## 263 పరుగులకే ఆలౌట్ అయిన కంగారూలు



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలోజరుగుతున్న రెండో టెస్టులో భారత బౌలర్లు విజృంభించారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈమ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ కనీసం మూడు సెషన్లుకూడా బ్యాటింగ్ చేయలేక 263 పరుగులకే ఆలౌట్ అయింది. జట్టులో ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 81 పరుగులుచేసాడు. 125 బంతుల్లో 14 ఫోర్లు, ఒకసిక్స్‌చేసి టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. పీడర్ హ్యాండ్స్‌కబ్ 72 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 142 బంతుల్లో తొమ్మిది ఫోర్లుకూడా బాదాడు. అర్ధసెంచరీసాధించి చివరివరకూ ఒంటరిపోరాటంచేసాడు. భారత బౌలర్లలో మహ్మద్‌షమీ నాలుగు వికెట్లు తీస్తే రవిచంద్రన్ అశ్విన్ రవీంద్రజడేజా మూడేసి వికెట్లు తీసారు. ఆస్ట్రేలియా ఆలౌట్ తర్వాత ఫస్ట్ ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ జట్టు శుక్రవారం ఆటముగిసేసమయానికి 21/9తో నిలిచింది. క్రీజులో రోహిత్‌శర్మ 13 పరుగులుచేసాడు. 34 బంతుల్లో ఒక ఫోర్‌కూడా ఉంది. కెఎల్‌రాహుల్ నాలుగు పరుగులేచేసాడు. భారత జట్టు ఇంకా 242 పరుగులు తొలి ఇన్నింగ్స్‌లో వెనకబడి ఉంది. మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్‌కమిన్స్ మరో ఆలోచనలేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. గత వారం నాగ్‌పూర్ టెస్టులో నిరాశపరిచిన డేవిడ్ వార్నర్ 15 పరుగులుచేసాడు. 44 బంతుల్లో మూడు ఫోర్లుకూడా ఉన్నాయి. ఈరోజు పట్టుదలతో క్రీజులో నిలిచాడు. కానీ మహ్మద్‌షమీ మరోసారి రౌండ్‌ది వికెట్ ప్లాన్‌తో ఆతడిని మళ్లీ బోల్తా కొట్టించేసాడు. ఆ తర్వాత వచ్చిన మార్కస్ లబుషేన్ 18 పరుగులుచేసాడు. 25 బంతుల్లో నాలుగు ఫోర్లుకూడా ఉన్నాయి. స్టీవ్‌స్మిత్ ఇంకా పరుగులఖాతా తెరవలేదు. బంతి వ్యవధిలోనే రవీంద్రజడేజా దెబ్బకు పెవిలియన్‌చేరాడు. అలాగే ఈ మ్యాచ్‌తో ఆస్ట్రేలియా టీమ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ట్రావిస్ హెడ్ 12 పరుగులుచేసాడు. 30 బంతుల్లో ఒకఫోర్, ఒకసిక్స్ చేసినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. దాంతో ఆస్ట్రేలియా టీమ్ 108/4తో ఇబ్బందుల్లోపడింది. ఈదశలో పీటర్ హ్యాండ్స్‌కబ్‌తోకలిసి ఉస్మాన్‌ఖవాజా నిలకడగా ఆడాడు. ఈజోడీ ఐదో వికెట్‌కి 59పరుగులు భాగస్వామ్యం తెచ్చింది కానీ ప్రమాదకరంగా మారిన ఖవాజానిజడేజా ఔట్‌చేయగా అలెక్స్ క్యారీ, ముర్ఫీ, నాథ‌న్‌లయన్(10)ఎక్కువసేపుక్రీజులో నిలవకుండా భారత్ బౌలర్లు కట్టడిచేసారు. కెప్టెన్ పాట్‌కమిన్స్ 33పరుగులుచేసి భారీ షాట్లు ఆడేస్తూ మన బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కానీ జడేజా ఆతడిని కూడా ఔట్‌చేసాడు. దాంతో చివరివరకూ హ్యాండ్స్‌కబ్ ఒక్కడే క్రీజులో నిలిచాడు. ఈ మ్యాచ్‌లోమూడు వికెట్లుతీసిన జడేజా టెస్టుల్లో 250 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు.




## ఐపిఎల్2023 షెడ్యూలు విడుదల

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 షెడ్యూలు పూర్తిగా విడుదలయింది. బిసిసిఐ అధికారికంగా శుక్రవారం విడుదలచేసింది. ఈసీజన్‌లో మొత్తం 10 జట్లు పోటీపడుతుండగా మార్చి 31నుంచి మెగా టోర్నీ ప్రారంభం అవుతుంది. ఫస్ట్‌మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్ వేదికగా రాత్రి 7.30 గంటలకు చెన్నై సూపర్‌కింగ్స్ జట్టు ఢీకొంటోంది. లీగ్‌దశలో మొత్తం 70 మ్యాచ్‌లు ఉండగా వీటిలో 18 డబుల్ హెడర్స్ అంటే ఒకేరోజు రెండు మ్యాచ్‌లున్నాయి. టోర్నీలో పోటీపడే పదిజట్లు సొంతగడ్డపై ఏడు మ్యాచ్‌లు,ప్రత్యర్థి సొంత గడ్డపై ఏడు మ్యాచ్‌లు ఆడతాయి. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం మ్యాచ్‌లు 3.30 గంటలకు, రాత్రి మ్యాచ్‌లు 7.30 గంటలకు స్టార్ట్ అవుతాయి. మార్చి 31న ఫస్ట్‌మ్యాచ్ జరగనుండగా టోర్నీ ఆరంభమైన తొలిమూడు రోజుల్లోనే మొత్తం 10 జట్లు కనీసం ఒక మ్యాచ్ ఆడేస్తాయి. మే 21న ఐపిఎల్ 2023 సీజన్‌లీగ్‌దశ చివరిమ్యా చ్ జరగనుంది. ప్లేఆఫ్ మ్యాచ్ల షెడ్యూలు ఇంకా ప్రకటించలేదు. కానీ ఫైనల్‌మ్యాచ్ మే 28న జరుగుతుంది. ఈసారి ఐపిఎల్‌మ్యాచ్‌లకు 12 వేదికలు సిద్ధం అయ్యాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, మొహాలి, లక్నో ఢిల్లీ, కోల్‌కత్తా, జైపూర్, ముంబయి, గువాహతి, ధర్మశాలలు వేదికఅవుతున్నాయి. ఇక ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ఢిల్లీ కేపిటల్స్, పంజాబ్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌జెయింట్స్‌జట్లు తలపడుతున్నాయి. మొత్తం మ్యాచ్‌ల వివరాలను బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ విడుదలచేసింది. 2008లో ప్రారంభించిన ఈ మెగా టోర్నీలో ఇప్పటికే 15 సీజన్లు విజయవంతంగాముగిసాయి. దాంతో 16వ సీజన్‌షెడ్యూలుని ఈరోజుఐపిఎల్‌మ్యాచ్‌ల బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ విడుదలచేసింది. భారత్‌లోనే ఈమ్యాచ్‌లు మొత్తం జరుగుతాయి. మొదటిమ్యాచ్ రాత్రి 7.30 గంటలకు గుజరాత్ టైటాన్స్, సిఎస్కే టీమ్‌లమధ్య జరుగుతుంది.

## యుఎఇలోనే పాక్ వర్సెస్ భారత్ ఆసియాకప్

**కరాచి:** ఆసియాకప్ ఆడేందుకు పాకిస్థాన్ వెళ్లేది లేదని తేల్చిచెప్పిన బిసిసిఐ పంతం నెగ్గించుకుంది. బిసిసిఐ భీష్మించుకోవడంతో మెగా టోర్నీ వేదిక మరోదేశానికి తరలివెళ్లే ఛాన్స్ వచ్చింది.పాక్ బోర్డు ఓ మెట్టు దిగి బిసిసిఐ పంతం నెగ్గేలా తమ పరువును కాపాడుకునేలా టీమిండియా పాకిస్థాన్ రావాల్సిన అవసరం లేకుండానే ఆసియా కప్ ఆడుతుందని సూచించింది. ఇకపై ఆసియాకప్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరుగుతుంది. టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లకు మాత్రం పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తుంది. ఒకవేళ భారత్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే ఆసియాకప్ తుదిపోరుకూడా యుఎఇ వేదికగానే జరుగుతుంది. లీగ్‌దశలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కూడా బిసిసిఐ అభిమతం మేరకు పాక్ వెలుపల అంటే యుఎఇలోనే జరుగుతుంది. ఆసియా కప్‌పరంగా బిసిసిఐ మొదటి నుంచి ఒకే వైఖరితోఉంది. పాకిస్థాన్‌లో ఆడేది లేదని తేల్చి చెప్పింది. ఆసియాకప్‌ను తటస్థ వేదికకకు మారుస్తున్నట్లు ఎసిసి అధ్యక్షుడు జైషా అక్టోబరులోనే ప్రకటించారు.బహ్రెయిన్‌లో ఎసిసి సమావేశం అయినా వేదికపరంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీనితో మార్చిలోజరిగే ఎసిఇ భేటీలో ఆసియాకప్ వేదికపై చర్చించేందుకు నిర్ణయించారు.

## చీఫ్ సెలెక్టర్ పోస్టుకు చేతన్‌శర్మ రాజీనామా



**న్యూఢిల్లీ:** బిసిసిఐ చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మ తన పదవికి రాజీనామాచేసారు. నాలుగురోజులక్రితం మీడియా సంస్థ నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో దొరికిన చేతన్‌శర్మ భారత క్రికెటర్లు ఫిట్‌నెస్‌కోసం ఇంజక్షన్స్ రూపంలోడ్రగ్స్ తీసుకుంటున్నారని బాంబు పేల్చాడు. భారత క్రికెటర్లమధ్య ఇగోఫైట్ నడుస్తోంది. బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ విరాట్ కోహ్లీమధ్య వివాదంపైనా వ్యాఖ్యలుచేసాడు. దీనితో బిసిసిఐలో దుమారం రేగింది. నిబంధనల ప్రకారం బోర్డుకు సంబంధించిన అంశాలను గోప్యంగానే ఉంచాలి. ఈక్రమంలో బిసిసిఐ పెద్దలసూచనమేరకు చేతన్‌శర్మ ఆపదవికి రాజీనామా చేసాడు. క్రికెటర్లు ఫిట్‌నెస్‌కోసం ఇంజక్షన్లువేసు కుంటున్నారని చెప్పిన శర్మ డోపింగ్ టెస్టులో దొరకని విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నాడు. అలాగే జస్‌ప్రీత్‌బుమ్రా గాయంనుంచి కోలుకోకుండానే గత ఏడాది ఆడించామని చెప్పాడు. అలాగే కోహ్లీకెప్టెన్‌గా ఉన్న సమయంలో ఎవరినీ లెక్కచేసేవాడు కాదని, తనని ఎవరూ టచ్‌కూడాచేయలేరని ఫీల్ అయ్యేవాడంటూ చేతన్‌శర్మ అన్నాడు. క్రికెట్‌కంటే ఎవరూ ఎక్కువ కాదనే విషయాన్ని ఆతనికి తాముతెలియజేసినట్లు ఎద్దేవాచేసాడు. అలాగే కెప్టెన్ రోహిత్‌శర్మ, మాజీకెప్టెన్ కోహ్లీలమధ్య అహంయుద్ధం నడుస్తోందని స్టింగ్‌ఆపరేషన్‌లో చెప్పిన చేతన్ తనపదవికి తానే ముప్పుతెచ్చుకున్నాడు.



## క్వార్టర్స్‌లోకి భారత్ మిక్స్‌డ్ డబుల్స్ జట్టు

దుబాయి: ఆసియా మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌జోరు కొనసాగుతోంది. గ్రూప్‌బిలో భారత జట్టు వరుసగా మూడో విజయం సాధించి క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టింది. ముందురోజు జరిగిన చివరి లీగ్‌లో 4:1తో మలేసియాను భారత్ ఓడించింది. మహిళల సింగిల్స్‌లో సింధు 21:13, 21:178తో వాంగ్‌లింగ్ చింగ్‌పైనా, పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 18:21, 21:13, 25:23తో లీజిజియాపై నెగ్గారు. మహిళల డబుల్స్‌లో గాయత్రి ట్రెసా జాలీ 23:21, 21: 15తో పియర్లీ టన్, తినా మురళీధరన్‌లపై మిక్సెడ్ డబుల్స్‌లో ఇషాన్ భట్నాగర్ తనిషాక్రాస్టో 21:19,19:21, 21:16తో చెన్‌తంగ్‌జితోఇవిపైగెలిచారు. ఫైనల్‌లో హాంకాంగ్‌తో భారత్ తలపడుతోంది.

## రాజస్థాన్ రాయల్స్‌కు పేసర్ ప్రసిద్ షాక్



**ముంబయి:** టీమిండియా పేసర్ ప్రసిద్‌కృష్ణ ఐపిఎల్ 2023 సీజన్‌కు దూరంఅయ్యాడు. ఆతడు ప్రాతినిధ్యంవహిస్తున్న రాజస్థాన్ రాయల్స్ ఈ సమాచారాన్ని ధృవీకరించింది. గాయం కారణంగా ప్రసిద్ ఐపిఎల్ ఆడటంలేదని తెలిపింది. ప్రసిద్ గాయంనుంచి కోలుకోడానికి కావాల్సిన సాయం చేసేందుకు తాము సిద్ధమేనని రాజస్థాన్‌రాయల్స్ వెల్లడించింది. ప్రసిద్ ఐపిఎల్ 2023 మొత్తానికి దూరం అయ్యాడని మేనేజ్‌మెంట్ శుక్రవారం ప్రకటించింది. ప్రసిద్ స్థానాన్ని భర్తీచేయగల పేసర్‌కోసం తాముఅన్వేషిస్తున్నట్లు తెలిపింది. గత సీజన్‌లోప్రసిద్ రాజస్థాన్ రాయల్స్ తరపున మొత్తంగా 19 వికెట్లు తీసాడు. గాయం కారణంగా కొత్త ఐపిఎల్‌సీజన్‌కు దూరంకావడంతో రాజస్థాన్‌కు ఒకవిధంగా షాక్ తగిలినట్లే. జింబాబ్వేతో హారారేలో జరిగిన వన్డేమ్యాచ్‌లో చివరిసారిగా ప్రసిద్ టీమిండియా తరపున బరిలోకి వచ్చాడు. ఆ జాతీయ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందుతున్న ఈరైట్ ఆర్మ్‌పేసర్ ఇంకా కోలుకోలేదు. టీమిండియా తరపున ఇప్పటివరకూ 14 వన్డేలు ఆడిన ఈకర్ణాటక బౌలర్ 25 వికెట్లు తీసాడు. ఐపిఎల్‌కెరీర్‌లో 51 మ్యాచ్‌ల్లో మొత్తం 49 వికెట్లు తీసాడు.

# దిగివస్తున్న బంగారం ధరలు

**ముంబై, ఫిబ్రవరి 17:** బంగారం ధరలు గత మూడు రోజులుగా తగ్గుతూ వస్తున్నాయి. ఇక ఈ పరిణామం బంగారం కొనుగోలుదారులకు ఊరట నిస్తుంది. ఇదిలా ఉండగా, శుక్రవారం 10 గ్రాముల బంగారంపై రూ.430 రూపాయలు తగ్గింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,510 వద్ద ట్రేడవుతోంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,950గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,660గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,510గా ఉంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,510గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,510గా ఉంది. ఇక దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు ఉండే చెన్నై, కోయంబత్తూరు, మధురైలో 10గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.52,500లు కాగా, 24 క్యారెట్లు రూ.57,230గా ఉంది. అయితే 60వేల రూపాయలకు చేరుకుంటుందని అందరూ భావించిన బంగారం ధరలు ఇప్పుడిప్పుడే కాస్త తగ్గుముఖం పట్టడం కొనుగోలుదారుల్లో కొంత ఆనందం కనిపిస్తోంది.



అంతర్జాతీయ ప్రతికూల ఫలితాల ప్రభావంతో పెరిగిన బంగారం ధరలు, ప్రస్తుత అంతర్జాతీయంగా కాస్త పరిస్థితులలో మార్పు, మిశ్రమ ఫలితాలు నమోదు అవుతున్న నేపథ్యంలో మారుతూ వస్తున్నాయి. ఇదిలా ఉండగా, వెండి ధరల్లోనూ గణనీయమైన తగ్గుదల కనిపిస్తుంది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ శుక్రవారం వెండి ధరలు తగ్గాయి. కిలో వెండ ధర హైదరాబాద్‌లో రూ.71,800లుగా ఉండగా, విజయవాడ, విశాఖపట్నంలో కూడా 71,800లుగా కొనసాగుతోంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.69వేలు, ముంబైలో రూ.69 వేలుగానే నమోదయ్యాయి.

## యూట్యూబ్ సిఇఒగా భారత సంతతి వ్యక్తి..

**ముంబై, ఫిబ్రవరి 17:** ప్రపంచ వ్యాప్తంగా అనేక దిగ్గజ కంపెనీలకు సిఇఒగా సారథ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్న భారతీయులు అనేక మంది ఉన్నారు. తాజాగా ఈ జాబితాలోకి యూట్యూబ్ కొత్త భారత సంతతి సిఇఒ నీల్ మోహన్ కూడా చేరారు. నీల్ మోహన్ 2008లో యూట్యూబ్ సంస్థ అయిన గూగుల్‌లో భాగమయ్యారు. ఆయన 2015లో యూట్యూబ్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో 25యేళ్ల పాటు సిఇఒగా కంపెనీకి సేవలందించిన ప్రస్తుత హెడ్ సుసాన్ వోజ్‌కి బాధ్యతల నుంచి వైదొలగడంతో కొత్త సిఇఒగా నియమితులయ్యారు. కంపెనీలో చేరినప్పటి నుంచి ప్లాట్‌ఫారమ్ వృద్ధి, విజయాన్ని రూపొందించడంలో నీల్ మోహన్ కీలక పాత్ర పోషించాడు. దీనికి ముందు అతను గూగుల్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డిస్‌ప్లే అండ్ వీడియో యాడ్స్‌గా పనిచేశారు. కంపెనీలో అత్యంత విజయవంతమైన రెండు ఉత్పత్తులైన అడ్‌సెన్స్, డబుల్‌క్లిక్స్‌లను అభివృద్ధి చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. మోహన్ 1996లో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. అక్కడ అతను అర్జయ్ మిల్లర్ స్కాలర్. ఆ తర్వాత నీల్ 2005లో స్టాన్‌ఫోర్డ్ గ్రాడ్యుయయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ఎంబిఎ పట్టా పొందాడు. 1996లో తొలుత యాక్సెంచర్‌లో మోహన్ తన కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత నెట్ గ్రావిటీ అనే స్టార్టప్ కంపెనీలో చేరారు. గూగుల్‌లో చేరిన తర్వాత ర్యాంకుల ద్వారా త్వరగా ఎదిగాడు. మోహన్ నాయకత్వంలో యూట్యూబ్ మ్యూజిక్, యూట్యూబ్ టివి, యూట్యూబ్ ప్రీమియం, యూట్యూబ్ షార్ట్‌లతో సహ అనేక విజయవంతమైన ఉత్పత్తులు, ఫీచర్‌లను కంపెనీ విడుదల చేసింది. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా కంటెంట్ సజెస్ట్ చేసే అల్గారిథమ్‌లను మెరుగుపరచడంలో కూడా మోహన్ కీలక పాత్ర పోషించారు.



## ఎయిరిండియాలో కొత్త కొలువులు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** విమాన పైలట్లకు మళ్లీ మంచి రోజులు రానున్నాయి. కరోనాతో విమాన సర్వీసులు నిలిచిపోయి వేలాది మంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడిన పైలట్లు కూడా ఉన్నారు. కానీ ఇదంతా గతం. విమానయాన సేవలు పూర్తిస్థాయిలో నడుస్తుండడంతో గతంలో తొలగించిన వారిని మళ్లీ ఉద్యోగాల్లోకి తీసుకున్నాయి. అయితే సమీప భవిష్యత్తులో భారత విమానయాన రంగం మరింత వృద్ధిని చూడనుంది. దేశంలో విమాన సేవల నెట్‌వర్క్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఎంతో మద్దతుని స్తోంది. విమానా శ్రయాలను ప్రైవేటీకరిస్తోంది. దీంతో విమానాల్లో ప్రయాణించే వారి సంఖ్య ఏటేటా పెరుగుతోంది. ఈ క్రమంలో నష్టాల్లో ఉన్న ఎయిరిండియా సంస్థను కేంద్ర ప్రభుత్వం టాటాలకు విక్రయించింది. ఎయిరిండియా జాతీయ కాక ముందు దాన్ని టాటాలే నడిపించారు. తాము ఆరంభించిన సంస్థ తిరిగి తమ చేతికే రావడంతో ఎయిరిండియా సేవలను భారీగా విస్తరించే ప్రణాళికలను టాటా గ్రూప్ అమలు చేయనుంది. ఇందులో భాగంగా 470 విమానాలు కావాలంటూ బోయింగ్, ఎయిర్‌బస్ సంస్థలకు ఆర్డర్ ఇచ్చింది.అంతేకాకుండా అవసరమైతే మరో 370 విమానాలు కూడా కొనుగోలు చేస్తామంటూ ఆప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఎయిరిండియా నిర్వహణలో 113విమానాలే ఉన్నాయి. 1,600మంది పైలట్లు పనిచేస్తున్నారు. ఈ ప్రకారం చూస్తేయ కొత్తగా కొనుగోలు చేస్తున్న విమానాలను నడిపించేందుకు అదనంగా 6500 మంది పైలర్లు అవసరపడతారని విశ్లేషకులు చెబుతున్నారు. టాటాల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎయిరేషియా, విస్తారా సంస్థలను కూడా కలిపి చూస్తే మొత్తం 220 విమానాలు, 3,000 మంది పైలట్లు పనిచేస్తున్నారు.



## 450 మంది గూగుల్ ఉద్యోగులు ఔట్ !

# వాణిజ్యం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 17:** అమెరికా టెక్ దిగ్గజం గూగుల్ గతంలో తమ దేశంలో ముందుగా తొలగింపులను ప్రకటించిన విషయం విదితమే. భారీ లేఆఫ్ తర్వాత ఆ సెగ ఇప్పుడు భారత గూగుల్ ఉద్యోగులనూ తాకింది. కంపెనీ ఆర్థిక మూలాలను కాపాడే చర్యల్లో భాగంగా టెక్ దిగ్గజం గూగుల్ భారీ ఉద్యోగుల కోతలకు ఉపక్రమించిన విషయం విదితమే. కానీ ఇప్పుడు ఆ వేడి భారత వ్యాపారానికి తాకిందని తెలుస్తోంది. గూగుల్ ఇండియా వివిధ విభాగాల్లో 453 మంది ఉద్యోగులను తొలగించినట్లు సమాచారం. తొలగింపుల ఇ-మెయిల్ గురువారం అర్ధరాత్రి ఉద్యోగులకు పంపినట్లు తెలుస్తోంది. గూగుల్ ఇండియా కంట్రీ హెడ్ అండ్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా తొలగించబడిన ఉద్యోగులకు ఇ-మెయిల్ పంపారు. గూగుల్ మాతృ ంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ ప్రపంచవ్యాప్తంగా 6 శాతం ఉద్యోగులను అంటే 12వేల మందిని తొలగించనున్నట్లు గతనెలలో ప్రకటించింది. అయితే ఈ తొలగింపులు ఇక్కడితో ఆగిపోతాయా లేక మళ్లీ తొలగింపులు ఉంటాయా అనే విషయాన్ని ఇంకా ధృవీకరించబడలేదు. తొలగించబడిన ఉద్యోగులకు మెయిల్‌లో సిఇఒ సుందర్ పిచాయ్ నుంచి కొన్ని ఇన్‌పుట్‌లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. కంపెనీ తొలగింపులకు దారి తీసిన నిర్ణయాలకు పూర్తి బాధ్యత వహించాలని ఆయన అంగీకరించారు. జనవరిలో సుందర్ పిచాయ్ పంపిన నోట్‌లో అమెరికా బయట తొలగించబడిన గూగుల్ ఉద్యోగులకు స్థానిక పద్ధతులకు అనుగుణంగా మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మాంద్యం వల్ల ఏర్పడిన ఆర్థిక అస్థిరతల కాలంలో కేవలం గూగుల్ ఒక్కటి మాత్రమే తన ఉద్యోగులను తొలగించలేదు. లేఆఫ్‌లను ఆశ్రయించిన కంపెనీల జాబితాలో చాలా యుఎస్ కంపెనీలు ఉన్నాయి. అమెజాన్ తన వర్క్‌ఫోర్స్ నుంచి 18వేల మందిని తొలగించాలని యోచిస్తోంది. మెటా కూడా 13వేల మంది ఉద్యోగులను తొలగించింది. మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ కూడా తొలగింపులకు పూర్తి బాధ్యత వహించిన విషయం విదితమే.




## భారత్‌లో ట్విట్టర్ కార్యాలయాలు మూసివేత

**వాషింగ్టన్, ఫిబ్రవరి 17:** ట్విట్టర్‌లో వ్యయాలు తగ్గించుకోవాలన్న ఎలాన్ మస్క్ అభిమతానికి అనుగుణంగా భారత్‌లో ట్విట్టర్‌కున్న రెండు కార్యాలయాలు మూతపడ్డాయి. న్యూఢిల్లీ, ముంబై నగరాల్లోని ఆఫీసులను మూసివేయగా, బెంగళూరు కార్యాలయం ప్రస్తుతం యధాతథంగా కొనసాగుతోంది. ట్విట్టర్ గతేడాది ఇండియాలో సుమారు 200 మంది సిబ్బందిని తొలగించిన విషయం విదితమే. సంస్థ మొత్తం సిబ్బందిలో వీరి వాటా సుమారు 90 శాతమని ఓ అంచనా. ఇక బెంగళూరు శాఖలోని సిబ్బందిలో అత్యధికులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లేనని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ట్విట్టర్‌ను చేజిక్కించుకున్నాక మస్క్ సంస్థను లాభాల బాట పట్టించేందుకు విశ్వప్రయత్నం చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా సంస్థ ఉద్యోగులను తొలగించడంతో పాటూ కార్యాలయాలను మూసివేస్తున్నారు. ఇక భారత్‌లో ట్విట్టర్, ప్రజాభిప్రాయ వ్యక్తీకరణకు, రాజకీయ చర్చలకు కీలకవేదికగా మారింది. ట్విట్టర్‌లో ప్రధానినరేంద్రమోడీకి ఏకంగా86.5 మిలియన్‌ల ఫాలోవర్లు ఉన్నారు. అయితే మొత్తంట్విట్టర్ ఆదాయంలో భారత్ వాటా స్వల్పమేనని సమాచారం.




## పేమెంట్ అగ్రిగేటర్‌లుగా 32 కంపెనీలకు ఆర్‌బిఐ అనుమతి!

**ముంబై, ఫిబ్రవరి 17:** అమెజాన్‌పే సహా 32 కంపెనీలకు పేమెంట్ అగ్రిగేటర్‌గా కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుమతిస్తున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. దేశీయంగా డిజిటల్ చెల్లింపుల విధానం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఆయా కంపెనీలకు ఆమోదం తెలిపామని ఆర్‌బిఐ వెల్లడించింది. చెల్లింపులు, సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టం, 2007 ప్రకారం ఆన్‌లైన్ పేమెంట్ అగ్రిగేటర్లుగా కొనసాగేందుకు అనుమతిని కోరుతూ దరఖాస్తులు ఇచ్చిన కంపెనీల జాబితాను ఆర్‌బిఐ విడుదల చేసింది. ఈ కంపెనీలు వ్యాపారులు వినియోగదారుల నుంచి నగదును స్వీకరించేందుకు గేట్‌వేలుగా పనిచేస్తాయి. దీనివల్ల వేగవంతమైన, సులభమైన రీతిలో ఆన్‌లైన్ చెల్లింపులు జరిగేందుకు వీలుంటుంది. ఆర్‌బిఐ అనుమతిచ్చిన కంపెనీల జాబితాలో అమెజాన్‌పేతో పాటు జొమాటో పేమెంట్, క్యాష్‌ఫ్రీ పేమెంట్, గూగుల్ ఇండియా డిజిటల్ సర్వీసెస్, రేజర్‌పే సాఫ్ట్‌వేర్, రిలయన్స్ పేమెంట్ సొల్యూషన్స్ సహా పలు కంపెనీలు తమ కార్యకలాపాలను నిర్వహించనున్నాయి. ఇదే సమయంలో పేమెంట్ అగ్రిగేటర్‌గా దరఖాస్తు పంపినప్పటికీ కొన్ని కంపెనీలకు ఇంకా అనుమతి రాలేదు. వాటిలో భారతీ పే సర్వీసెస్, ఫోన్ పే ప్రైవేట్ లిమిటెడ్ సహా మొత్తం 18 కంపెనీలు ఉన్నాయి.




## చైనాలో టెక్ బ్యాంకర్ అదృశ్యం

**బీజింగ్, ఫిబ్రవరి 17:** చైనాలో ఓ హై ప్రొఫైల్ టెక్ బ్యాంకర్ అదృశ్యం వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. స్వయంగాఆయన సంస్థ 'చైనా రనెసాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్' ఈ విషయాన్ని వెల్లడించింది. తమ చైర్మన్ బావో ఫ్యాన్ అందుబాటులో లేకుండా పోయారని తెలిపింది. ఈ పరిణామాల మధ్య హాంకాంగ్ ట్రేడింగ్‌లో సంస్థ షేర్లు శుక్రవారం 50శాతం పడిపోయాయి. బావో ఫ్యాన్‌ను సంప్రదించలేకపోతున్నట్లు స్టాక్ మార్కెట్లకు సమాచారం కూడా అందించింది. ఎంతకాలం నుంచి ఆయన అందుబాటులో లేకుండా పోయారో, కారణాలేంటో కంపెనీ పేర్కొనలేదు. అయితే రెండురోజులుగా సిబ్బందిత ఆయనను సంప్రదించలేకపోయారని తెలిపారు. బావో అదృశ్య వ్యవహారం వ్యాపార, టెక్‌వర్గాలపై బీజింగ్ అణచివేతకు సంబంధించిన ఆందోళనలను మళ్లీ రేకెత్తిస్తోంది. టెక్ వ్యాపారాలు, వాటి యజమానులపై చైనా విరుచుకుపడడం ప్రారంభించినప్పటి నుంచి అలీబాబా వ్యవస్థాపకుడు 'జాక్ మా' కూడా జాడలేకుండా పోయిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.